


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

ఆదివారం 02•6•2019 కరీంనగర్ • వెల. రూ. 8

• సంపుటి 8 • సంచిక 338
• పేజీలు : 16 + 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD








రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ముస్తాబైన గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం

## సుఖసంతోషాల తెలంగాణ

**ప్రతీపశక్తుల** పీచమణిచి స్వేచ్ఛగా ఎగిరిన ఆత్మగౌరవ పతాకకు ఇప్పుడు ఐదేండ్లు! శాసించే దశకు చేరిన గడ్డ.. బంగారు తెలంగాణ నిర్మాణానికి రాళ్లెత్తుతున్న కీలక సమయం! తెలంగాణను ఎట్ల మల్చాలో సంపూర్ణ సోయి తెచ్చుకుని సమగ్రాభివృద్ధికి మెదడు రంగరిస్తున్న సందర్భం! తెలంగాణ మాగాణంలో సిరులు పండించే కాళేశ్వర యజ్ఞం.. కండ్లముందుకొస్తున్న వేళ! గడప ముంగిటకు వెళ్లి ప్రజల దాహార్తిని తీర్చిన భగీరథయత్నం విజయవంతమైన అద్భుత సన్నివేశం! పెరిగిన పింఛన్లతో ముసలి బతుకులు మురిసిపోతున్న దృశ్యాలు! జిగేలుమంటున్న విద్యుత్తేజాలు! బడుగుజీవులకు భద్రమైన జీవితాన్ని ప్రసాదిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లు! రైతులకు పంటసాయాలు.. పెద్ద దిక్కు కోల్పోయిన రైతుకుటుంబాలకు రైతుబీమా! ఒకటారెండా! ప్రతి ఇంటికి సంక్షేమ కార్యక్రమాల చేరువతో ఇప్పుడు సుఖసంతోషాల తెలంగాణ ఆవిష్కృతమవుతున్నది! ఒక్కో సమస్యను ఓర్పుతో నేర్పుగా పరిష్కరించుకుంటూ విప్లవాత్మక విధానాలతో దూసుకుపోతూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది! అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు ఇప్పటికీ ఉన్నాయి! తెలంగాణ తన కాళ్లమీద తాను నిలబడటం సహించలేని శక్తులు ఇంకా పొంచే ఉన్నాయి! వాటికితోడు.. గంగా జమున తెహజీబ్‌ను గత్తరపట్టించే కుట్రపురుగులు, శతాబ్దాల సహన సమైక్యతా సాన్నిహిత్యాలను బలిపీఠం పైకి చేర్చే కుతంత్రాలు తలలెగురవేస్తున్నాయి! కానీ.. తెలంగాణ.. ఆత్మబలం కలిగిన శక్తి! తననుతాను తీర్చిదిద్దుకునే క్రమంలో చాటే ఉద్యమస్ఫూర్తి.. ఆ కుతంత్రాలను అవలీలగా అధిగమించాలనే ఆకాంక్షతో.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణవాసులందరికీ రాష్ట్రావిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు!

### రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు



**రాష్ట్రం** సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలి. అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాలు కొనసాగాలి. సంక్షేమాభివృద్ధి ఫలాలు చివరి వ్యక్తి వరకూ అందేలా చూడాలి.

\- గవర్నర్ నరసింహన్



**ఐదేండ్లకాలంలో** బంగారు తెలంగాణ నిర్మాణానికి బలమైన, సరైన అడుగులు పడ్డాయి. మెరుగైన సేవలు, పారదర్శక పాలన అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి.

\- సీఎం కేసీఆర్

# పంటసాయం పదివేలు

## ఎకరానికి వెయ్యి చొప్పున రెండు పంటలకు రెండువేలు పెంపు

### రైతుబంధు పథకానికి కొత్త మార్గదర్శకాలు

- ఈ వానకాలం నుంచే పెరిగిన సాయం అందజేత
- ఈ-కుబేర్ ద్వారా నేరుగా రైతు ఖాతాలో జమ
- రెండు సీజన్లకు కలిపి బడ్జెట్‌లో రూ.12 వేల కోట్లు
- పథకం పక్కా అమలుకు పర్యవేక్షణ కమిటీలు
- ఫిర్యాదుల స్వీకరణకూ కమిటీలు
- 'గివ్ ఇట్ అప్' ఫారంపై విరివిగా ప్రచారం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

రైతుబంధు సాయం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ వానకాలం సీజన్ నుంచి ఎకరానికి రూ.5 వేల చొప్పున.. రెండు సీజన్లకు కలిపి రూ.10 వేలు అందజేయనున్నట్టు తెలిపింది. 2019-20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రైతుబంధు అమలు మార్గదర్శకాలను వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి సీ పార్థసారథి శనివారం విడుదలచేశారు. గతేడాది సీజన్‌కు ఎకరానికి రూ.4 వేలు ఇవ్వగా, ఈ వానకాలం నుంచి దానిని రూ.5 వేలకు పెంచుతామని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హామీఇచ్చారు. అందుకోసం రెండు సీజన్లకు




కలిపి బడ్జెట్లో ఇప్పటికే రూ.12 వేల కోట్లు కేటాయించారు. సీఎం ఇచ్చిన మాట ప్రకారం ఈ వానకాలం నుంచి పెంచిన సొమ్మును ప్రతి రైతుకు అందజేస్తారు. ఆర్బీఐకి చెందిన ఈ-కుబేర్ ద్వారా ప్రతి రైతు ఖాతాలోకి వారికున్న పట్టా భూమి ప్రకారం పెట్టుబడి సాయం జమ చేస్తామని పార్థసారథి తెలిపారు. పట్టాదార్ పాస్‌పుస్తకం ఉన్న రైతులు, ఆర్వోఎఫ్‌ఆర్ పట్టా ఉన్నవారందరికీ ప్రభుత్వం రైతుబంధు సొమ్ము అందజేస్తుంది. తమకు పెట్టుబడి సాయం వద్దనుకునే రైతులెవరైనా ఉంటే.. 'గివ్ ఇట్ అప్' ఫారాన్ని మండల వ్యవసాయ విస్తరణాధికారికి ఇవ్వాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. అలా మిగిలిన పెట్టుబడి సొమ్మును తెలంగాణ రాష్ట్ర రైతు సమన్వయ సమితికి అందజేస్తారు. గివ్ ఇట్ అప్‌పై రైతుల్లో విరివిగా ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు.

**రాష్ట్రంలో 1.43 కోట్ల ఎకరాల భూమి**

రైతులకు పంటసాయం అందించేందుకు ఉద్దేశించిన రైతుబంధు పథకాన్ని ముఖ్యమంత్రి

మిగతా 2వ పేజీలో

## పెరిగిన కరువు భత్యం

- 3.144 శాతం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు
- రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన ఉద్యోగులకు తీపికబురు
- పెరిగిన భత్యం 2018 జూలై నుంచి అమల్లోకి
- హర్షం వ్యక్తంచేసిన ఉద్యోగసంఘాలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణ రాష్ట్ర ఐదో ఆవిర్భావ దినోత్సవాన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల మూలవేతనంపై 3.144 శాతం మేర కరువు భత్యాన్ని (డీఏ) పెంచింది. ఈ మేరకు ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి కే రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. పెంచిన కరువు భత్యం 2018 జూలై నుంచి అమల్లోకి వస్తుందని అందులో స్పష్టంచేశారు. ప్రస్తుతం 27.248 శాతంగాఉన్న రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల కరువు భత్యం తాజా పెంపుతో 30.392 శాతం అయింది. పెరిగిన డీఏ జూన్ నెల నుంచి వేతనంతోపాటు అందుతుంది. అంటే జూలైలో అందుకునే వేతనంలో పెరిగిన డీఏ కూడా ఉండనున్నది. కాగా 2018 జూలై నుంచి 2019 మే వరకు పెరిగిన డీఏ మొత్తాన్ని

మిగతా 5వ పేజీలో


శనివారం రాజ్‌భవన్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్. చిత్రంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, తెలంగాణ హోం మంత్రి మహమూద్ అలీ, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్ కూడా ఉన్నారు.

## విభజన సమస్యలకు సత్వర పరిష్కారం

- సీఎం కేసీఆర్ చొరవతో తొలి అడుగు
- గవర్నర్ సమక్షంలో తెలంగాణ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం జగన్ సుదీర్ఘ చర్చలు
- సమస్యలకు త్వరగా తెరదించాలని నిర్ణయం

2

రాజభవన్‌లో గవర్నర్ ఇఫ్తార్ విందు

కేసీఆర్, జగన్ సహా పలువురు ప్రముఖుల హాజరు

## హైకోర్టు ఉత్తర్వులు బేఖాతర్

ధర్మగంట


బాధితురాలు బుచ్చమ్మ

- స్టేటస్ కోను ధిక్కరించి పాస్‌పుస్తకం జారీచేసిన అధికారులు
- పసుపు కింద ఇచ్చిన భూమి అన్నలు కబ్జా
- బాధితురాలికి అనుకూలంగా ఆర్డీవో కోర్టు, సివిల్ కోర్టు తీర్పు
- రిటైర్మెంట్‌కు ఒక్కరోజు ముందు వ్యతిరేకంగా ఉత్తర్వులు ఇచ్చిన జేసీ
- హైకోర్టు నుంచి స్టేటస్ కో తెచ్చుకున్న బాధితురాలు బుచ్చమ్మ

2




## సీపీపీ నేతగా మళ్లీ సోనియా

- పార్టీ బలోపేతానికి పలు చర్యలు చేపట్టనున్నట్టు వెల్లడి
- భావసారూప్య పార్టీల సహకారాన్ని పెంచుకోవాలని సూచన
- తిరోగమన, విభజనవాద చర్యలను ప్రతిఘటిస్తామని స్పష్టీకరణ
- రాహుల్ నాయకత్వంపై ప్రశంసలు

7

## అమెరికాలో ఉద్యోగి ఘాతుకం


- సహచరులపై కాల్పులు
- 12 మంది మృతి.. ఆరుగురికి గాయాలు
- వర్జీనియా రాష్ట్రంలో ఘటన



## భారత్‌కు జీఎస్పీ హోదా రద్దు

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం
- 5 నుంచి అమల్లోకి
- రూ.39 వేల కోట్ల విలువైన ఎగుమతులపై ప్రభావం

9












శనివారం రాజ్‌భవన్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో భాగంగా హోంమంత్రి మహమూద్ అలీకి ఖర్జూర పండు తినిపిస్తున్న గవర్నర్ నరసింహన్. చిత్రంలో ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ తదితరులు



రాజ్‌భవన్‌లోని సంస్కృతి కమ్యూనిటీ సెంటర్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఖర్జూర పండు తినిపిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ సలహాదారు ఏకే ఖాన్ తదితరులు



రాజ్‌భవన్‌లో ఇఫ్తార్ విందు ఆరగిస్తున్న గవర్నర్ నరసింహన్, సీఎం కేసీఆర్, మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల ఈశ్వర్, మల్లారెడ్డి, ఈటల రాజేందర్, మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ సీఎం రోశయ్య తదితరులు



## పంటసాయం పదివేలు

మొదటిపేజీ తరువాయి...

కేసీఆర్ 2018 మే10న కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రారంభించారు. సీజన్ ప్రారంభానికి ముందు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, సాగు కూలీ ఖర్చులకోసం అన్నదాతలకు ఈ సాయం ఉపయోగపడాలన్నదే సర్కారు ఉద్దేశం. రాష్ట్రవ్యాప్తంగా 1.43 కోట్ల ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్నట్టు గుర్తించిన ప్రభుత్వం.. 58.33 లక్షల మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాల్ని అందజేసింది. రాష్ట్రంలో వానకాలంలో సాధారణ సాగు 1.08 కోట్ల ఎకరాలైతే, యాసంగిలో 31.92 లక్షల ఎకరాలు ఉంటున్నది. 2018-19 సంవత్సరానికి పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ.4 వేలు చొప్పున వానకాలంలో 51.50 లక్షల మంది రైతులకు రూ.5,260.94 కోట్లు, యాసంగిలో 49.03 లక్షల మంది రైతులకు రూ.5,244.26 కోట్లు అందజేశారు. రాష్ట్రంలో పంట పెట్టుబడి పథకం వల్ల 90.5 శాతంగా ఉన్న పేద రైతులు లబ్ధి పొందారు.

### పథకం పర్యవేక్షణకు కమిటీలు

ఈ ఏడాది రైతుబంధును పర్యవేక్షించేందుకు ప్రభుత్వం.. రాష్ట్ర, జిల్లాస్థాయిలో కమిటీలను ఏర్పాటుచేసింది. రాష్ట్రకమిటీలో వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి చైర్మన్‌గా, కమిషనర్ కన్వీనర్‌గా, మరో ముగ్గురు సభ్యులుగా ఉంటారు. జిల్లాస్థాయిలో కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా వ్యవసాయాధికారి ఈ పథకాన్ని అమలుచేస్తారు. ఫిర్యాదులను స్వీకరించే కమిటీలను కూడా సర్కారు ఏర్పాటుచేసింది. మండల, డివిజన్, జిల్లాస్థాయిలో ఫిర్యాదుల కమిటీలను కలెక్టర్ ఏర్పాటుచేస్తారు. రాష్ట్రస్థాయిలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఇది ఏర్పాటవుతుంది. ఫిర్యాదులను నెలరోజుల్లోగా పరిష్కరించాల్సి ఉంటుంది. ఈ-కుబేర్ ద్వారా రైతులకు అందిన సాయంపై ఆడిట్ కూడా ఉంటుంది. ఆర్బీఐ, నాబార్డ్, కాగ్ నిబంధనల ప్రకారం ఆడిట్ జరుగుతుంది. కాగ్ లేదా ఆర్బీఐకి చెందిన ఆడిటర్లు ఆడిట్ నిర్వహించే అవకాశం ఉన్నదని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

# విభజన సమస్యలకు సత్వర పరిష్కారం!

- సీఎం కేసీఆర్ చొరవతో తొలి అడుగు
- గవర్నర్ సమక్షంలో తెలంగాణ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం వైఎస్ జగన్ సుదీర్ఘ చర్చలు
- సమస్యలకు త్వరగా తెరదించాలని నిర్ణయం
- రాజ్‌భవన్‌లో గవర్నర్ ఇఫ్తార్ విందు
- కేసీఆర్, జగన్ సహా పలువురు ప్రముఖుల హాజరు



శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌తో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్. చిత్రంలో ఏపీ సీఎం వైఎస్ జగన్

**ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** ఖడ్గచాలనం కాదు కరచాలనంతో రెండు తెలుగు రాష్ట్రాలు ముందుకుసాగాలన్న తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆకాంక్షకు అనుగుణంగా తొలి అడుగు పడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సీఎంలిద్దరు పునర్విభజన చట్టంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. గంటన్నర పాటు సాగిన ఈ చర్చలకు హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ వేదికైంది. గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్ సమక్షంలో ఆయన కార్యాలయంలో ఇరు రాష్ట్రాల సీఎంలు కేసీఆర్, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శనివారం సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిపారు. విభజన సమస్యలకు వీలైనంత త్వరలో తెరదించాలని నిర్ణయించినట్టు తెలిసింది. రంజాన్ సందర్భంగా గవర్నర్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు హాజరుకావడానికి ఏపీ సీఎం జగన్ విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చారు. సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. అదే సమయంలో సీఎం కేసీఆర్ కూడా రాజ్‌భవన్‌కు వచ్చారు. ఇద్దరూ గవర్నర్‌ను కలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో పెండింగ్‌లో ఉన్న వివాదాస్పద అంశాలపై గవర్నర్ సమక్షంలో చర్చించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. 9, 10 షెడ్యూళ్లలోని ఆస్తుల పంపిణీ, ఉమ్మడి రాజధానిలోని సంస్థల ఆస్తులతోపాటు ఉద్యోగుల విభజన, భవనాల అప్పగింత తదితర అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చాయని తెలిసింది.



రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఎం కేసీఆర్



ఏపీ సీఎం వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఎం కేసీఆర్

### గవర్నర్ ఇఫ్తార్ విందులో ఇద్దరు సీఎంలు

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్ శనివారం ఇఫ్తార్ విందునిచ్చారు. రాజ్‌భవన్ ప్రాంగణంలోని సంస్కృతి కమ్యూనిటీ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం జగన్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎంలు..పరస్పరం ఖర్జూర పండ్లు తినిపించుకున్నారు. విందుకు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, హోంమంత్రి మహమూద్ అలీ, మంత్రులు ఈటల రాజేందర్, ఎర్రబెల్లి దయాకర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి, మాజీ సీఎం రోశయ్య, ఎమ్మెల్యే దానం నాగేందర్, సీఎస్ ఎస్కే జోషి, డీజీపీ మహేందర్‌రెడ్డి, హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి రాఘవేంద్రసింగ్ చౌహాన్ తదితరులు హాజరయ్యారు.

### అంబులెన్స్‌కు దారిచ్చిన గవర్నర్

ఇఫ్తార్ విందులో పాల్గొనేందుకు ఇరు రాష్ట్రాల సీఎంలు కేసీఆర్, జగన్‌తో కలిసి సంస్కృతి కమ్యూనిటీ సెంటర్‌కు వెళుతున్న సమయంలో గవర్నర్ నరసింహన్ బాధ్యతాయుతంగా స్పందించారు. ఆ సమయంలో తమ దారిలో అంబులెన్స్ అటు నుంచి వస్తుండటాన్ని గమనించిన గవర్నర్.. తమ వాహనాన్ని ఆపి, అంబులెన్స్‌కు దారిచ్చారు.



రాజ్‌భవన్‌లోని సంస్కృతి కమ్యూనిటీ సెంటర్‌కు ఒకే కారులో వెళ్తున్న గవర్నర్ నరసింహన్, తెలంగాణ, ఏపీ సీఎంలు కే చంద్రశేఖర్‌రావు, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్
- తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రం సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్ ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ఐదో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన ఐదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని చెప్పారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను కొనసాగించాలని కోరుకున్నారు. సంక్షేమాభివృద్ధి ఫలాలు చిట్టచివరి వ్యక్తి వరకూ అందేలా చూడాలని సూచించారు. ప్రజల సంతోషమే ప్రభుత్వ విజయాలకు కొలబద్దని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాలన్నీ నిబద్ధతతో, పారదర్శకంగా అందరికీ అందేలా చూడాలని, బంగారు తెలంగాణ సాధన దిశగా ప్రభుత్వానికి విజయం చేకూరాలని గవర్నర్ ఆకాంక్షించారు.

## అన్నిరంగాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శం

- రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్
- అమరవీరులకు ఘన నివాళి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఐదు ప్రగతి వసంతాలు విజయవంతంగా పూర్తిచేసుకున్న తెలంగాణ రాష్ట్రం.. ఉత్సాహభరిత వాతావరణంలో ఆరో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా యూవత్ ప్రజానీకానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. దేశ చరిత్రలోనే అపూర్వ మహోద్యమాన్ని సాగించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ప్రగతిపథంలో పరుగులు పెడుతున్నదని, అన్నిరంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని సీఎం కేసీఆర్ సంతోషం వెలిబుచ్చారు. అత్యంత కీలకమైన తొలి ఐదేండ్లకాలంలో బంగారు తెలంగాణ నిర్మాణానికి బలమైన, సరైన అడుగులు పడ్డాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు, పారదర్శకపాలన అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలలో విస్తృతంగా భాగస్వాములు కావాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సంఘటిత శక్తిని ప్రదర్శించి ఫలితాలు సాధించుకున్న స్వీయానుభవం కలిగిన తెలంగాణ సమాజం, అదే స్ఫూర్తితో నిర్దేశిత లక్ష్యాలను సాధించగలుగుతున్నదనే విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకోవడం కోసం తమ ప్రాణాలను బలిపెట్టిన అమరవీరులకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నివాళులు అర్పించారు.

# శరవేగంగా మల్లన్నసాగర్ కట్ట పనులు

**తొగుట:** రైతుల పాలిట జీవప్రదాయిని కొమురవెల్లి మల్లన్నసాగర్ ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఒకవైపు ముంపు బాధితుల సమస్యలను పరిష్కరిస్తూనే మరోవైపు పనుల్లో వేగం పెంచారు. వర్షాకాలం ఆరంభమైతే పనులు నిలిచిపోకుండా ఉండటానికి ముందుగానే చెరువుల నుంచి నల్లమట్టిని కట్ట సమీపంలోకి తరలించి డంప్ చేస్తున్నారు. తొగుట నుంచి రాంపూర్, లక్ష్మాపూర్, ఏటిగడ్డ కిష్టాపూర్, పల్లెపహాడ్, ఎర్రవల్లి వరకు కట్ట పనుల కోసం పునాది పనులు చురుకుగా జరుగుతున్నాయి. కట్ట మధ్యలో లోతుగా కాలువ తీసి దానిలో పద్ధతి ప్రకారం రసాయన చర్యలు జరుపుతూ నల్లమట్టిని వేసి తొక్కిస్తున్నారు. కాలువ మధ్యలో అక్కడక్కడ రాళ్లు రావడంతో.. కంప్రెషర్ మిషన్లు ఏర్పాటుచేసి బ్లాస్టింగ్ చేస్తున్నారు.



సిద్దిపేట జిల్లా తొగుట మండలం లక్ష్మాపూర్‌లో చురుగ్గా సాగుతున్న కట్ట పునాది పనులు

## నేడు ఘనంగా రాష్ట్ర అవతరణ ఉత్సవాలు

- ఉదయం 8.50 గంటలకు గన్‌పార్క్ వద్ద సీఎం కేసీఆర్ నివాళి
- పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ జెండా ఎగురవేత.. ప్రసంగం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణ రాష్ట్ర ఐదో అవతరణోత్సవాలు ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగనున్నాయి. ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ఉదయం 8.50 గంటలకు హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తారు. అనంతరం ఆయన నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని సెంట్రల్ లాన్స్ వద్ద 9 గంటలకు జాతీయ జెండాను ఎగురవేస్తారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొననున్నారు. ఇక జిల్లాల్లో స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మండలి డిప్యూటీ చైర్మన్, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, విప్‌లు, జెడ్పీ చైర్‌పర్సన్లు జాతీయ జెండాను ఎగురవేస్తారు. అవతరణోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని జూబ్లీహాల్, రవీంద్రభారతి, కళాభవన్‌లో కవిసమ్మేళనం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

### ముహూర్తం

సూర్యోదయం: 5.45 గంటలకు

సూర్యాస్తమయం: 6.43 గంటలకు

వికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, వైశాఖమాసం, కృష్ణపక్షం చతుర్దశి సాయంత్రం 4.42 వరకు, తదుపరి అమావాస్య, నక్షత్రం: కృత్తిక, అమృతఘడియలు: రాత్రి 10.15 నుంచి 11.51 వరకు, రాహుకాలం: సాయంత్రం 5.06 నుంచి 6.43 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 5.00 నుంచి 5.51 వరకు, వర్జ్యం: మధ్యాహ్నం12.41 నుంచి 2.17 వరకు.

### లోకం పోకడ



# హైకోర్టు ఉత్తర్వులు బేఖాతర్

## స్టేటస్ కోను ధిక్కరించి పాస్‌పుస్తకం జారీచేసిన తాసిల్ అధికారులు

### ధర్మగంట

- పసుపు కింద ఇచ్చిన భూమి అన్నలు కబ్జా.. భార్యల పేరిట పట్టా
- బాధితురాలికి అనుకూలంగా ఆర్డీవో కోర్టు, సివిల్ కోర్టు తీర్పు
- రిటైర్మెంట్‌కు ఒక్కరోజు ముందు వ్యతిరేకంగా ఉత్తర్వులు ఇచ్చిన జేసీ
- హైకోర్టు నుంచి స్టేటస్ కో తెచ్చుకున్న బాధితురాలు బుచ్చమ్మ

**కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** పసుపు కుంకుమ కింద తండ్రి తన కూతురుకు ఇచ్చిన భూమిని అన్నలు కబ్జా చేశారు. అధికారుల అండతో భార్యల పేరిట పట్టా చేయించుకున్నారు. ఆర్డీవో కోర్టు బాధితురాలికి అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో ఒక అన్న భూమిని తిరిగి ఇచ్చేయగా.. మరో అన్న కబ్జాలోనే ఉన్నాడు. ఈ భూమిపై హైకోర్టు స్టేటస్ కో ఇచ్చినా రెవెన్యూ అధికారులు మాత్రం ఆక్రమణదారుల పేరుమీద పాస్‌పుస్తకం జారీచేశారు.

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొమిరె గ్రామానికి చెందిన సంది రాఘవరెడ్డి సర్వేనంబర్ 523లో 2.10 ఎకరాల భూమిని తన కూతురు సంది బుచ్చమ్మ (బండారు మాధవి)కు పసుపు కుంకుమల కింద ఇచ్చారు. ఆమెకు వివాహం కాక ముందే పెద్దపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నంబర్ 1164 ప్రకారం 1992 జూలై 30న గిఫ్ట్ డీడ్ కింద రిజిస్ట్రేషన్ చేశారు. వెంటనే మ్యుటేషన్ కూడా కావడంతో 1992 నుంచే బుచ్చమ్మ పేరిట పహాణీ వచ్చింది. తనకున్న ఇతర భూమిని రాఘవరెడ్డి ఇద్దరు కొడుకులకు పంపకాలు చేశారు. 1993లో వివాహమైన బుచ్చమ్మ.. భర్తతో కలిసి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లిలో ఉంటున్నది. తన పేరిట ఉన్న భూమిని అన్నలైన సంది వెంకటరెడ్డి, సంది మల్లారెడ్డికి కౌలుకు ఇచ్చింది. వారు కొంతకాలం కౌలు బాగానే చెల్లించారు. 2002-03లో బుచ్చమ్మ పేరిట ఉన్న 2.10 ఎకరాలను అధికారుల అండతో పెద్దన్న భార్య సంది దేవమ్మ పేరిట 1.09 ఎకరాలు, మరో అన్న మల్లారెడ్డి భార్య సంది లక్ష్మి పేరిట 1.01 ఎకరాలు పట్టా చేయించుకున్నారు.

### పదేండ్లపాటు ప్రదక్షిణలు

2.10 ఎకరాల భూమిని తన పేరుమీదకు మార్చాలంటూ బుచ్చమ్మ పదేండ్లపాటు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా కనికరించలేదు. దీంతో విసిగిపోయిన ఆమె 2013లో పెద్దపల్లి ఆర్డీవో కోర్టులో కేసువేశారు. విచారించిన ఆర్డీవో 2014 డిసెంబర్ 27న సర్వేనంబర్ 523లో 2.10 ఎకరాల భూమిని బుచ్చమ్మ పేరిట నమోదు చేయాలని తాసిల్దార్‌కు ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో అప్పటి ఓదెల తాసిల్దార్ పట్టానంబర్ 950 ద్వారా బుచ్చమ్మ పేరిట పూర్వం ఉన్న భూమిని తాజాగా నమోదు చేసి 329367 నంబర్ పాస్‌పుస్తకం అందజేశారు. బుచ్చమ్మ పెద్ద వదిన తన పేరిట వచ్చిన 1.09 ఎకరాల భూమిని వదిలేసుకోగా.. చిన్న వదిన లక్ష్మి మాత్రం 2014లో సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఆర్డీవో ఉత్తర్వులపై దావా వేశారు. దీనికి బుచ్చమ్మ కౌంటర్ దాఖలు చేశారు. విచారించిన కోర్టు 2017 మార్చిలో బుచ్చమ్మకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అయినా లక్ష్మి భూమిని వదలకుండా 2014లో ఆర్డీవో ఇచ్చిన ఉత్తర్వులపై 2017 మార్చి తర్వాత పెద్దపల్లి జేసీ కోర్టులో అప్పీలు చేసుకున్నారు. విచారించిన అప్పటి జేసీ.. ఆర్డీవో ఉత్తర్వులను కొట్టివేస్తూ 2017 డిసెంబర్ 12న లక్ష్మికి అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చారు. ఆర్డీవో కోర్టులో, అటు సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కూడా తనకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ పెద్దపల్లి జేసీ ప్రతికూలంగా జారీ చేసిన ఉత్తర్వులపై బుచ్చమ్మ హైకోర్టుకు వెళ్లి స్టేటస్‌కో తెచ్చుకున్నారు. ఈ ఉత్తర్వులను ఓదెల రెవెన్యూ అధికారులకు అందజేసినప్పటికీ వివాదంలో ఉన్న 1.01 ఎకరాల భూమిని సంది లక్ష్మి పేరిట పేర్కొంటూ డిజిటల్ పట్టాదార్ పాస్‌పుస్తకం జారీచేశారని బుచ్చమ్మ వాపోతున్నారు.

### రక్షణ కల్పించాల్సిన అధికారులే..

తన తండ్రి రాఘవరెడ్డి పసుపు, కుంకుమ కింద బుచ్చమ్మకు ఇచ్చిన 2.10 ఎకరాల భూమిని ఆర్డీవో ఉత్తర్వులతో పెద్దవదిన దేవమ్మ స్వచ్ఛందంగా వదులుకోగా.. చిన్న వదిన లక్ష్మి మాత్రం వదులుకోలేదు. భూమి మోకాపైకి వెళ్తే తన అన్న బెదిరింపులకు గురిచేస్తున్నాడని తాసిల్దార్‌కు మొర పెట్టుకోగా.. ఫైల్ నంబర్ బీ/864/2017 ద్వారా పెద్దపల్లి ఆర్డీవో ఉత్తర్వులను అనుసరించి ఆమెకు రక్షణ కల్పించాలని 2017 జూలై 25న అప్పటి తాసిల్దార్ పొత్కపల్లి ఎస్‌ఐకి లేఖ రాశారు. 2017 డిసెంబర్‌లో జేసీ ఇచ్చిన ఆదేశాల మేరకు ఇదే కార్యాలయం అధికారులు ఇపుడు హైకోర్టు స్టేటస్‌కో సైతం లెక్కచేయకుండా లక్ష్మికి పట్టాదారు పాస్‌పుస్తకం ఇచ్చారని బాధితురాలు వాపోతున్నారు. ఒక్కో అధికారి ఒక్కోరకంగా ఇచ్చిన ఉత్తర్వుల కారణంగా తాను తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నానని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దపల్లి జేసీ తన వాదనలు పట్టించుకోకుండా.. ఒక్కరోజులో రిటైర్ అవుతున్న సమయంలో తనకు అన్యాయం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని, పెద్ద ఎత్తున పైరవీ నడిచిందని ఆరోపిస్తున్నారు. పహాణీలో యథాస్థితిలో ఉంచి లక్ష్మికి ఇచ్చిన పట్టాదార్ పాస్‌పుస్తకాన్ని రద్దు చేయాలని, హైకోర్టు నుంచి ఏ విధమైన తీర్పు వచ్చినా శిరసా వహిస్తానని బుచ్చమ్మ చెప్తున్నారు.

## 11న శానిటరీ ఇన్‌స్పెక్టర్ ధ్రువపత్రాల పరిశీలన

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పురపాలక, పట్టణాభివృద్ధిశాఖలోని పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ ధ్రువపత్రాల పరిశీలన తేదీలో మార్పు చేస్తున్నట్టు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. ఈ నెల ఏడోతేదీకి బదులుగా 11న ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించనున్నట్టు తెలిపింది. టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో నిర్వహించే ఈ ప్రక్రియకు ఎంపికైనవారి వివరాలు వెబ్‌సైట్‌లో పొందుపరిచామని పేర్కొన్నది.

### 11న అసిస్టెంట్ లైబ్రేరియన్..

డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌లో లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి సంబంధించి ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 11న నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో నిర్వహించే ఈ ప్రక్రియకు అర్హత సాధించిన వారి వివరాలు తమ వెబ్‌సైట్లో పొందుపరిచినట్టు పేర్కొన్నది. మండల్ ప్లానింగ్ స్టాటిస్టికల్ ఆఫీసర్/అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రొవిజినల్ అభ్యర్థుల జాబితా తమ వెబ్‌సైట్లో పొందుపరిచినట్టు చెప్పింది. 481 పోస్టులగాను 473 ఖాళీలు తాజాగా భర్తీచేసినట్టు పేర్కొంది. అర్హత కలిగిన అభ్యర్థి లేక ఒక పోస్టు, కోర్టు కేసుల కారణంగా ఏడు పోస్టులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది.



తెలంగాణ రాష్ట్ర
అవతరణ దినోత్సవ
శుభాకాంక్షలు
Kaleshwaram Pckg-8 Pump House
Bhaktharamadas Lis Inauguration
MISSION BHAGIRATHA
Mission Bhagiratha Inauguration
meil
www.meil.in
MEGHA ENGINEERING & INFRASTRUCTURES LTD




# భూమికి పొజిషన్ చూపండి

- 39 ఏండ్లుగా తిరుగుతున్నా పట్టించుకుంటలేరు
- మెదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన ఓ మాజీ సైనిక ఉద్యోగి ఆవేదన

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** ప్రభుత్వం ఇచ్చిన భూమికి 39 ఏండ్లుగా పొజిషన్ చూపించాలని కోరుతూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా కనికరించడం లేదని మెదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన మాజీ సైనిక ఉద్యోగి ఎస్ఎల్ ఇస్మాయిల్ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తనకు భూమి ఇచ్చేందుకు అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం తెలిపినా రెవెన్యూ అధికారులు కేటాయించడం లేదని చెప్పారు. సైన్యంలో పనిచేసి రిటైర్మెంట్ తీసుకున్న అనంతరం 1980వ సంవత్సరంలో జిన్నారం మండలం అన్నారంలోని సర్వే నంబర్ 261/1 పీపీలో మూడెకరాల భూమిని కేటాయిస్తూ (ఫైల్ నంబర్ B5/1191/79) నర్సాపూర్ తాసిల్దార్ పట్టా సర్టిఫికెట్ అందజేశారని వివరించారు. అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం తెలిపిన భూమిని చూపాలని అనేకసార్లు అధికారులను కలిసి అభ్యర్థించినా ఫలితం దక్కలేదని పేర్కొన్నారు. వయసు భారంతో అధికారుల చుట్టూ తిరిగే ఓపిక లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భూమికి పొజిషన్ చూపించి న్యాయంచేయాలని ఇస్మాయిల్ విజ్ఞప్తిచేశారు.



# 'రంగ సముద్రం' మా పట్టా భూమి

- రంగారెడ్డి జిల్లా గిరికొత్తపల్లి చెరువు రియల్టర్ల చెరలో ఉన్నదనేది అబద్ధం
- పట్టాదారులు వెంకట్రావు, రామ్మోహన్‌రావు వివరణ

**హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం గిరికొత్తపల్లిలోని రంగసముద్రం (చెరువు) తమ పట్టా భూమి అని పట్టాదారులైన ఎం వెంకట్రావు, ఎం రామ్మోహన్‌రావు శనివారం 'నమస్తే తెలంగాణ'కు తెలిపారు. ఈ మేరకు న్యాయవాది వేణుగోపాలరావు పసునూరు ద్వారా సమాచారం ఇచ్చారు. సర్వే నంబర్ 33లో 10.30 ఎకరాల భూమి ఉన్నది. అందులోనే రంగసముద్రం చెరువు ఉన్నదని, అది పూర్తిగా ప్రైవేట్‌దేనని చెప్పారు. ఏడెనిమిదేండ్లకోసారి ఈ చెరువులోకి నీళ్లు వస్తున్నాయి. అప్పుడు మాత్రం మిగతా భూమిని సాగుచేస్తున్నట్టు వివరించారు. సదరు భూమిని ఇతరులకు అన్ని హక్కులతో విక్రయించినట్టు తెలిపారు. ఈ చెరువు కింద 25 ఏండ్ల నుంచి ఎవరూ సాగుచేయడం లేదన్నారు. సీలింగ్ డిక్లరేషన్‌లోనూ ఈ భూమిని చూపించామని పేర్కొన్నారు. చెరువుపై పనులు నిర్వహించేందుకు కాంట్రాక్టరు ప్రయత్నించారని, తాము తాసిల్దార్, పోలీసులను ఆశ్రయించినట్టు వివరించారు. ఇది తమ సొంత భూమి అని, దీనిని ఎవరూ ఆక్రమించలేదని చెప్పారు. దినపత్రికలో వచ్చినప్పటి నుంచి రంగసముద్రం చెరువు పబ్లిక్‌దిగా ప్రచారంచేస్తున్నారని, అందులో వాస్తవం లేదన్నారు. దినపత్రికలో 'రియల్టర్ల చెరలో రంగసముద్రం' అని పేర్కొనడాన్ని వారు ఖండించారు.



# మ్యుటేషన్ కోసం ముప్పుతిప్పలు

## పట్టా ఒకరిది.. కబ్జాలో మరొకరు

- ఏండ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితంలేదు
- చనిపోయినవారి పేరిట నోటీసులు పంపిన రెవెన్యూ అధికారులు
- కబ్జాదారులతో అధికారులు కుమ్మక్కు.. ఉన్నతాధికారులూ కనికరించడం లేదు
- మహబూబ్‌నగర్ జిల్లా చాకలిపల్లికి చెందిన మునావర్‌షరీఫ్, ఆసీఫ్‌షరీఫ్ ఆవేదన

**నవాబ్‌పేట:**

పెద్దల నుంచి సంక్రమించిన భూమిని వారసులకు మ్యుటేషన్ చేసేందుకు ముప్పుతిప్పలు పెడుతున్నారు రెవెన్యూ అధికారులు. కబ్జాదారులతో కుమ్మకైన అధికారులు తమ పేరిట మ్యుటేషన్ చేయకుండా.. చనిపోయినవారి పేరిట నోటీసులు జారీచేసి.. కేసు ఆర్డీవో వద్ద ఉన్నదంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తున్నారు మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం చాకలిపల్లికి చెందిన మునావర్‌షరీఫ్, ఆసీఫ్‌షరీఫ్ తదితరులు. బాధితుల కథనం ప్రకారం.. చాకలిపల్లి శివారులోని సర్వే నంబర్ 13, 21లోని 85 ఎకరాల భూమిని 50 ఏండ్ల క్రితం మహమ్మద్ ఖాసీంషరీఫ్ అదే గ్రామానికి చెందిన కూలీ సాయన్న వద్ద కొనుగోలుచేశారు. కొంతకాలం తర్వాత ఖాసీంషరీఫ్ తన పెద్దకొడుకు అక్బర్‌షరీఫ్ పేరిట ఆ భూమిని పట్టాచేశారు. ఆ తర్వాత దాదాపు 20 ఏండ్ల క్రితం అక్బర్‌షరీఫ్ తన కొడుకు రహ్మాన్‌షరీఫ్ పేరిట పట్టాచేశారు. అప్పటినుంచి ఆ భూమిలో తమకు వాటాకావాలంటూ అక్బర్‌షరీఫ్ సోదరులు రహ్మాన్‌షరీఫ్, యూసుఫ్‌షరీఫ్ పోరాటం చేస్తున్నారు. కాగా అక్బర్‌షరీఫ్ కొడుకులు కొంతభూమిని స్థానిక రైతులకు అమ్ముకున్నారు. 2018 జనవరి 22వ తేదీన రహ్మాన్‌షరీఫ్ కొడుకులైన మునావర్‌షరీఫ్, ఆసీఫ్‌షరీఫ్, సాదత్‌షరీఫ్, ముజ్‌తభా షరీఫ్, ముస్తాఫాషరీఫ్, అత్తర్‌షరీఫ్‌తోపాటు మరో ముగ్గురు బిడ్డలపేరున ఖాసీంషరీఫ్ సర్వేనంబర్ 13, 21లో 19 ఎకరాల 29 గుంటలు పట్టాచేసి ఇచ్చారు. తర్వాత 2018 ఫిబ్రవరి 3వ తేదీన పట్టాదారులు మ్యుటేషన్ కోసం దరఖాస్తుచేసుకున్నారు. అప్పటినుంచి వారికి రెవెన్యూ అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. కొన్నేండ్లుగా అదే గ్రామానికి చెందిన గొడుగు ఎర్రన్న, గొడుగు సాయన్న, గొడుగు చెన్నప్ప, గొడుగు పెంటయ్య, టీ అంజయ్య, కేశవులు, పెంటయ్య, రాములు తదితరులు భూమిని కాస్తుచేస్తూవచ్చారు. భూపట్టాదారులు స్థానికంగా ఉండకపోవడంతో స్థానిక రైతులే సాగుచేస్తున్నారు. ఇక్కడే కథ అడ్డం తిరిగింది. రహ్మాన్‌షరీఫ్ కొడుకులు ఆసీఫ్‌షరీఫ్, మునావర్‌షరీఫ్ తదితరులు పెట్టుకున్న మ్యుటేషన్‌ను రద్దుచేయాలని కబ్జాలో ఉన్న రైతులు అధికారులను ఆశ్రయించారు. ఇందుకు గత తాసిల్దార్, వీఆర్వోలు పూర్తిగా సహకరించి పట్టాదారుల మ్యుటేషన్‌ను రద్దుచేశారు. ఆర్డీవో ఆఫీసులో కేసువేశామని అక్కడికి వెళ్లాలని అధికారులు చెప్పడంతో.. ఆరునెలల నుంచి తాసిల్దార్, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని.. అప్పుడు ఇప్పుడు అంటూ దాటవేస్తున్నారని ఆసీఫ్‌షరీఫ్, మునావర్‌షరీఫ్ తదితరులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆశ్చర్యకర విషయమేమిటంటే.. రెవెన్యూ అధికారులు చనిపోయిన రైతులను కాస్తులో చూపుతూ.. కేసు విచారణకు రావాలని మూడునెలల క్రితం నోటీసులు జారీచేశారు. ఆ నోటీసులు చూసిన గ్రామస్థులు అవాక్కయ్యారు. గొడుగు ఎర్రన్న, సాయన్న, చెన్నప్ప, పెంటయ్య, కేశవులు ఐదారేండ్ల క్రితమే చనిపోయినప్పటికీ, వారిపేరనే గత కొంతకాలం నుంచి కబ్జాలో ఉన్నట్టు కాస్తురాయడం విడ్డూరం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి న్యాయంచేయాలని బాధితులు కోరుతున్నారు.



రిజిస్ట్రేషన్ దస్తావేజులతో బాధితులు

### మ్యుటేషన్ చేయడంలేదు

మా పెద్దల నుంచి వచ్చిన భూమిని మా పేరున పట్టాచేసేందుకు అధికారులు ఇబ్బందిపెడుతున్నారు. మా పెద్దలతో భూమి కోసం పోరాటం చేసి సాధించుకోవడం ఒక ఎత్తయితే.. అధికారులతో మ్యుటేషన్ చేయించుకోవడం తీవ్ర తలనొప్పిగా మారింది. మా పెద్దల ద్వారా వచ్చిన భూమికి కూడా కొర్రీలుపెట్టి ఆపడం ఎంతవరకు సమంజసం. తిరిగి తిరిగి చెప్పులే అరిగిపోయాయి. ఉన్నతాధికారుల వద్దకు వెళ్లినా ఫలితంలేదు.

**- మునావర్‌షరీఫ్, బాధితుడు**

### కబ్జాదారులతో అధికారులు కుమ్మక్కు

రెవెన్యూ అధికారులు ఖాస్తులో ఉన్న రైతులతో కుమ్మక్కై మాకు మ్యుటేషన్ చేయడం లేదు. చాకలిపల్లి వీఆర్వో శివప్రసాద్, గతంలో పనిచేసిన తాసిల్దార్ శ్రీనివాస్ కలిసి మాకు మ్యుటేషన్ కాకుండాచేశారు. కబ్జాదారుల వద్ద భారీగా డబ్బులు తీసుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు న్యాయంచేయాలి.

**- ఆసీఫ్‌షరీఫ్, బాధితుడు**

### ఆర్డీవో ఆఫీసులో కేసు ఉన్నది



చాకలిపల్లి గ్రామశివారు సర్వేనంబర్ 13, 21లోని భూమికి సంబంధించి ఆర్డీవో కార్యాలయంలో కేసు కొనసాగుతున్నది. నేను ఇక్కడ విధుల్లో చేరక ముందే ఆర్డీవో కార్యాలయానికి కేసును పంపించారు. వాస్తవానికి భూపట్టాదారులు మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ వారికి నేటికీ మ్యుటేషన్ కాలేదు. ఎందుకు చేయలేదో అర్థం కావడంలేదు.

**- రాజునాయక్, తాసిల్దార్, నవాబ్‌పేట**

### ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఎంతో మేలుచేశారు



భూరికార్డుల ప్రక్షాళనతో సీఎం కేసీఆర్ రైతులకు ఎంతో మేలుచేశారు. దశాబ్దాలుగా భూసమస్యలతో ఇబ్బందులు పడ్డ రైతన్నలకు ప్రక్షాళన ఎంతో ఉపయోగపడింది. రెవెన్యూశాఖ ప్రక్షాళనకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు చర్యలు చేపట్టడంపై సామాన్య ప్రజలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. సర్కారు నిర్ణయంతో అధికారుల్లో చాలా మార్పు వచ్చింది. రైతులకు ఉపయోగపడే ఏ పని చేసినా జనం స్వాగతిస్తారు.

**- చెన్నయ్య, కడ్తాల్, రంగారెడ్డి జిల్లా**

### సీఎం కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతిని నిర్మూలించాలనే ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సంకల్పం ఎంతో బాగుంది. రెవెన్యూశాఖను ప్రక్షాళన చేయడం వల్ల వ్యవస్థలో మార్పు వస్తుందని భావిస్తున్నా. పైసలేనిదే పని కావట్లేదు. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా. అవినీతిని అంతమొందించేందుకు సీఎం కేసీఆర్ ఏ చర్యలు తీసుకున్నా అది రైతులు, ప్రజల మంచి కోసమే.

**- మల్లేశ్, చేవెళ్ల, రంగారెడ్డి జిల్లా**



తాము కాస్తులో ఉన్నామని చెప్తూ భూమిని చదును చేసిన గడ్డం యాదిరెడ్డి, యాదమ్మ దంపతులు, వారి కుమార్తెలు

# ఆన్‌లైన్‌లో రాదు.. పాస్‌పుస్తకం ఇవ్వరు

- ముసలితనంలో ఇబ్బందులపాలుజేస్తున్న అధికారులు
- తూతూ మంత్రంగా విచారణ జరిపి అన్యాయంచేశారు
- రంగారెడ్డి జిల్లా కుంట్లూర్ రైతు గడ్డం యాదిరెడ్డి ఆవేదన

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:**

తమ భూమి వివరాలు ఆన్‌లైన్‌లో రావడం లేదని, పాస్‌పుస్తకం కూడా రాలేదని పలుమార్లు అర్జీలు పెట్టుకుంటే రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగా విచారణ జరిపి ముసలితనంలో ఇబ్బందులపాలు చేస్తున్నారని రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూర్‌కు చెందిన గడ్డం యాదిరెడ్డి, యాదమ్మ దంపతులు ఆవేదన వ్యక్తంచేశారు. కుంట్లూర్ గ్రామంలోని సర్వే నంబర్ 135, 136, 146లోని 35 గుంటల భూమి ఉండగా.. గతంలో పాస్‌పుస్తకం వచ్చింది. 1బీ రికార్డుల్లో నమోదైంది. అయితే ఆన్‌లైన్‌లో మాత్రం రాలేదు. తదనంతర కాలంలో తనకు చెందిన భూమి నర్సింహరెడ్డి, ఆయన కుమారుల పేరిట నమోదైనట్టుగా రికార్డుల్లో కనిపిస్తున్నదని.. ఈ విషయంపై పలుమార్లు అధికారులను సంప్రదించగా, 1989 నుంచి తాము కాస్తులో లేమని అధికారులు సెలవిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 2002-03లో నర్సింహరెడ్డి, తాము కలిసి ఇతరులకు సుమారు 40 గుంటల భూమి విక్రయించామని, తాము కాస్తులో లేనప్పుడు, తమ పేర్లు రికార్డుల్లో లేనప్పుడు తాము విక్రయించిన భూమి ఎలా రిజిస్ట్రేషన్‌కు చెల్లుబాటు అవుతుందని ప్రశ్నించారు. తన భూమిని కబ్జాచేసిన నర్సింహరెడ్డి, ఆయన కుమారులు తనను మానసిక క్షోభకు గురిచేస్తూ వృద్ధాప్యంలో ఇబ్బందులు పెడుతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. తన ముగ్గురు కూతుర్లకు పెండ్లిళ్లు అయి అత్తారిండ్లకు వెళ్లడంతో తన పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని అన్నారు. ఎన్నిసార్లు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని చెప్పారు. స్థానిక రెవెన్యూ సిబ్బంది తన సమస్య తెలుసుకొనే ప్రయత్నం కూడా చేయకుండా జిల్లా రెవెన్యూ అధికారులను సంప్రదించమని సూచిస్తున్నారని, ఈ వయసులో తాను తిరుగలేని పరిస్థితిలో ఉన్నానన్నారు. కాస్తులో ఉన్న తాము భూమిని సాగుచేసుకొంటుండగా.. నర్సింహరెడ్డి, ఆయన కుమారులు అడ్డుకొంటున్నారని, అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని ఇటీవల కలెక్టరేట్‌లో వినతి పత్రం ద్వారా తెలియజేశామని, ఈ విషయంలో ఇప్పటికైనా అధికారులు పూర్తి స్థాయి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని యాదిరెడ్డి కోరుతున్నారు.

# ఆన్‌లైన్‌లో పేర్లు మార్చండి

- మూడేండ్లుగా మహబూబ్‌నగర్ జిల్లా పగిడియాల్ వాసుల ఎదురుచూపు
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**గండీడ్:** ఆన్‌లైన్‌లో పేర్లు మార్పు చేయాలని మూడేండ్లుగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. భూరికార్డుల ప్రక్షాళన సమయంలోనూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. రికార్డులు సరిచేయాలని ప్రజావాణిలో కలెక్టర్‌కు సైతం విన్నవించినా తమ బాధలు ఎవరికీ పట్టడంలేదని మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం పగిడియాల్ గ్రామానికి బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పగిడియాల్ గ్రామానికి చెందిన బోరు బాలయ్య పేర 234/9 సర్వేనంబర్‌లో కొంత భూమి ఉన్నది. అతడి నుంచి కొడుకు ఇసువయ్యకు వారసత్వంగా ఆ భూమి రాగా, ఇసువయ్య కూడా మరణించారు. అతని వారసులు విరాసత్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. పెద్దకుమారుడు నాగయ్య మరణించగా.. అతని భార్య మాసనమ్మకు 234/9లో ఎకరం 27 గుంటలు, రెండో కుమారుడు వెంకటయ్యకు ఎకరం 26 గుంటలు, మూడో కుమారుడు బాలకిష్టయ్యకు ఎకరం 27 గుంటల భూమికి సంబంధించిన ప్రొసీడింగ్‌ను 2015లో అధికారులు ఇచ్చారు. 2016లో పట్టా పాస్‌బుక్‌లు కూడా అందజేశారు. కానీ, ఆన్‌లైన్‌లో తండ్రి పేరు బదులు వారసుల పేర్లు నమోదుచేయాలని విన్నవిస్తుంటే పట్టించుకోవడంలేదు. రేపుమాపంటూ కాలయాపన చేస్తున్నారు.

**అధికారుల మాయజాలం**

పగిడియాల్ గ్రామ పరిధిలోని 234 సర్వేనంబర్‌లో 370 ఎకరాల ప్రభుత్వ భూమి మాత్రమే ఉన్నది. కానీ, ప్రస్తుతం రికార్డుల ప్రకారం మాత్రం దాదాపు 800 ఎకరాలు భూమి ఉన్నట్టు తేలింది. రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడటంతో ఈ దుస్థితి దాపురించింది. అసైన్‌మెంట్ కమిటీలో పేర్లు లేనివారిని సైతం డబ్బు తీసుకొని అధికారులు రికార్డుల్లో చేర్చారు. దీంతో తాతలనాటి నుంచి ఉన్నవారికి కాకుండా, లంచం ఇచ్చిన వారికే రైతుబంధు అందుతున్నది.

### రైతుబంధుకు దూరం



2015లో మా భూమికి సంబంధించిన ప్రొసీడింగ్ ఇచ్చినప్పటి నుంచి ఆన్‌లైన్‌లో పేర్లు మార్చాలని అధికారులను కోరుతున్నా పట్టించుకోలేదు. కార్యాలయానికి వెళ్తే రేపు మాపంటూ సమధానం ఇచ్చారు. అధికారుల నిర్లక్ష్యంతో రెండుసార్లు రైతుబంధు సాయానికి దూరమయ్యాం. అధికారులపై చర్యలు తీసుకొని పంట పెట్టుబడి సాయాన్ని ఇప్పించాలి.

**- బోరు మాసనమ్మ, పగిడియాల్**

### చెప్పులరిగేలా తిరిగాం..



మా నాన్న పేరుమీద ఉన్న భూమిని మా పేరుపైకి మార్చాలని రెవెన్యూ కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరిగాం. కాస్తులో లేనివారికి పట్టాలు ఇచ్చి.. అసలైనవారిని అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కాస్తు చేయనివారు రైతుబంధు సాయం తీసుకుంటున్నారు. కాస్తులో ఉన్న మాకు మాత్రం రావడంలేదు. ఆన్‌లైన్‌లో పేర్లు మార్పుచేసి ఆదుకోవాలి.

**- బోరు వెంకటయ్య, పగిడియాల్**



రికార్డుల్లో తప్పుగా నమోదైన తండ్రిపేరును సరిదిద్దాలని కోరుతూ తాసిల్దార్‌కు శిరోమణి సమర్పించిన దరఖాస్తు

### తండ్రి పేరు తప్పుపడింది

మా తండ్రి మేత్రి కేశప్ప పేరిట సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 12 లో 30 గుంటల అసైన్డ్‌భూమి ఉన్నది. మా తండ్రి రెండేండ్ల క్రితం చనిపోయారు. దీంతో పట్టా పాతీ రికార్డుల్లో నా పేరిట బదిలీచేశారు. అయితే, తండ్రి పేరు కాలంలో మేత్రి కేశప్పకు బదులుగా.. మా తాత దావులప్ప పేరు నమోదుచేశారు. దీనిని సరిదిద్దాలని 2018 మే 29న తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించా. కానీ, ఇప్పటివరకు తప్పు సరిదిద్దలేదు. కొత్త పాస్‌పుస్తకం కూడా ఇవ్వలేదు.

**- మేత్రి శిరోమణి, రైతు, వాసర్ గ్రామం, సంగారెడ్డి జిల్లా**

# వివాదంగా మారిన భూసర్వే

సర్వే చేస్తుండగా పురుగులమందు తాగిన మహిళ

సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం పాలెఅన్నారంలో ఘటన

**చిలుకూరు:** వివాదంలో ఉన్న భూమిని రెవెన్యూ అధికారులు సర్వేచేస్తుడటంతో అది మరింత వివాదాస్పదంగా మారింది. సర్వే చేస్తున్నారన్న మనస్తాపంతో ఆ భూమి యజమాని తల్లి ఆత్మహత్యాయత్నంచేశారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం పాలెఅన్నారం గ్రామ రెవెన్యూ పరిధిలో శనివారం జరిగింది. బాధిత రైతు వల్లపుదాసు సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలెఅన్నారం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 73లో హుజూర్‌నగర్‌కు చెందిన వల్లపుదాసు సైదులుకు ఏడెకరాల భూమి ఉన్నది. ఇందులో తనకు, తన బంధువులకు కూడా భూమి ఉన్నదని నేరేడుచర్ల మండలానికి చెందిన బెల్లంకొండ శేఖర్ అనే వ్యక్తి కొన్ని పత్రాలు చూపిస్తున్నారని, ఆ భూమి తమదేనని కొందరు గుర్తుతెలియని వ్యక్తులతో తన తల్లిదండ్రులైన నారాయణమ్మ, భిక్షంను బెదిరిస్తున్నారని బాధితుడు సైదులు తెలిపారు. బెల్లంకొండ శేఖర్ తన వద్ద ఉన్న కాగితాలతో రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి సర్వేకు తీసుకొచ్చారని ఆరోపించారు. శనివారం సర్వే చేయడానికి రెవెన్యూ అధికారులు రాగా, తమ భూమి పోతుందేమోననే భయంతో తీవ్ర మనోవేదనకు గురై తన తల్లి నారాయణమ్మ పురుగుల మందు తాగిందని, చికిత్స నిమిత్తం వెంటనే హుజూర్‌నగర్ దవాఖానకు తరలించామని చెప్పారు. బెల్లంకొండ శేఖర్ తమను బెదిరిస్తున్నారని, తమకు న్యాయంచేయాలని బాధితుడు సైదులు కోరారు. ఈ విషయమై చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదు కూడా చేసుకున్నట్టు తెలిసింది.



హుజూర్‌నగర్ దవాఖానలో చికిత్స పొందుతున్న నారాయణమ్మ




రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విద్యుత్ దీపాల అలంకరణలో ధగధగలాడుతున్న హైదరాబాద్ పబ్లిక్‌గార్డెన్స్‌లోని ఫౌంటెయిన్..





విద్యుత్ దీపాల వెలుగులో ఆకట్టుకుంటున్న ట్యాంక్‌బండ్‌లోని బుద్ధవిగ్రహం







తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విద్యుత్ దీపాల అలంకరణలో మెరిసిపోతున్న అసెంబ్లీ, సెక్రటేరియట్



ఆస్ట్రేలియాలోని ఎర్మింగ్టన్ కమ్యూనిటీ హాలులో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా వ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ఎన్నారైలు

# ప్రపంచవ్యాప్తంగా ఆవిర్భావ వేడుకలు

టీఆర్‌ఎస్ ఎన్నారై కోఆర్డినేటర్ మహేశ్ బిగాల



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్టు టీఆర్‌ఎస్ ఎన్నారై కోఆర్డినేటర్ మహేశ్ బిగాల తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా టీఆర్‌ఎస్‌కు 40 దేశాల్లో ఎన్నారైశాఖలు ఉన్నాయని, వాటి ఆధ్వర్యంలో ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. తూర్పున న్యూజిలాండ్, ఆస్ట్రేలియా నుంచి మొదలుకుని పశ్చిమంలో అమెరికా, కెనడా వరకు.. చివరికి చీకటి ఖండమైన ఆఫ్రికాలోని పలు దేశాల్లోనూ టీఆర్‌ఎస్ ఎన్నారైశాఖ అధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లుచేసినట్టు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో టీఆర్‌ఎస్ పార్టీకి మెజారిటీ సీట్లు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలకు ఎన్నారైల తరపున ధన్యవాదాలు తెలిపారు.

**ఆస్ట్రేలియాలో ఘనంగా వేడుకలు**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్, కాన్‌బెర్రా, బ్రిస్బేన్, అడిలైడ్ నగరాల్లో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెల్‌బోర్న్‌లో జరిగిన కార్యక్రమంలో ఆస్ట్రేలియా టీఆర్‌ఎస్ శాఖ అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ బంగారు తెలంగాణ సాధనలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. టీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా ఉపాధ్యక్షుడు రాజేశ్‌గిరి రాపోలు, న్యూ సౌత్ వేల్స్ కన్వీనర్ ప్రవీణ్‌రెడ్డి పిన్నమ ఆధ్వర్యంలో సిడ్నీ నగరంలో ఆస్ట్రేలియా లిబరల్ పార్టీ నేత లివింగ్టన్ చెట్టిపల్లి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పరశురాం మోతుకుల, మాధవ్ కటికనేని, సాగర్‌రెడ్డి, జశ్వంత్ కొడరపు, సంగీత, రవి ధూపాటి, లక్ష్మీ నారాయణాచార్యులు, రవి సూరిశెట్టి, ప్రకాశ్ హనుమంత్, భాగ్య చెట్టిపల్లి, మధురావు, రవీందర్ చింతామణి తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన కరువు భత్యం

మొదటిపేజీ తరువాయి...

ఆయా ఉద్యోగుల సాధారణ భవిష్యనిధి (జీపీఎఫ్) ఖాతాలో జమచేయనున్నట్టు ప్రభుత్వం పేర్కొన్నది. ఈ ఏడాది సెప్టెంబర్‌లోగానే ఈ జమ పూర్తవుతుందని స్పష్టంచేసింది. 1.9.2004, ఆ తర్వాత నియామకమైన ప్రభుత్వ ఉద్యోగులు కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానం (సీపీఎస్) పరిధిలో వస్తున్నందున.. వారికి సంబంధించి 2018 జూలై నుంచి 2019 మే వరకు పెరిగిన డీఏ మొత్తంలో పదిశాతాన్ని ఆయా ఉద్యోగుల పింఛన్ ఖాతా (ప్రాన్)లో జమచేయనున్నట్టు పేర్కొన్నది. మిగిలిన 90 శాతం మొత్తాన్ని జూన్ నెల వేతనంలో జమచేయనున్నారు. అంటే జూలై నెలలో నగదు రూపంలో డీఏ పెంపును అందుకోనున్నారు. పార్ట్‌టైం అసిస్టెంట్లు, గ్రామ రెవెన్యూ అసిస్టెంట్లకు గత జూలై నుంచి నెలకు వంద రూపాయల చొప్పున పెంపును వర్తింపజేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది. ఈ ఏడాది సెప్టెంబర్ వరకు పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు మాత్రం గతేడాది జూలై నుంచి 2019 మే వరకు పెరిగిన డీఏ మొత్తాన్ని నగదు రూపంలోనే అందించనున్నారు. డీఏ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంపై ఉద్యోగసంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

### సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక విడుత కరువు భత్యాన్ని మంజూరుచేసిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరువు భత్యం రావడం చాలా సంతోషం. రానున్న రోజుల్లో ఉద్యోగుల సమస్యలకు ఒక్కొక్కటిగా పరిష్కారం లభిస్తుందనే విశ్వాసం ఉన్నది.

**- కారం రవీందర్‌రెడ్డి, టీఎన్జీవో అధ్యక్షుడు**

### ప్రభుత్వానికి అండగా ఉద్యోగులు

తెలంగాణ ఉద్యమంలో అండగా నిలిచిన ఉద్యోగులతో తెలంగాణ ప్రభుత్వం స్నేహపూర్వక బంధాన్ని కొనసాగిస్తున్నది. కొన్నినెలలుగా రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఉద్యోగులకు సంబంధించి చిన్నచిన్న అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. సీఎం కేసీఆర్ వాటి పరిష్కారంపై దృష్టిసారిస్తారని నమ్మకమున్నది.

**- మామిళ్ల రాజేందర్, టీఎన్జీవో ప్రధానకార్యదర్శి**

### ఉద్యోగుల సంక్షేమంలో తెలంగాణ నంబర్‌వన్

ఉద్యోగుల సంక్షేమంలో తెలంగాణ మొదటినుంచీ నంబర్‌వన్‌గా నిలుస్తున్నది. డీఏ పెంపుతో అది మరోసారి రుజువయింది. ప్రజాసంక్షేమానికి పలు నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం కేసీఆర్ డీఏ పెంచడమే కాకుండా టాస్ (తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్) ఏర్పాటుదిశగా అడుగులు వేస్తున్నారు. ఈ పరిణామాలు రాష్ట్రంలో ప్రజలు, ఉద్యోగుల సంక్షేమానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

**- హనుమంతునాయక్, గ్రూప్-1 అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి**

### డీఏ పెంపు హర్షణీయం

కొన్ని రోజులుగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదురుచూస్తున్న డీఏను ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయం. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సీఎం కేసీఆర్‌కు సరైన విజన్ ఉన్నది. ఉద్యోగుల సమస్యలను సీఎం కేసీఆర్ ఒక్కొక్కటిగా పరిష్కారిస్తారనే సంపూర్ణ విశ్వాసం ఉన్నది.

**- పరిటాల సుబ్బా రావు, ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకుడు**

# పోలీసులకు ప్రతిభా పురస్కారాలు

ముగ్గురికి ముఖ్యమంత్రి సర్వోన్నత పోలీసు పతకం

రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా ప్రదానం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు తెలంగాణ ప్రభుత్వం పురస్కారాలు ప్రకటించింది. ముఖ్యమంత్రి సర్వోన్నత పోలీసు పతకంతోపాటు శౌర్య, మహోన్నతసేవ, ఉత్తమసేవ, కఠినసేవ, సేవాపతకాలను అందివ్వనున్నారు. తెలంగాణ ఆవిర్భావదినం నాడు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా పలువురు పోలీసు అధికారులు అవార్డులు అందుకోనున్నారు. ఈ మేరకు అవార్డు గ్రహీతల జాబితా ప్రకటిస్తూ తెలంగాణ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. అవినీతి నిరోధక శాఖ అదనపు ఎస్పీ ఎం రమణకుమార్, సైబరాబాద్ ఇన్‌స్పెక్టర్ ఎం గంగాధర్, రాచకొండ ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ ఎం శ్రీధర్‌రెడ్డికి ముఖ్యమంత్రి సర్వోన్నత పోలీసు పతకం దక్కింది. మరో 13మందికి శౌర్యపతకాలు దక్కాయి. మహోన్నత సేవాపతకాలు ముగ్గురికి, ఉత్తమ సేవాపతకాలు 43 మందికి, కఠినసేవాపతకాలు 19 మందికి, సేవాపతకాలు 79 మందికి అందజేయనున్నారు.

# ఐటీ ఎగుమతులు డబుల్

ఉపాధి కల్పనలో 68 శాతం వృద్ధి

2018-19 ఆర్థికసంవత్సరంలో ఎగుమతుల విలువ రూ.1,09,219 కోట్లు

16.89% వృద్ధి రేటు సాధించిన తెలంగాణ

నివేదిక విడుదలచేసిన రాష్ట్ర ఐటీశాఖ



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) రంగం అభివృద్ధిపథాన దూసుకెళ్తున్నది. ఎగుమతులు, ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి సాధించింది. ఐదేండ్లకాలంలో ఐటీ ఎగుమతులు రెట్టింపు కాగా, ఉద్యోగాల కల్పనలో 68 శాతం వృద్ధి నమోదుచేసుకున్నది. వరుసగా ఐదో ఏడాది రాష్ట్ర ప్రభుత్వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐటీశాఖ తన వార్షిక నివేదికను శనివారం విడుదలచేసింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో ఐటీ ఎగుమతుల విలువ రూ.1,09,219 కోట్లకు చేరుకుంది. దేశ సగటు దాదాపు 8-10% ఉండగా, 16.89% వృద్ధి రేటు సాధించి తెలంగాణ తన ముద్ర చాటుకున్నది. ఆనాటి ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ఐదేండ్లలో ఐటీ ఎగుమతులను రెట్టింపు చేయాలనే లక్ష్యాన్ని విధించారని, ఆ లక్ష్యాన్ని ఆచరణరూపంలో సాధించి చూపించామని ఐటీశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్ చెప్పారు. ఐదేండ్ల కాలంలో రాష్ట్రానికి వచ్చిన అనేక కంపెనీలు మరింతగా విస్తరిస్తున్నాయని, త్వరలో ఉద్యోగుల సంఖ్య పదిలక్షలకు చేరుకోనుందని పేర్కొన్నారు. ఐదేండ్లలో ఐటీశాఖ ద్వారా ఏర్పాటైన టీహబ్, టాస్క్, టీ ఫైబర్, స్టేట్ ఇన్నోవేషన్ సెల్ మెరుగైన పనితీరును కనబరిచాయని తెలిపారు. పౌరసేవల్లో టెక్నాలజీ వాడకంలో మీసేవ ఎంతో కృషిచేసిందని కొనియాడారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్ట్రక్చర్‌ను మార్చేందుకు తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్‌ను ఏర్పాటుచేయనున్నట్టు ఆయన వివరించారు.

**ఐటీశాఖ అన్ని విభాగాల సమిష్టి కృషి**


ఐటీశాఖ పలు విశిష్ట కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నది. ఎలక్ట్రానిక్ ఆధారిత సేవల్లో భాగంగా 2.0ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం మరింత ఉత్తమమైన సేవలను అందించింది. డబ్బులు విత్‌డ్రా చేసుకునేందుకు ఆధార్ ఆధారిత మీ సేవలను ప్రవేశపెట్టింది. వీటన్నింటి ఫలితంగా, ప్రతి వెయ్యిమంది వినియోగదారుల ఆన్‌లైన్ లావాదేవీల్లో మిగతా రాష్ట్రాల కంటే తెలంగాణ అగ్రస్థానంలో ఉన్నది. రియల్‌టైం డిజిటల్ ఆథెంటికేషన్ ఆఫ్ ఐడెంటిటీ ద్వారా పెన్షన్ లైఫ్ సర్టిఫికేషన్ థ్రూ సెల్ఫీ (పీఎల్‌సీఎస్)ను ప్రవేశపెట్టింది. నాస్కాం సహాయంతో టెక్నాలజీ ఎంపవరింగ్ గర్ల్స్ కార్యక్రమం ద్వారా, డిజిటల్ లిటరసీ, డిజిటల్ ఫైనాన్షియల్ లిటరసీ స్కిల్స్ పెంపొందిస్తున్నారు. టీ వర్క్స్ ద్వారా ప్రతిష్ఠాత్మక ప్రొటోటైప్‌ను 78,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ శాటిలైట్ నెట్‌వర్క్ టీశాట్ ద్వారా 4,612 ఎపిసోడ్లను టెలికాస్ట్ చేశారు. యూట్యూబ్‌లో మూడు లక్షల చందాదారులు ఉన్న టీశాట్ 2.39 కోట్ల వ్యూస్ సాధించింది. డిజిటల్ మీడియా విభాగం ద్వారా ప్రభుత్వ విభాగాల్లో కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వెబ్‌సైట్ల నిర్వహణ, ఫేక్ న్యూస్‌పై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ద్వారా స్టార్టప్ ఇండియా తెలంగాణ యాత్రను 12 జిల్లాలో నిర్వహించి 624 ఆలోచనలకు ఆవిష్కరణల రూపం ఇచ్చారు. టీవ్యాలెట్ ద్వారా వివిధశాఖలను అనుసంధానం చేశారు. టీహబ్ ద్వారా పెద్దఎత్తున ఆవిష్కరణలతోపాటు అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. టాస్క్ ద్వారా 3 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి దిగ్గజ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించారు. వీహబ్ ద్వారా 26 మంది ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు శిక్షణ అందించారు. యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బిజ్ ఎరీనా కార్యక్రమం నిర్వహించారు.

**ఐటీ, ఐటీ అనుబంధ రంగాల ఎగుమతులు**

| | |
|---|---|
| 2013-14 | రూ. 52,258 కోట్లు |
| 2014-15 | రూ. 66,276 కోట్లు |
| 2015-16 | రూ.75,070 కోట్లు |
| 2016-17 | రూ.85,470 కోట్లు |
| 2017-18 | రూ.93,442 కోట్లు |
| 2018-19 | రూ.1,09,219 కోట్లు |
| సంవత్సరం | ఉద్యోగుల సంఖ్య |
| 2013-14 | 3,23,396 |
| 2014-15 | 3,71,774 |
| 2015-16 | 4,07,385 |
| 2016-17 | 4,31,891 |
| 2017-18 | 4,75,308 |
| 2018-19 | 5,43,033 |

# రేషన్‌షాపుల్లో డిజిటల్ లావాదేవీలు

- త్వరలో టీ-వ్యాలెట్‌తో ఈ పాస్ అనుసంధానం: జయేశ్‌రంజన్



టీ-వ్యాలెట్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జయేశ్‌రంజన్, వెంకటేశ్వర్‌రావు, అకున్‌సబర్వాల్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల్లో నెలకొల్పిన ఈ-పాస్ యంత్రాలను టీ వ్యాలెట్‌తో అనుసంధానం చేస్తున్నట్టు ఐటీశాఖ కార్యదర్శి జయేశ్‌రంజన్ వెల్లడించారు. ఆగస్టునాటికి అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా లబ్ధిదారులు నేరుగా డిజిటల్ రూపంలో చెల్లింపులు జరుపవచ్చన్నారు.శనివారం సచివాలయంలో మీ సేవ కమిషనర్ వెంకటేశ్వర్‌రావు, పౌరసరఫరాలశాఖ కమిషనర్ అకున్‌సబర్వాల్‌తో కలిసి జయేశ్‌రంజన్ టీ-వ్యాలెట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయేశ్‌రంజన్ మాట్లాడుతూ.. పెద్దనోట్ల రద్దు అనంతరం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అధిగమించేందుకు సీఎం కేసీఆర్ సూచనతో తెలంగాణ ప్రభుత్వం టీ-వ్యాలెట్‌ను రూపొందించినట్టు తెలిపారు. ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి వ్యాలెట్ అందుబాటులో లేదని చెప్పారు. ఇప్పటికి రూ.రెండు వేల కోట్ల లావాదేవీలు జరిగాయని, వ్యాలెట్‌ను 5.50 లక్షల మంది వినియోగిస్తున్నారని తెలిపారు. మీ సేవా కమిషనర్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. త్వరలోనే అన్ని జిల్లాలకు ఈ సేవలను విస్తరించనున్నట్టు చెప్పారు. గ్రామీణ ప్రజలు కూడా డిజిటల్ లావాదేవీలు నిర్వహించేందుకు దోహదం చేస్తుందన్నారు. పౌరసరఫరాలశాఖ కమిషనర్ అకున్‌సబర్వాల్ మాట్లాడుతూ.. టీ-వ్యాలెట్‌ను ఈ పాస్ యంత్రాలతో అనుసంధానం చేయడం వల్ల రేషన్ చెల్లింపులు సులువవుతాయన్నారు.

## అనామిక

# మార్కుల్లో తేడా లేదు

- రీవెరిఫికేషన్‌లో ఫలితాల్లో పెరిగిన ఒక్కమార్కు
- 20 నుంచి 21కి పెరిగిన అనామిక మార్కులు
- క్లరికల్ తప్పిదం వల్ల 21 మార్కులకు 48గా ముద్రితం
- తనిఖీచేసి ఫలితాన్ని ప్రకటించిన ఇంటర్‌బోర్డు సెక్రటరీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఇంటర్‌లో ఫెయిలైన కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన ఆరుట్ల అనామికకు వచ్చిన మార్కుల్లో పెద్ద తేడాలేదని ఇంటర్ బోర్డు సెక్రటరీ ఏ అశోక్ తెలిపారు. రీవెరిఫికేషన్ ఫలితాల్లో ఆమెకు తెలుగు సబ్జెక్టులో ఒక్కమార్కు మాత్రమే పెరిగిందని, 20 నుంచి 21 మార్కులు అయ్యాయని పేర్కొంటూ.. 24 పేజీల జవాబు పత్రాల బుక్‌లెట్‌ను శనివారం విడుదలచేశారు. రీవెరిఫికేషన్‌లో ఎగ్జామినర్‌చేసిన క్లరికల్ తప్పిదం వల్ల 21 మార్కులకు బదులుగా 48 మార్కులు వచ్చిన ట్టు చూపడంతో అనామిక పాసైనట్టుగా ఫలితాల్లో వెల్లడైంది. ఇంటర్ బోర్డు త ప్పిదంవల్లే అనామిక ఆత్మహత్యకు పా ల్పడిందని శనివారం అనామిక అన్న య్య ఉదయ్ ఆరోపించిన నేపథ్యంలో.. బోర్డు అధికారులు అనామిక 24 పేజీల జవాబు పత్రాన్ని మళ్లీ రీవెరిఫికేషన్ చేయగా.. 21 మార్కులు వచ్చినట్టుగా గుర్తించారు. బోర్డు తప్పిదం వల్ల అనామిక ఆత్మహత్యకు గురైందంటూ వచ్చిన ఆరోపణలు సత్యదూరమని అశోక్ స్ప ష్టంచేశారు. క్లరికల్ తప్పిదానికి పాల్పడినవారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ నెల 27న విడుదలచేసిన రీవెరిఫికేషన్ ఫలితాల్లో 1,137 మంది ఉత్తీర్ణత సాధించారని, ఆ జాబితాలో అనామిక హాల్‌టికెట్ నంబర్‌లేదని చెప్పారు. శనివారం అనామిక ఫలితం రావడంతో అసలు విషయం తేలిందని తెలిపారు.

# ఐదేండ్ల ఆత్మీయ బంధం

అంకుశం



పరాంకుశం వేణుగోపాలస్వామి



మే ముప్పయవ తేదీ.... స్థలం: విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియం. సందర్భం: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ప్రమాణస్వీకారం..

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడింది కొంచెం సేపే! పట్టుమని పది వాక్యాలు మాట్లాడి ఉంటారాయన. కానీ ఆ స్వల్ప ప్రసంగానికి సభాస్థలి నిండా హర్షధ్వానాలు! ఆయన లేచి నిలబడితే కేరింతలు.. మాటమాటకూ హర్షామోదాల హోరు!

కేసీఆర్ మీద ఆంధ్ర ప్రజలు ఆదరాభిమానాలు చూపడం ఇది మొదటిసారి కాదు. ఆయన సొంత కార్యక్రమంలో భాగంగా వైజాగ్ పోతే స్వాగత సత్కారాలు. దైవ దర్శనానికి తిరుపతికి పోతే అక్కడా ఆత్మీయ ఆహ్వానం. ఆయన ఎక్కడ పర్యటిస్తే అక్కడ స్వాగతం తెలుపుతూ కటౌట్లు కనిపిస్తయి. రాజధాని అమరావతి నగర శంకుస్థాపన సందర్భంగా, వేదికపై ప్రధాని మోదీ, నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నప్పుడే- కేసీఆర్ ప్రసంగించడానికి లేచి నిలబడగానే ప్రజలు కేసీ ఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు.

2014 జూన్ రెండవ తేదీన తెలంగాణ అవతరించి నేటికి ఐదేండ్లు నిండాయి. ఈ ఐదేండ్లలో రెండు రాష్ర్టాల 'ప్రజల మధ్య' నెలకొన్న సంఘీభావానికి ఇంతకన్నా నిదర్శనం ఇంకేమి కావాలె?

తెలంగాణ ఏర్పడకముందే కేసీఆర్ పట్ల ఆంధ్రా ప్రజలు ఎంతో అభిమానం ప్రదర్శించారు. ప్రత్యేకించి గుంటూరు మహిళలు తమ ప్రాంతానికి రాజధాని రావాలని కోరుకుంటున్నామని, కేసీఆర్ ఉద్యమానికి మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ ప్రజలు దృఢంగా ఉన్నారని, రాష్ట్ర విభజన తప్పదని ఆంధ్ర ప్రజలు 'చిదంబరం ప్రకటన' నాటికే ఒక నిశ్చయానికి వచ్చారు. కానీ ఏపీలోని ఒక ఆధిపత్యవర్గం, ఎల్లో మీడియా పనిగట్టుకొని గొడవలు సృష్టించాయి. తెలంగాణ ఏర్పాటును వాయిదా వేయించి, ప్రజలలో పథకం ప్రకారం ఒక కృత్రిమ ఉద్యమాన్ని నడిపాయి. తెలంగాణకు అనుకూలంగా మాట్లాడేవారి నోరు మూయించాయి. ఒక ఉత్తరాంధ్ర నాయకుడి ఇంటిపై, వ్యాపార సంస్థలపై దాడులు చేయడం ద్వారా భయభ్రాంతులను చేశాయి. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు పట్ల వ్యతిరేకత ఆంధ్ర ప్రజలలో లేదని స్పష్టం కావడానికి ఎంతో కాలం పట్టలేదు.

తెలంగాణ ఏర్పాటును ఆంధ్ర ప్రజలు వ్యతిరేకిస్తున్నారంటూ చెప్పుకొచ్చిన చంద్రబాబు అండ్ కంపెనీ ఆ తర్వాతి కాలంలో కూడా తమ ప్రచారానికి తగ్గట్టుగానే వ్యవహరించింది. చంద్రబాబు ఏనాడూ తెలంగాణ ఏర్పాటును జీర్ణించుకోలేదు. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలంగాణకు విద్యుత్ సరఫరా చేయాలె. ఇక్కడ తెలంగాణలో కరెంటు లేక పొలాలు ఎండి పోతున్నాయి. చంద్రబాబు ఏ మాత్రం మానవత్వం లేకుండా తమ దగ్గర అదనపు విద్యుత్ ఉత్పత్తి సాగుతున్నప్పటికీ తెలంగాణకు సరఫరా చేయలేదు. ఏదో ఒక సాకు చెప్పి ఉత్పత్తిని తగ్గించుకున్నాడు. కేసీఆర్ చేపట్టే ప్రతి కార్యక్రమానికి తాము పెంచి పోషించే గణాలతో అడ్డంకులు సృష్టించాడు. ఇతర రాష్ట్రంలోని నదిలో హైదరాబాద్ నుంచి వెళ్ళిన విద్యార్థులు పడి మునిగిపోతే తెలంగాణ ప్రభుత్వం వెంటనే అక్కడ గాలింపు చర్యలు చేపట్టింది. చంద్రబాబు కూడా కొద్ది రోజులు తమవారిని పంపి ఇక అయ్యే పనికాదని విరమించుకున్నాడు. అనేక సందర్భాలలో తెలంగాణను కూడా తానే పరిపాలిస్తున్నట్టు నటించబోయి అభాసుపాలయ్యాడు. రాష్ట్ర విభజన చట్టంలోని అంశాల అమలు, నదీ జలాల సమస్య ఇట్లా ఏది తీసుకున్నా చంద్రబాబు గిచ్చి కయ్యం పెట్టుకోవడమే తప్ప కలిసి రాలేదు. తెలంగాణకు మహారాష్ట్రతో, కర్ణాటకతో లేని సమస్య ఆంధ్ర ప్రదేశ్‌తో మాత్రం ఎందుకు ఉంటుంది? తెలంగాణ ప్రభుత్వాన్ని ఉండనీయబోనంటూ నిస్సిగ్గుగా మాట్లాడిన చంద్రబాబు ఆ తరువాత 'ఓటుకు నోటు కేసు'లో దొరికిపోయాడు. పుష్కరాల నిర్వహణ, హుద్‌హుద్ తుఫాను సహాయ కార్యక్రమాలు తదితర విపత్తుల నిర్వహణ మొదలుకొని రాజధాని నిర్మాణం వరకు అన్నింటా ఘోరంగా విఫలమైన చంద్రబాబు ప్రజల దృష్టిని మళ్ళించడానికి తెలంగాణతో, కేంద్రంతో కయ్యానికి దిగాడు. చంద్రబాబు విచిత్ర విన్యాసాలను ఆంధ్ర ప్రజలు ఏనాడూ సమర్థించలేదు.

> ప్రధాని మోదీ పార్లమెంటులో ఒక మంచి మాట అన్నారు. చంద్రబాబు గొడవలతో పొద్దు గడుపుతుంటే, కేసీఆర్ రాష్ట్రాభివృద్ధిపై దృష్టి పెట్టి చక్కగా పాలిస్తున్నారని. నిజమే... ఈ ఐదేండ్లలో కేసీఆర్ పరిపాలనా తీరు దేశానికే ఆదర్శవం తమైన రీతిలో సాగింది. దశాబ్దాల పాటు నిర్లక్ష్యానికి గురైన తెలంగాణను గట్టెక్కించడానికి ఐదేండ్లలోనే అతివేగంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రత్యేకిం చి నీటి పారుదల ప్రాజెక్టులను ఇంత వేగంగా పూర్తి చేయడం అపూర్వం. తెలంగాణ ఏర్పడినప్పుడు విద్యుత్ కొరత తీవ్రంగా ఉండేది. కానీ అతివేగంగా స్పందించి విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేశారు. రహదారుల నిర్మాణంలోనూ రికార్డు నెలకొల్పారు.

ఈ ఐదేండ్లలో రెండు రాష్ర్టాల ప్రజల మధ్య సామరస్యం పెరుగడానికి ప్రధాన కారణంగా చెప్పుకోవలసింది ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనా తీరు. తెలంగాణలో భిన్న మతాలు, భాషలు, సంస్కృతుల వారు ఎంతోకాలంగా సామరస్యంగా ఉంటున్నారు. తెలంగాణ ప్రజలు సామాజిక భిన్నత్వానికి అలవాటు పడి ఉన్నారు. కేసీఆర్ ఈ విషయం ఎన్నోసార్లు స్పష్టం చేశారు. సినిమా రంగం మొదలుకొని అన్ని వ్యాపారాల వాళ్లు కేసీఆర్ ఔన్నత్యాన్ని ప్రశంసిస్తున్నారు. హైదరాబాద్ నగర పాలక ఎన్నికల్లో మజ్లిస్ స్థానాలు మినహాయిస్తే, మిగతా స్థానాలను టీఆర్ఎస్ గెలుచుకోవడాన్ని ఏమని అర్థం చేసుకోవాలె! ఆంధ్ర మూలాలుగల వారిని తెలంగాణ నుంచి వేరు చేసి చూపుతున్న వాళ్ళ నోర్లు మూతపడ్డాయి. కేసీఆర్ తెలుగు మహాసభలను ఘనంగా నిర్వహించిన తీరుకు దేశంలో, విదేశాలలో ఉన్న తెలుగు ప్రజలంతా ముగ్ధులయ్యారు. భాష ఒక్కటైన వేర్వేరు రాష్ర్టాలలో ఉండవచ్చునని, అదేమీ ప్రజల్లో విభజనను సృష్టించదని స్పష్టమైంది. తెలంగాణ ఏర్పాటుపై ఆంధ్రా ఆధిపత్యవర్గం రెండురకాల ప్రచారాలు సాగించింది. ఒకటి- తెలంగాణ రాష్ట్రం మనుగడ సాధించలేదని. రెండు- తెలంగాణ ఏర్పడితే హైదరాబాద్‌లోని ఆంధ్రులకు భద్రత ఉండదని. రెండు రాష్ర్టాల మధ్య గొడవలు ఉంటాయని. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ రెండు ప్రచారాలు అబద్ధమని తన సమర్థవంతమైన పాలన ద్వారా నిరూపించారు.

ప్రధాని మోదీ పార్లమెంటులో ఒక మంచి మాట అన్నారు. చంద్రబాబు గొడవలతో పొద్దు గడుపుతుంటే, కేసీఆర్ రాష్ట్రాభివృద్ధిపై దృష్టి పెట్టి చక్కగా పాలిస్తున్నారని. నిజమే... ఈ ఐదేండ్లలో కేసీఆర్ పరిపాలనా తీరు దేశానికే ఆదర్శవంతమైన రీతిలో సాగింది. దశాబ్దాల పాటు నిర్లక్ష్యానికి గురైన తెలంగాణను గట్టెక్కించడానికి ఐదేండ్లలోనే అతివేగంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రత్యేకించి నీటి పారుదల ప్రాజెక్టులను ఇంత వేగంగా పూర్తి చేయడం అపూర్వం. తెలంగాణ ఏర్పడినప్పుడు విద్యుత్ కొరత తీవ్రంగా ఉండేది. కానీ అతివేగంగా స్పందించి విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేశారు. రహదారుల నిర్మాణంలోనూ రికార్డు నెలకొల్పారు. పారిశ్రామిక విధానం దేశానికే ఆదర్శం. విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వ బాధ్యతను గుర్తించారు. ప్రభుత్వ దవాఖానలను పటిష్టం చేసే కార్యక్రమం చేపట్టారు. దేశంలో ఎక్కడా లేనంతగా గురుకుల విద్య సాగుతున్నది. దళితులు, గిరిజనులు, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టారు. ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో సంక్షేమ పథకాలు ఉండవనే అభిప్రాయం బలంగా ఉండేది. కానీ కేసీఆర్ ఇందుకు భిన్నంగా 1970 దశకంలో మాదిరిగా భారీ ఎత్తున సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. దీంతో గ్రామాలలోకి కోట్లాది రూపాయల నిధులు ప్రవహించి గ్రామీణుల జీవితాన్ని మార్చివేశాయి. ఖైదీలు లేకపోవడం వల్ల జైళ్ళు ఖాళీ కావడమనేది ఎక్కడో స్కాండినేవియన్ దేశాలలో విన్నాం. కానీ ఇవాళ తెలంగాణలో ఖైదీలు లేక జైళ్ళు ఖాళీ కావుతున్నాయి. కారాగారాలు శిక్షా కేంద్రాలుగా కాకుండా సంస్కరణాలయాలుగా, అనాథలు భిక్షమెత్తుకునే అవసరం రాకుండా ఆశ్రమాలుగా మారాయి.

కేసీఆర్ వ్యవసాయ విధానం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇంత కాలం రైతుల ఆత్మహత్యలను రాజకీయ లబ్ధికి ఉపయోగించుకోవడం తప్ప వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి బయట పడేయాలని ఆలోచించిన నాయకులు లేరు. కానీ కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని వేధిస్తున్న మౌలిక సమస్యలకు పరిష్కారాలు చూపించారు. విత్తనాలు మొదలుకొని మార్కెటింగ్ వరకు అన్ని దశల్లోనూ శాస్త్రీయమైన, ఆధునిక విధానాలకు రూపకల్పన చేశారు. రైతు సమితుల నిర్మాణం ద్వారా మొత్తం వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు లోనవుతున్నది. ఇవాళ ప్రధాని మోదీ రైతుకు 'ఏడాదికి ఆరువేల రూపాయలు ఇచ్చే 'పీఎం కిసాన్ యోజన' ప్రవేశ పెట్టడానికి స్ఫూర్తి కేసీఆర్ రైతు బంధు పథకమే.

ఈ ఐదేండ్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు చంద్రబాబు వైఫల్యాలను, కేసీఆర్ సమర్థ పాలనను బేరీజు వేసుకొని చూసుకున్నారు. అందుకే చంద్రబాబును ఒదిలించుకున్నారు. పక్కరాష్ట్రమైనా సరే, కేసీఆర్ మీద ప్రేమాభిమానాలు చూపుతున్నారు. వైఎస్ జగన్ ప్రమాణస్వీకారం చేసిన మే 30 వ తేదీన వారికి కొత్త రాష్ట్రమేర్పడినంత సంబురంగా ఉన్నది. ఇరువురు ముఖ్యమంత్రులున్న సభావేదిక రెండు రాష్ర్టాల ప్రజల ఐదేండ్ల ఆత్మీయతకు ప్రతీకగా నిలిచింది.

pvegos@gmail.com

# సంబురంగా సాగు

వ్యవసాయం



పార్థసారథి, ఐఏఎస్

ఈ వానకాలం సాగు మరింత ఉత్సాహంగా సాగనున్నది. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు పడుతాయన్న భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అలాగే ఈ వానకాలంలో ప్రతి ఎకరానికి రూ.5000 పెట్టుబడి సహాయం అందనున్నది. దురదృష్టవశాత్తు రైతు అకాల మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు రైతుబీమా పథకం ఉన్నది. దీనికితోడు అదనపు ఆయకట్టు అందుబాటులోకి రానున్నది.

తరాలుగా తెలంగాణ వ్యవసాయం వర్షాధారంగా ఉండేది. రాష్ట్రంలో ప్రధాన పంట కాలం వానకాలమే. అయితే ఈ కాలంలో సాగుచేసిన పంటల్లో ఉత్పాదకత తక్కువ. అందుకు కారణం సాగు మొత్తం వర్షం రాకపై ఆధారపడి ఉండేది. వాణిజ్య పంటలైన పత్తి హైబ్రిడ్ రకాల సాగు, మిరప హైబ్రిడ్ సాగు ప్రధానంగా ఎర్రనేలల్లో ఉండేది. దీంతో పెట్టుబడులు కూడా రాని కాలాలు అనేకం. ఇక చిన్న, సన్నకారు రైతుల వ్యవసాయం కావడంతో పెట్టుబడులు నష్టపోయిన ప్రతిసారి అప్పులపాలై కుటుంబాలు వీధినపడేవి. చేసిన అప్పులు తీర్చేందుకు ఆస్తులు అమ్ముకున్న ఉదంతాలున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఉద్యమ పంథాలో రైతాంగ అభివృద్ధే ప్రధానంగా అమలు జరిగిన వ్యవసాయరంగ సంస్కరణల ఫలితంగా నేటికి సాగు ఒక కొలిక్కి వచ్చింది. రైతు ధైర్యంగా నాగలి పట్టే ఆసక్తి పెరిగింది. అందుకు దోహదం చేసిన విధానాల్లో ముఖ్యమైనది రైతుబంధు పథకం. పంట సాగుకు సమాయత్తమయ్యే ముందు ప్రభుత్వం ఇస్తున్న పెట్టుబడి సొమ్ము రైతులకు కొండంత ధైర్యాన్ని ఇస్తున్నది. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసుకొని, భూములు దున్ని వాన రాకే మిగిలింది అన్నట్టు చూస్తున్నాడు రైతు. ఈ ఏడాది నుంచి ఎకరానికి గతంలో ఇచ్చే నాలుగు వేలకు అదనంగా మరో వెయ్యి కలిపి రూ.ఐదు వేలు అందించనున్నారు. దీంతో రైతు పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారస్థులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా పోయింది. అలాగే రైతు బీమా పథకం రైతు కుటుంబాలకు పెన్నిధిగా ఉన్నది. ఆరుగాలం కష్టించే రైతన్న దురదృష్టవశాత్తు చనిపోతే కారణాలతో సంబంధం లేకుండా కేవలం పదిరోజుల్లో నేరుగా ఆ రైతు కుటుంబం నామిని ఖాతాతో రూ.5 లక్షలు జమ చేస్తున్నారు. ఇది దేశంలోనే మొట్టమొదటి రైతుపక్షపాత విధానం. దీనికి ప్రీమియాన్ని కూడా రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్నది. పద్దెనిమిది ఏండ్లు నిండిన ప్రతి రైతు, కొత్తగా పొలం తీసుకున్న ప్రతి రైతుకు ఈ పథకం వర్తిస్తుంది. రైతు సంక్షేమ పథకం ఇది.

రాష్ట్రంలో వానకాలంలోనే 75 శాతం పంటల సాగు జరుగుతుంది. ఈ కాలంలో విత్తనాలకున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని నకిలీ విత్తనాలు రాజ్యమేలాయి. నకిలీ విత్తన వ్యాపారస్తులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తారు. వీటిపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయశాఖ, పోలీసు అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఉక్కుపాదం మోపుతున్నారు. గతంలో నకిలీ హైబ్రిడ్ మిరప విత్తనాల సందర్భంలో దాదాపు 93 మందిపై కేసులు నమోదు, కొంతమందిపై పీడీ చట్టాలు కూడా ప్రయోగించింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం విత్తన నాణ్యతను, విత్తనాలను అందుబాటులో ఉంచింది. ముఖ్యంగా కలుపు మందును తట్టుకునే బోల్‌గార్డ్-3 హెర్బిసైడ్ టోలరెంట్ పత్తి విత్తనాలకు దేశంలో అనుమతి ఇప్పటివరకు లేదు. అయితే దళారులు గుజరాత్ రాష్ట్రం నుంచి యథేచ్ఛగా తీసుకువచ్చి రాష్ట్రంలో విక్రయిస్తున్నారు. ఈ విషయంలోనూ అధికారులు ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించకుండా దాడులు నిర్వహిస్తూ వాటి ఆచూకీ లేకుండా చేస్తున్నారు.

రాష్ట్రంలో రైతులకు కావాల్సిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు తగినంతగా అందుబాటులో ఉన్నాయి. జిల్లా ప్రధాన కార్యాలయాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు చేరాయి. మండలాలు, గ్రామస్థాయిలలో వ్యవసాయ విస్తరణాధికారులు రైతులకు మేలైన వ్యవసాయ విధానాలు, రైతుబంధు, రైతు బీమా పథకాలపై ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉండి, సేవలందిస్తున్నారు. ఇవన్నీ ప్రభుత్వం రైతుల బాగు కోసం చేపడుతున్నవి. అదే సమయంలో రైతు తన వంతుగా కొన్ని అంశాలను బాధ్యతలుగా తీసుకోవాలి. ముఖ్యంగా కలుపు మందులను తట్టుకునే హైబ్రిడ్ పత్తి రకాలను ఎట్టి పరిస్థితుల్లో సాగు చేయరాదు. సాగును సమూలంగా నాశనం చేసే వినాశకారి ఈ రకం పత్తి. సాధారణంగా పత్తిలో కలుపు నివారణకు ఒకటి, రెండు లీటర్ల గ్లైఫోసేట్ వాడితే, హెచ్.టి పత్తిలో 4,5 రెట్లు ఎక్కువగా వాడాల్సి వస్తుంది. రాష్ట్రంలో 45 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతున్నది. ఈ లెక్కన హెచ్.టి పత్తి వాడితే 1.8 నుంచి 2.25 కోట్ల లీటర్ల గ్లైఫోసెట్ వాడాలి దీంతో ఒకటి, రెండేండ్లలో భూములన్నీ గ్లైఫోసేట్‌లతో నాశనమవుతాయి. క్యాన్సర్ కారకమని ఇప్పటికే శాస్త్రీయ వాస్తవాలు తెలుపుతున్నాయి. కాబట్టి రైతులు ఎట్టి పరిస్థితుల్లో హెచ్.టి. పత్తి జోలికి వెళ్లవద్దు. భవిష్యత్తులో వ్యవసాయాన్ని తాకట్టు పెట్టుకోవద్దు.

> రైతులు పంట రకాన్ని ఎన్నుకునే ముందు కచ్చితంగా తమ ప్రాంతంలో సమస్యాత్మకంగా ఉన్న చీడపీడలను తట్టుకునే రకాలనే ఎంచుకోవాలి. డీలర్ల విపరీత ప్రచారానికి ఆకర్షితులై వాళ్లు అంటగట్టే రకాలను తీసుకోవద్దు. నిపుణుల సిఫార్సులను కచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలి. విత్తనాలు కొన్న రశీదును పంట పూర్తయ్యేవరకు భద్రపరుచుకోవాలి. ఒకవేళ పంట కల్తీ అని తెలిస్తే నష్టపరిహారానికి ఆ రశీదే ప్రధానం.

స్థానికంగా సంభవించే సహజ ప్రకృతి వైపరీత్యాలకు పంట నష్టపోయినప్పుడు, గ్రామం యూనిట్‌గా కాకుండా రైతు యూనిట్‌గా పంట బీమా చెల్లించాలని రాష్ట్రం ఇప్పటికే కేంద్రానికి ఆమోదానికిగాను ప్రతిపాదనలు పంపింది.

రైతులు పంట రకాన్ని ఎన్నుకునే ముందు కచ్చితంగా తమ ప్రాంతంలో సమస్యాత్మకంగా ఉన్న చీడపీడలను తట్టుకునే రకాలనే ఎంచుకోవాలి. డీలర్ల విపరీత ప్రచారానికి ఆకర్షితులై వాళ్లు అంటగట్టే రకాలను తీసుకోవద్దు. నిపుణుల సిఫార్సులను కచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలి. విత్తనాలు కొన్న రశీదును పంట పూర్తయ్యేవరకు భద్రపరుచుకోవాలి. ఒకవేళ పంట కల్తీ అని తెలిస్తే నష్టపరిహారానికి ఆ రశీదే ప్రధానం. విత్తనం వేసే ముందు కచ్చితంగా మొలక శాతం పరీక్ష చేపట్టాలి. కనీస మొలక శాతం ఉన్నదని నిర్ధారించుకున్న తర్వాతే పొలంలో విత్తనాలు వేయాలి. పత్తి స్థానంలో వీలుంటే ప్రస్తుతం మార్కెట్‌లో మంచి డిమాండు ఉన్న చిరుధాన్యాలు, అపరాలు సాగు చేసుకోవడం మేలు. శరవేగంగా పూర్తవుతున్న సాగునీటి ప్రాజెక్టులతో త్వరలోనే సాగునీరు అందనున్నది. వర్షాలు, సాగునీటికి మద్దతుగా ప్రభుత్వ పథకాలున్నాయి. రైతు కూడా సమగ్ర ప్రణాళికలతో ముందుకెళ్తే బంగారు పంటలు పండుతాయి. ముఖ్యమంత్రి కలలుగంటున్న 'ఆకుపచ్చ తెలంగాణ' ఆవిష్కృతమవుతుంది.

**(వ్యాసకర్త: రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ ప్రధాన కార్యదర్శి)**




గత ప్రభుత్వంలో మొదటి దఫా క్యాబినెట్ దేశ గతిని మార్చే చారిత్రాత్మక నిర్ణయాలను తీసుకున్నది. రైతులు, చిన్న వర్తకులు ఆ నిర్ణయాలతో ఎంతో ప్రతిఫలం పొందారు. ఆ నిర్ణయాలు భారతీయుల ఆత్మగౌరవాన్ని, సాధికారతను పెంచాయి.

**నరేంద్రమోదీ**



కాంగ్రెస్ 52 లోక్‌సభ సభ్యులను మాత్రమే గెలువవచ్చు. కానీ మేం ఐక్యంగా దృఢచిత్తంతో, మొక్కవోని ధైర్యంతో రాజ్యాంగం, రాజ్యాంగ సంస్థల పరిరక్షణకు పార్లమెంట్ వేదికగా పోరాడుతాం. బీజేపీ పార్లమెంట్‌కు అతీతంగా వ్యవహరించలేదు.

**రాహుల్ గాంధీ**



రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వ నిర్ణయాలను మేం స్వాగతిస్తున్నాం. రైతుల లబ్ధిలో సీలింగ్ ఎత్తేసి పీఎం కిసాన్ యోజన పథకాన్ని విస్తరించాలి. అందుకుగాను ప్రస్తుతం ఉన్న ఆరు వేలను పెంచాలి. కౌలుదారులు, భూమిలేని రైతులు, కూలీలకు కూడా వర్తింపజేయాలి.

**యోగేంద్రయాదవ్**



అమెరికా ప్రజాస్వామ్యంపై చేస్తున్న విదేశీ శక్తుల దాడులను ఖండించటంతోనే అధ్యక్షుడు ట్రంప్ సరిపుచ్చరాదు. మన దేశ ఓట్ల విధానాన్ని సంరక్షించటంలో, భవిష్యత్ దాడులను నిలువరించటంలో ఆయన విఫలమయ్యారు. దేశాధ్యక్షుడిగా చేసిన ప్రమాణానికి అనునిత్యం ద్రోహం చేస్తున్నారు.

**హిల్లరీ క్లింటన్**

# సాకారమవుతున్న సంకల్పం

విశ్లేషణ



జూలూరు గౌరీశంకర్

ఇది సింహావలోకన సమయం. సంకల్పాలు సాకారమవుతున్న కాలం. సాధించవలసిన లక్ష్యా లను నిర్దేశించుకొని ముందుకుసాగే సందర్భం. ఈ ఐదేండ్లలో తెలంగాణ ప్రభుత్వం చెప్పుకున్న సంకల్పాలు చాలావరకు నెరవేర్చింది. తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భాగమైన నీటిపారుదల రంగంలో తెలంగాణ గణనీయమైన ప్రగతి సాధించింది. కోటి ముప్పై రెండు లక్షల ఎకరాలకు స్థిరంగా నీరందించింది. కాళేశ్వరం అనే బృహత్ ప్రాజెక్టు త్వరలో పూర్తికానున్నది. సీతారామ ప్రాజెక్టు లాంటి చిన్న ప్రాజెక్టులు చాలావాటిని పూర్తిచేసింది. మొత్తం గా 36 ప్రాజెక్టులు వాటిలో 21 భారీ, 12 మధ్యతరహా, ఒక వరదకాలువ, రెండు ఆధునీకరణ పనులు చేపట్టి వాటిలో 12 ప్రాజెక్టులు పూర్తిచేసింది. ఒక ప్రభుత్వం తన ఐదేండ్ల పాలనాకాలంలో 12 ప్రాజెక్టులు అందులో ఐదు భారీ ప్రాజెక్టులు పూర్తిచేయడం చిన్నవిషయం కాదు. నీళ్ల తోపాటు ఆ నీళ్లు పారించడానికి కావలసిన విద్యుత్‌రంగంలో స్వయం సమృద్ధి సాధించి, విద్యుత్ మిగులు రాష్ట్రంగా చేసి ఒక స్ఫూర్తిదాయకమైన ప్రయాణం చేసింది. మార్కెటింగ్ కమిటీలను బలోపేతం, చేసి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేలా చేసింది. రైతుబంధు పథకం దేశమంతా ఆదర్శ పథకంగా పేరుపొందింది. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లో 'అన్నదాత సుఖీభవ' పేరుతో అమలుపరుచడం, ఒడిషాలో మరొక పేరుతో అమలుచేయడం తెలంగాణ వ్యవసాయ రంగంలో చూపుతున్న దూరదృష్టికి నిదర్శనం.

సామాజిక తెలంగాణలో భాగంగా సబ్బండ వర్ణాలకు వారి సంప్రదాయాలకు, సంస్కృతులకు అనుగుణంగా నిధులను కేటాయింపు చేసి అవి పరిఢవిల్లేలా చేసింది. బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించి, ప్రభుత్వం తరపున బతుకమ్మ చీరలు అందించి ఆడపడుచులను రాజ్యం గౌరవించే సత్సంప్రదాయానికి నాంది పలికింది. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల పట్ల ప్రత్యేక దృష్టిసారించి పర్యాటక రంగ అభివృద్ధికి దోహదం చేసింది. ఐదేండ్ల కాలంలో రూ.73 వేల కోట్లు గ్రామీణ వికాసానికి ఖర్చుపెట్టింది. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు, కేజీ టు పీజీ విద్య, తెలంగాణ గురుకులాలు విద్యారంగంలో సంచలనం సృష్టిస్తున్నాయి. టీఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమలను ఆకర్షించడంలో 'ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్'లో తెలంగాణ ముందు వరుసలో ఉన్నది.

> రాష్ట్ర సాధన ఉద్యమంలో టీఆర్ఎస్‌ను ఉద్యమపార్టీగా నడిపించిన రథసారథి కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండె దండోరగా నిలిచారు. రాష్ట్ర అవతరణ తర్వాత పాలనాపగ్గాలను కేసీఆర్‌కే ప్రజలు అప్పగించారు. కేసీఆర్ తిరుగులేని ముఖ్యమంత్రిగా రెండుసార్లు ఎన్నికల్లో సంపూర్ణ మెజార్టీ సాధించారు. రాష్ట్ర పునర్నిర్మాణ సూత్రధారిగా, ఆచరణాత్మక పాత్రధారిగా, అభివృద్ధికి ప్రతిరూపంగా కేసీఆర్ నిలుస్తున్నారు.

ఇలా ప్రతి రంగంలో తెలంగాణ తనదైన ముద్ర వేసింది. సాధించినదానికి సంతృప్తిని చెంది అదే విజయమనుకుంటే పొరపాటని తెలంగాణకు తెలుసు. అది మరింత ఇనుమడించిన ఉత్సాహంతో ముందుకువెళ్లాలని ఈ జూన్ 2 సాక్షిగా మరొక్కసారి సంకల్పం చెప్పుకుంటున్నది.

రాష్ట్రం అవతరించాక 2014 జూన్ 2 నుంచి ఉద్యమ కృషీవలుడై రాష్ట్రసాధన ఉద్యమాన్ని సాకారం చేసిన కేసీఆర్ తొలి ముఖ్యమంత్రిగా పాలనాపగ్గాలు చేపట్టి తెలంగాణ అభివృద్ధి పునర్నిర్మాణ రథాన్ని ముందుకు నడిపిస్తున్నారు. ఈ క్రమంలో ఐదేండ్లు కొనసాగాయి. నాడు ప్రజల ఆకాంక్షలకు ఉద్యమగొంతుకగా ఆకాంక్షలు నెరవేర్చే కార్యసాధకుడు కావటం ఒక అపురూపపు ఆవిష్కరణ. ఏ పనిచేసినా తనదైన ముద్రవేస్తూ తెలంగాణను తీర్చిదిద్దుతూ ఈ ఐదేండ్లలో అందరిచేత దటీజ్ కేసీఆర్ అనిపించుకుంటున్నారు. తెలంగాణ విజయగాథ ఒక సత్యం. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ఒక అభివృద్ధి సంకేతం.

60 ఏండ్లుగా అన్నిరంగాల్లో వెనుకపడేటట్లు చేసిన స్థితి నుంచి తిరిగి అభివృద్ధిని పరవళ్లు తొక్కించటం సులభం కాదు. దేశమే ఆశ్చర్యపోయేవిధంగా అన్ని రంగాలు తీర్చిదిద్దబడటం ఒక అద్భుతం. తెలంగాణ తననుతాను స్వతంత్రంగా తీర్చిదిద్దుకుంటూ అభివృద్ధికే చిరునామాగా మారింది. ఈ మట్టి ఆత్మ కేసీఆర్‌కు తెలుసు కనుక తెలంగాణ ఆత్మతో పథకాలను రూపొందించి స్వయంపాలనకు తిరుగులేని నిర్వచనంగా మార్చగలిగారు. నీళ్ల నుంచి నిధుల వరకు, కష్టాల నుంచి అభివృద్ధి దిశగా పరుగులు తీసే దశకు రాష్ట్రాభివృద్ధి జరుగుతూ ముందుకుసాగుతూ ఉన్నది. ఇదేకదా నాడు తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమం కోరుకున్నది. అదే ఈ ఐదేండ్లలో ఆచరణాత్మకంగా కళ్లముందు జరుగటం ఒక ఆనందం,ఉత్తేజం.

తెలంగాణ గ్రామం తిరిగి పచ్చగా చిగురిస్తున్నది. 2014కు ముందు 42.77 లక్షల ఎకరాలకు నీళ్లందితే రాష్ట్ర అవతరణ తర్వాత రెట్టింపై అది 86.81 లక్షల ఎకరాలకు పెరుగటం విశేషం. రాబోయే మూడేండ్లలో 1.25 కోట్ల ఎకరాలకు సాగు నీరందించే దిశగా నీటి ప్రయాణం మొదలైంది. కాళేశ్వరం పూర్తయితే పాలమూరు, రంగారెడ్డి సీతారామ, డిండి వైపునకు తెలంగాణలో నీళ్ల పరుగులు తీస్తాయి.

అరువై ఏండ్ల గత పాలనలో 299 గురుకుల పాఠశాలలు ఉంటే అవి ఇప్పుడు 905 గురుకుల పాఠశాలయ్యాయి. తెలంగాణ అవతరణకు ముందు గత ప్రభుత్వం దశాబ్ద కాలంలో 24,086 ఉద్యోగాలు ఇస్తే రాష్ట్రం ఏర్పడినాక ఐదేండ్లలో టీఎస్పీఎస్సీ ద్వారా 26,700 ఉద్యోగాలు, పోలీస్‌శాఖలో 10 వేలు, గురుకుల విద్యాసంస్థల రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా 3,689 పోస్టులకు నియామకాలు జరిగాయి.

సంక్షేమరాజ్యంగా తెలంగాణ విలసిల్లుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఈ సంక్షేమ పథకాల నుంచి కోటి మంది లబ్ధిపొందుతున్నారు. తెలంగాణలోని ప్రతి పేద కుటుంబం ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నది. తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి 73 వేల కోట్లను వెచ్చించింది. దీంతో మౌలిక వసతులు పెరిగాయి. పల్లెలు ప్రగతి మార్గాన ముందుకుసాగుతున్నాయి. **'మన ఊరు మన ప్రణాళిక'** ద్వారా క్షేత్రస్థాయిలో ప్రణాళికలకు రూపకల్పనలు జరుగుతున్నాయి.

ఐదేండ్ల తర్వాత ఇవాళ జూన్ 2 తల్చుకుంటే ఉద్వేగంతో ఒళ్ళు ఉప్పొంగుతున్నది. చుట్టూరా చీకటి ఆవరించినప్పుడు చిన్న వెలుగురేఖలా మొదలైన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఇంతింతై వటుడింతై అన్నట్టు ఎదిగి ఒక చిరకాల స్వప్నాన్ని సాకారం చేసుకున్నది. అప్పటినుంచి ప్రగతి పరుగు ఎక్కడా ఆగలేదు. అది అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు చేతులతో కాపాడుకున్న స్వాతంత్ర్యం అనే అంకురం. ఐదేండ్ల తర్వాత ఆ అంకురం పెరిగి పెద్దయి సబ్బండవర్ణాల జనులకు నీడనిచ్చే మహావృక్షమైంది.

ఐదేండ్ల అభివృద్ధి పరుగుల వెనుక మహోన్నత లక్ష్యం ఉన్నది. చిరునవ్వుల తెలంగాణగా ఈ నేలంతా సకల సౌఖ్యాలతో విరబూయాలనే కేసీఆర్ తలంపుకిది తార్కాణం. రాష్ట్రం పునర్నిర్మాణం జరుగుతున్న ఈ కాలంలో ఏ రంగాన్నయినా తిరిగి నిర్మించుకోవాల్సిందే. పాత సమాజం బూజు దులిపితే పోయే పనైతే ఆ పనిని ఎవరైనా చేస్తారు. పునర్నిర్మాణ పని కష్టమైనది. అనేక సవాళ్లతో కూడుకున్నది. ఇందుకు కేసీఆర్‌కు 14 ఏండ్ల సుదీర్ఘ ఉద్యమానుభవం ఉన్నది. విస్తృతమైన అధ్యయనం ఉన్నది. ఆ సుదీర్ఘ అనుభవమే, ఆ అమరుల త్యాగాలమయమే, ప్రజల ఆకాంక్షల గూటి నుంచి ఎగిరివచ్చిన ఉద్యమ తేజం కావటం వల్లనే కేసీఆర్ పాతాళగంగను పైకి తేగలిగారు. చెరువులకు పునర్జన్మనివ్వగలిగారు. మిషన్‌కాకతీయ నుంచి కాళేశ్వరం మహా ప్రాజెక్టు, మిషన్ భగీరథ కాగలిగారు. లోతైన తెలంగాణ జీవితానుభవంతో కేసీఆర్ కొత్తచరిత్ర తలుపులు తెరుస్తున్నారు. కేజీ టూ పీజీ చదువును అందరికీ అందించటానికి పునాదులు వేస్తూ పేదల చదువుకు పట్టాభిషేకం చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఐదేండ్లలో సాధించిన విజయాలు ప్రపంచ అస్తిత్వ ఉద్యమాలకు స్వయం పాలిత రాష్ర్టాలకు పాఠాలుగా నిలుస్తాయి. కేసీఆర్ ఈ ఐదేండ్లలో అందించిన పాలన చరిత్రకొక శ్వేతపత్రం. తెలంగాణ ఇప్పుడు ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ర్టాలకు, దేశానికే అభివృద్ధి విషయంలో ఆదర్శంగా నిలిచింది. సవాళ్లను ఎదుర్కుంటూ, మారుతున్న ప్రాపంచిక దృక్పథాన్ని అవలోకనం చేసుకుంటూ తెలంగాణ సమాజం ముందుకుసాగుతున్నది. ఇది పాలనారంగంలో విప్లవాత్మకమైనది. ఈ ఐదేండ్ల అభివృద్ధి క్రమం ఒక పరిశోధనా పత్రం.

రాష్ట్ర సాధన ఉద్యమంలో టీఆర్ఎస్‌ను ఉద్యమపార్టీగా నడిపించిన రథసారథి కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండె దండోరగా నిలిచారు. రాష్ట్ర అవతరణ తర్వాత పాలనాపగ్గాలను కేసీఆర్‌కే ప్రజలు అప్పగించారు. కేసీఆర్ తిరుగులేని ముఖ్యమంత్రిగా రెండుసార్లు ఎన్నికల్లో సంపూర్ణ మెజార్టీ సాధించారు. రాష్ట్ర పునర్నిర్మాణ సూత్రధారిగా, ఆచరణాత్మక పాత్రధారిగా, అభివృద్ధికి ప్రతిరూపంగా కేసీఆర్ నిలుస్తున్నారు. శిథిలమైన ఒక్కొక్క రంగాన్ని తీర్చిదిద్ది సరిచేసుకుంటూ సమున్నతంగా మళ్లీ ఆ రంగాన్ని నిలబెట్టడం కోసం పడ్డ తపన అసమానమైనది. ప్రజల సంకల్పం నెరవేర్చటమే అత్యుత్తమ పాలనకు సంకేతం. తెలంగాణ రాష్ట్రంలో సుస్థిరపాలన కొనసాగటానికి చెక్కుచెదరని పాలకుని సంకల్పబలమే నిదర్శనం. ఇదేదారిలో అన్నిరంగాలు భవిష్యత్తులో మరింతగా అభివృద్ధిని సాధించి తీరుతాయన్న భరోసాను ఈ ఐదేండ్ల పాలన ఇచ్చింది. తెలంగాణకు మేలు జరుగాలన్నదే అందరి కోరిక. ఆ పనిని ఈ ఐదేండ్లలో ప్రభుత్వం నిర్విఘ్నంగా కొనసాగించింది. ధృడసంకల్పంతో తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా ముందుకుసాగుతున్న సంకల్పదారిని ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించారు. తెలంగాణను విజయపథంలో కేసీఆర్ వేస్తున్న ప్రతి అడుగు అభివృద్ధి మలుపు. ఇదే ఈ కాలపు విజయ గీతిక. ప్రగతి పథ జయకేతనం.

జయహో తెలంగాణ.. జయజయజయహో తెలంగాణ...

**(వ్యాసకర్త: తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు)**

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481,
Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.





## రియల్ హీరో దార్

ప్రాణాలు ఫణంగా పెట్టి ఐదుగురిని కాపాడిన సాహస గైడ్

రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన జమ్ముకశ్మీర్ గవర్నర్



రవూఫ్ అహ్మద్ దార్

**శ్రీనగర్:** ఓ టూరిస్ట్ గైడ్ అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించారు. తన ప్రాణాలను లెక్కచేయక ఐదుగురిని కాపాడి రియల్ హీరో అయ్యారు. జమ్ముకశ్మీర్ వాసి రవూఫ్ అహ్మద్ దార్ రిజిస్టర్డ్ ప్రొఫెషనల్ రాఫ్టర్. శుక్రవారం టూరిస్టులుగా వచ్చిన పశ్చిమ బెంగాల్‌కు చెందిన దంపతులకు ఆయన గైడ్‌గా వ్యవహరించారు. కాగా పహల్గామ్‌లోని లిడ్డర్ నదిలో వారితోపాటు మరో ముగ్గురు ప్రయాణిస్తున్న తెప్ప తిరగబడింది. దార్ తొలుత ఈదుకుని సురక్షితం గా బయట పడ్డా.. పర్యాటకులు తన కళ్లెదుటే మునిగిపోతుండటం కలచివేసింది. దీంతో తన ప్రాణాలను లెక్కచేయక వెంటనే నదిలోకి దూకి అతి కష్టంతో ఐదుగురిని కాపాడి మునిగిపోయారు. విషయం తెలిసిన వెంటనే రెస్క్యూ బృందాలు గాలింపు చేపట్టినప్పటికీ రాత్రి కావడంతో నిలిపివేశాయి. కాగా శనివారం భవానీ వంతెన వద్ద దార్ మృతదేహం లభించగా పోస్ట్‌మార్టమ్ తర్వాత ఆయన బంధువులకు అప్పగించారు. జమ్ముకశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఆయన కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

## అమెరికాలో ఉద్యోగి ఘాతుకం

- సహచరులపై విచక్షణారహితంగా కాల్పులు
- 12 మంది మృతి.. ఆరుగురికి గాయాలు
- వర్జీనియా రాష్ట్రంలో ఘటన



కాల్పుల్లో మరణించిన బాధితుల ఫొటోలు (ఫైల్)

**వాషింగ్టన్:** అమెరికాలో మళ్లీ కాల్పుల మోత మోగింది. అసంతృప్త ఉద్యోగి ఒకరు తన సహచర ఉద్యోగులపై విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడడంతో 12 మంది మరణించారు. మరో ఆరుగురు గాయపడ్డారు. వర్జీనియా రాష్ట్రంలోని వర్జీనియా బీచ్ నగరంలో శుక్రవారం సాయంత్రం 4 గంటల (స్థానిక కాలమానం ప్రకారం)కు ఈ దారుణం జరిగింది. దుండగుడిని పోలీసులు అంతమొందిస్తున్న సమయంలో ఓ పోలీసు గాయపడినట్లు అధికారులు చెప్పారు. నిందితుడిని డీవేన్ క్రాడాక్ (40)గా గుర్తించినట్లు చెప్పారు. వర్జీనియా బీచ్ సిటీలో పబ్లిక్ యుటిలిటీ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెషనల్ ఇంజనీర్‌గా క్రాడాక్ విధులు నిర్వహిస్తున్నారు. స్థానిక రహదారి ప్రాజెక్టుల సమాచారం కోసం శాఖ ప్రకటనల్లో అతడి నంబరే చేరుస్తున్నారు. శుక్రవారం ప్రభుత్వ భవన సముదాయంలోకి ప్రవేశించి అతడు సహచర ఉద్యోగులపై విచక్షణా రహిత కాల్పులకు తెగబడినట్లు పోలీస్ చీఫ్ జేమ్స్ కెర్వోరా తెలిపారు. దాడికి కారణాలు తెలియలేదు. వర్జీనియా బీచ్ చరిత్రలో ఇది అత్యంత దారుణమైన రోజు అని మేయర్ బాబీ డైర్ విచారం వ్యక్తం చేశారు. కాల్పుల ఘటనపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సమాచారం అందిందని, ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని వైట్ హౌస్ తెలిపింది.



# సీపీపీ నేతగా మళ్లీ సోనియా

**మాజీ ప్రధాని మన్మోహన్ ప్రతిపాదనకు కాంగ్రెస్ ఎంపీల ఆమోదం**

- పార్టీ బలోపేతానికి పలు చర్యలు చేపట్టనున్నట్టు వెల్లడి
- భావసారూప్య పార్టీల సహకారాన్ని పెంచుకోవాలని సూచన
- ప్రభుత్వానికి నిర్మాణాత్మక తోడ్పాటు అందజేస్తామని, తిరోగమన, విభజనవాద చర్యలను ప్రతిఘటిస్తామని స్పష్టీకరణ
- రాహుల్ నాయకత్వంపై ప్రశంసల వర్షం



కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నికైన సోనియాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మన్మోహన్

**న్యూఢిల్లీ, జూన్ 1:** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) నేతగా సోనియా గాంధీ మరోసారి ఎన్నికయ్యారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో శనివారం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ ఎంపీలు ఆమెను సీపీపీ నేతగా ఎన్నుకున్నారు. ఈ పదవికి సోనియా పేరును మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రతిపాదించగా.. కాంగ్రెస్ ఎంపీలంతా ఆమోదించారు. అనంతరం కాంగ్రెస్ ఎంపీలతో సోనియా మాట్లాడుతూ.. పార్టీ పటిష్ఠానికి పలు చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటాన్ని పక్కన పెట్టకుండా సమర్థవంతమైన విపక్ష పాత్ర పోషించాలని, రాజ్యసభలో భావసారూప్య పార్టీలతో సమన్వయాన్ని, సహకారాన్ని మెరుగుపర్చుకోవాలని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ఎంపీలు ప్రస్తావించే అంశాలు ప్రజలతోపాటు పార్టీ కార్యకర్తల మనోభావాలను ప్రతిబింబించేలా ఉండాలన్నారు. సంస్కరణల విషయంలో ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ నిర్మాణాత్మక తోడ్పాటునందిస్తుందని, విభజనవాద, తిరోగమన చర్యలను వ్యతిరేకించి తీరుతామని సోనియా స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో అలుపెరుగకుండా వీరోచిత ప్రచారం చేసిన పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీని ప్రశంసించారు. 'కాంగ్రెస్‌కు గత లోక్‌సభలో 44 మంది, రాజ్యసభలో 55 మంది సభ్యులే ఉన్నా.. మోదీ ప్రభుత్వ వైఫల్యాలను, అక్రమాలను ఎండగట్టేందుకు రాహుల్ నాయకత్వంలో పార్టీ ఎంతో ధైర్యంగా పోరాడింది' అని కొనియాడారు. 'యూపీఏ హయాంలో తెచ్చిన కొన్ని చరిత్రాత్మక చట్టాలు నీరుగారకుండా చూసుకునేందుకు మనం ముందుండి పోరాడాం. అదే సమయంలో ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలిచ్చి పలు సంస్కరణలు తేవడంలో సహకరించాం. ఇప్పుడూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పడే ప్రగతిశీల, సమ్మిళిత విధానాలకు మేం మద్దతు తెలుపుతాం. కానీ విభజనవాద, తిరోగమన చర్యలను ప్రభుత్వం ఎప్పుడు చేపట్టినా వాటిని వ్యతిరేకించి తీరుతాం' అని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసిన 12.3 కోట్ల మందికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. 'కాంగ్రెస్‌కు ఓటు వేసి మీరు మన రాజ్యాంగ పరిరక్షణకు, ఆర్థిక, సామాజిక ప్రగతికి, స్వేచ్ఛకు, సామాజిక న్యాయానికి ఓటేశారు' అని అన్నారు. పార్టీ అధ్యక్షునిగా రాహుల్ పాత్రను సోనియా శ్లాఘించారు. 'అనుక్షణం ఆయన పార్టీ అభ్యున్నతి కోసమే కృషి చేశారు. దేశంలోని రైతులు, కార్మికులు, వర్తకులు, చిన్నచిన్న వ్యాపారులతోపాటు యువతకు, మహిళలకు, సమాజంలోని ఇతర వెనుకబడిన వర్గాలకు జరిగిన అన్యాయాలపై మోదీ సర్కార్‌ను ఢీకొని వీరోచిత నాయకత్వాన్ని ప్రదర్శించిన రాహుల్ గాంధీ చాలా రాష్ర్టాల్లో కాంగ్రెస్‌ను పునరుత్తేజితం చేయడంతోపాటు ఇటీవల రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ర్టాల్లో పార్టీని విజయపథంలో నడిపి దేశంలో ఎంతో మంది ఓటర్లతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలందరి ప్రేమాభిమానాలను చూరగొన్నారు' అని తెలిపారు. లోక్‌సభకు కొత్తగా ఎన్నికైన 52 మంది కాంగ్రెస్ సభ్యులతోపాటు రాజ్యసభ సభ్యులు, పార్టీ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యులు, ఇతర సీనియర్ నేతలు హాజరయ్యారు. ఇదిలా ఉంటే త్వరలో పార్టీ లోక్‌సభాపక్ష నేతను ఎంపికచేసే అధికారాన్ని సోనియాకు అప్పగించినట్టు ఆ పార్టీ వర్గాలు చెప్పాయి. దీనిపై నిర్ణయం తీసుకునేందుకు శనివారం మధ్యాహ్నం సోనియా సీనియర్లతో సమావేశమయ్యారు. పార్టీని ప్రక్షాళన చేయనున్నట్టు సోనియా సూచనప్రాయంగా తెలియజేస్తూ.. 'ప్రస్తుత సంక్షోభ సమయంలో కాంగ్రెస్ ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయని మనం గుర్తించాలి. మన మార్గం, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు కొద్ది రోజుల క్రితం సీడబ్ల్యూసీ సమావేశమైంది. పార్టీ బలోపేతానికి తీసుకునే నిర్ణయాత్మక చర్యలపై చర్చిస్తున్నాం' అని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురైన ఘోర పరాభవానికి నైతిక బాధ్యత వహిస్తూ అధ్యక్ష పదవికి రాహుల్ చేసిన రాజీనామాను సీడబ్ల్యూసీ తిరస్కరించింది. పార్టీలో మార్పులు చేయాలని విజ్ఞప్తి చేసినా వెనక్కి తగ్గనని రాహుల్ తేల్చిచెప్తున్నారు. బయటి వ్యక్తిని పార్టీ అధ్యక్షునిగా నియమించి..కొత్త అధ్యక్షునికి మార్గనిర్దేశం చేసేందుకు సీనియర్ నేతలతో ఓ కమిటీని నియమించడం సహా వివిధ ప్రతిపాదనలపై చర్చిస్తున్నట్టు కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి.

## దేశ భద్రత.. ప్రజా సంక్షేమం

మోదీ సర్కార్ ప్రాధాన్యాలు ఇవే

కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడి..పదవీ బాధ్యతల స్వీకరణ



**న్యూఢిల్లీ, జూన్ 1:** దేశ భద్రత, ప్రజా సంక్షేమం మోదీ సర్కార్ ప్రాధాన్యాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు ఆ శాఖ బాధ్యతలను స్వీకరించారు. 'దేశ భద్రత, ప్రజల సంక్షేమం మోదీ ప్రభుత్వం ప్రాధాన్యాలు. మోదీ నాయకత్వంలో వీటిని నెరవేర్చేందుకు నా వంతుగా ప్రయత్నిస్తా' అని అమిత్ ట్వీట్ చేశారు. తనపై అత్యంత నమ్మకంతో కీలక శాఖను అప్పగించిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. తొలుత నార్త్ బ్లాక్‌లోని హోంశాఖ కార్యాలయానికి చేరుకున్న అమిత్ షాకు కేంద్ర హోంశాఖ కార్యదర్శి రాజీవ్ గౌబ, ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ రాజీవ్ జైన్ ఘనస్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించాక అమిత్ షా అధికారులతో భేటీ అయ్యారు. అంతకుముందు గత సర్కార్‌లో హోంశాఖ మంత్రిగా పని చేసిన రాజ్‌నాథ్ ఇంటికెళ్లి ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. హోంశాఖ సహాయ మంత్రులు జీ కిషన్ రెడ్డి, నిత్యానంద రాయ్ కూడా బాధ్యతలు స్వీకరించారు.

**షా ఎదుట ఐదు సవాళ్లు**

హోం మంత్రిగా అమిత్ షా ముందు ఐదు సవాళ్లున్నాయి. తొలుత జమ్ముకశ్మీర్‌లో సాధారణ పరిస్థితిని నెలకొల్పడం. రాష్ట్రపతి పాలనలో ఉన్న ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. జమ్ముకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తినిచ్చే ఆర్టికల్ 370ని అధికారంలోకి రాగానే రద్దు చేస్తామన్న అమిత్ షా దాన్ని ఎలా అమలు చేస్తారో చూడాలి. సీమాంతర ఉగ్రవాదానికి చెక్‌పెట్టడం రెండో సవాల్. మూడో సవాల్ అసోంలోకి బంగ్లాదేశ్ నుంచి అక్రమ చొరబాట్ల నియంత్రణకు జాతీయ పౌర రిజిస్ట్రేషన్ అమలు. పార్లమెంట్‌లో పౌరసత్వ బిల్లు ఆమోదం పొందేలా చూడటం. నాలుగో సవాల్ మావోయిస్టులు. ఇక ఐదో సవాల్ కీలకమైన నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్బీ) నివేదికల తయారీ. ఈ విభాగం 1953 నుంచి దేశవ్యాప్తంగా లా అండ్ ఆర్డర్ పరిస్థితిపై ప్రతి ఏటా వార్షిక నివేదికలు విడుదల చేస్తున్నది.

## ఈ 52 మంది ఎంపీలు చాలు

- బీజేపీతో కొదమ సింహాల్లా పోరాడుతాం
- కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో రాహుల్ ఉద్ఘాటన




**న్యూఢిల్లీ, జూన్ 1:** కేంద్రంలో వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీతో తమ సైద్ధాంతిక పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఉద్ఘాటించారు. పార్లమెంట్‌లో బీజేపీని కుదురుగా కూర్చోనివ్వబోమని, లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి కేవలం 52 మంది సభ్యులే ఉన్నా, రాజ్యాంగంతోపాటు దేశంలోని ప్రజాస్వామ్య, రాజ్యాంగ సంస్థలను కాపాడేందుకు అధికార పార్టీతో కొదమ సింహాల్లా ధైర్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో రాహుల్ ప్రసంగిస్తూ.. ఇది బ్రిటిషర్ల హయాం లాంటిదని, అప్పట్లో కాంగ్రెస్‌కు ఏ సంస్థా సహకరించకపోయినా పోరాడి గెలిచామని, ఇప్పుడు మరోసారి అదేవిధంగా ముందుకు సాగాలని పార్టీ ఎంపీలను హెచ్చరించారు. 'మనం 52 మంది సభ్యులం ఉన్నాం. ఈ 52 మందికి వ్యతిరేకంగా నిలిచే సంస్థలు ఏవన్నది అప్రస్తుతం. అడుగడుగునా బీజేపీతో పోరాడేందుకు ఈ 52 మంది చాలు. రాజ్యసభలోని కాంగ్రెస్ సభ్యులకూ ఇది వర్తిస్తుంది. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ లోపల, వెలుపల తన బాధ్యతను ధైర్యంగా నిర్వర్తిస్తుంది' అని రాహుల్ పేర్కొన్నారు. 'మేం ప్రధాన ప్రతిపక్షంగా మా బాధ్యతను ధైర్యంగా నిర్వర్తిస్తాం. పార్లమెంట్‌లో బీజేపీని కుదురుగా కూర్చోనివ్వబోము' అని రాహుల్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ పుంజుకుంటుందని ఆయన ఉద్ఘాటించారు. కేవలం ఒక రాజకీయ పార్టీతోనే కాక ప్రతి సంస్థకు వ్యతిరేకంగా పోరాడిన యోధులుగా తాము చరిత్రలో నిలుస్తామన్నారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేతగా మరోసారి ఎన్నికైన తన తల్లి సోనియా గాంధీకి రాహుల్ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రఫుల్ పటేల్‌కు ఈడీ నోటీసులు

ఏవియేషన్ స్కామ్‌లో ఈ నెల 6న విచారణకు రావాలని ఆదేశం

విచారణకు సహకరిస్తానన్న మాజీ మంత్రి



**న్యూఢిల్లీ, జూన్ 1:** విమానయాన శాఖ మాజీ మంత్రి, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) సీనియర్ నేత ప్రఫుల్ పటేల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శనివారం నోటీసులు జారీ చేసింది. యూపీఏ హయాంలో జరిగిన భారీ ఏవియేషన్ కుంభకోణంలో అక్రమ నగదు చెలామణి కేసులో ఈ నోటీసులు పంపింది. ఈ నెల 6న ఉదయం 11 గంటలకు ఈడీ ఎదుట విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది. తన వ్యక్తిగత, అధికారిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను తేవాలని ఆదేశించింది. ప్రభుత్వరంగ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ప్రయోజనాలను పణంగా పెట్టి పలు విదేశీ ప్రైవేట్ విమానయాన సంస్థలకు అనుచితంగా లబ్ధి చేకూర్చారనేది ప్రధాన ఆరోపణ. ఈ కేసుకు సంబంధించి ఏవియేషన్ లాబీయిస్ట్ దీపక్ తల్వార్‌ను ఈడీ ఇదివరకే అరెస్ట్ చేసింది. కాగా, ఈడీకి సహకరించడం తనకు సంతోషమేనని, దీని ద్వారా విమానయాన రంగంలో ఉన్న 'సంక్లిష్టతలు' వారు అర్థం చేసుకునేందుకు వీలవుతుందని ప్రఫుల్ పటేల్ చెప్పా రు. మహారాష్ట్రలోని భండ్రా-గోండియా స్థానం నుంచి నాలుగు సార్లు ఎంపీగా ఎన్నికైన ప్రఫుల్.. 2004లో విమానయాన శాఖ మంత్రిగా, 2011లో భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

**ప్రైవేట్ ఎయిర్‌లైన్స్‌కు అనుచిత లబ్ధి**

ఈ కేసులో ఈడీ ఇటీవలే చార్జిషీట్ దాఖలు చేసింది. ప్రఫుల్ పటేల్‌తో దీపక్ నిరంతరం టచ్‌లో ఉన్నట్లు అందులో పేర్కొంది. ఎమిరేట్స్, ఎయిర్ అరేబియా తరపున ప్రఫుల్‌తో ఆయన సంభాషణలు సాగించినట్లు తెలిపింది. ఇందుకు సంబంధించి ఈమెయిల్ ఆధారాలు కూడా ఉన్నాయని ఈడీ కోర్టుకు తెలిపింది. తనకున్న పరిచయాల ద్వారా దీపక్.. ఎమిరేట్స్, ఎయిర్ అరేబియా, ఖతర్ ఎయిర్‌లైన్స్‌కు అనుచిత లబ్ధి చేకూర్చినట్లు విచారణలో తేలిందని పేర్కొంది. ఎయిర్ ఇండియా ప్రయోజనాలను పణంగా పెట్టి, 2008-09 మధ్య అతడు ఈ ప్రైవేట్ ఎయిర్‌లైన్స్‌కు అనుకూలంగా ట్రాఫిక్ రైట్స్ దక్కేలా చేశారని ఈడీ ఆరోపించింది. అందుకు ప్రతిగా ఈ ఎయిర్‌లైన్స్ అతడికి రూ.272 కోట్లు ముట్టజెప్పాయని తెలిపింది. తన కుమారుడు ఆదిత్య తల్వార్‌కు చెందిన కంపెనీల ద్వారా ఆయన ఈ నగదును అక్రమ చలామణీకి పాల్పడినట్లు పేర్కొంది. ఈ కేసులో దీపక్ తల్వార్ భార్య దీపానూ ఈడీ విచారించింది. ప్రస్తుతం జైలులో ఉన్న దీపక్.. అనారోగ్య కారణాల రీత్యా తనకు బెయిల్ ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నాడు. ఇది కోర్టు పరిశీలనలో ఉంది. పౌర విమానయాన శాఖ, ఎన్ఏసీఐఎల్, ఎయిర్ ఇండియా అధికారులు ముడుపులు తీసుకుని, ఎయిర్ ఇండియాకు ఆదాయం వచ్చే మార్గాలు, టైమింగ్స్‌ను వదులుకునేలా చేసి ప్రైవేట్ ఎయిర్‌లైన్స్‌కు లబ్ధి చేకూర్చారని ఈడీ ఇదివరకే ఆరోపించింది.

## అధ్యక్ష పదవికి మళ్లీ పోటీ

18న అధికారిక ప్రకటన.. ■ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి



**వాషింగ్టన్, జూన్ 1:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆ దేశ అధ్యక్ష పదవికి పోటీపడనున్నారు. 2016 ఎన్నికల్లో తన విజయంలో కీలకంగా నిలిచిన ఫ్లోరిడా రాష్ట్రంలో ఈ నెల 18న నిర్వహించనున్న సభలో ఈ మేరకు అధికారిక ప్రకటన చేయనున్నట్లు ఆయన శుక్రవారం వెల్లడించారు. తన భార్య మెలానియా, ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్, ఆయన భార్య కరెన్ కూడా ఓర్లాండోలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన ట్విట్టర్ ద్వారా తెలిపారు. అధ్యక్ష బాధ్యతలు స్వీకరించే సమయంలోనే తాను 2020లో మరోసారి పోటీచేస్తానని ట్రంప్ ప్రకటించారు. ఇప్పటికే పలు ర్యాలీలను నిర్వహించిన ఆయన.. మిలియన్ల డాలర్ల నిధులను సేకరించారు. తన మద్దతుదారులతో మాట్లాడే సమయంలో కూడా ఆయన తన మొదటి పర్యాయంలో మిగిలిన 18 నెలలు కాకుండా.. ఆరేండ్లు పదవీకాలం ఉందని తరచూ వ్యాఖ్యానించేవారు. తనను గద్దె దించేందుకు ప్రతిపక్ష డెమొక్రటిక్ నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్న నేపథ్యంలో ట్రంప్ తన ప్రచార కార్యక్రమానికి సన్నద్ధమవుతున్నారు. డెమొక్రటిక్ పార్టీ తరపున అధ్యక్ష రేసులో ముందంజలో ఉన్న మాజీ ఉపాధ్యక్షుడు జో బిడెన్‌పై విమర్శలకే ట్రంప్ దృష్టిసారించారు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రభుత్వంలో నంబర్2గా సేవలందించడానికి ముందు బిడెన్ ఆరుసార్లు సెనేటర్‌గా ఎన్నికయ్యారు. ట్రంప్ ఆయనను తరచూ స్లీపీ జో, స్లీపీ క్రీపీ జో అంటూ వ్యంగ్యంగా పిలుస్తుంటారు. 2016 ఎన్నికల్లో డెమొక్రటిక్ అభ్యర్థి హిల్లరీ క్లింటన్‌పై విజయం సాధించి ట్రంప్ దేశ అధ్యక్షుడయ్యారు. ఈసారి డెమొక్రటిక్ పార్టీలో అధ్యక్ష పదవి రేసుకు జో బిడెన్, బెర్నీ శాండర్స్ మధ్యే పోటీ ఉంటుందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. 2020 నవంబర్ 3న అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి.

## సంఖ్యాబలం లేనందున విపక్ష హోదా కోరం: కాంగ్రెస్



**న్యూఢిల్లీ:** పార్లమెంట్ నిబంధనలకు అనుగుణంగా సరైన సంఖ్యాబలం లేనందున తాము విపక్ష హోదా ఇవ్వాలని కోరబోమని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. 543 స్థానాలు గల లోక్‌సభలో విపక్ష హోదా పొందాలంటే సదరు పార్టీకి కనీసం 10 శాతం (54 సీట్లలో) ప్రాతినిధ్యం ఉండాలి. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 52 స్థానాల్లో మాత్రమే గెలుపొందింది. దీని ప్రకారం విపక్ష హోదా కావాలంటే మరో రెండు సీట్లు కావాలి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సుర్జేవాలా శనివారం మీడియాతో మాట్లాడుతూ తమకు సరిపడా బలం లేనందున విపక్ష హోదా కల్పించాలని కోరబోమన్నారు. అయితే బాధ్యత గల ప్రభుత్వం తమకు ప్రాథమికంగా విపక్ష హోదా కల్పిస్తుందా? లేదా? అనేది వారి ఇష్టం అని స్పష్టం చేశారు. భారత్‌కు ఇచ్చిన ప్రిఫరెన్షియల్ ట్రేడ్ ప్రోగ్రామ్ హోదాను ఉపసంహరిస్తూ అమెరికా తీసుకున్న నిర్ణయాన్ని రణ్‌దీప్ సుర్జేవాలా తప్పుబట్టారు. దీనివల్ల దేశీయంగా ఉపాధి అవకాశాలు తగ్గుముఖం పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు.



## త్రివిధ దళాధిపతులతో రాజ్‌నాథ్ సమీక్ష

రక్షణ మంత్రిగా బాధ్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ:** నూతన రక్షణ మంత్రిగా రాజ్‌నాథ్ సింగ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆ వెంటనే త్రివిధ దళాధిపతులతో సమావేశమయ్యారు. సైన్యం, నౌకాదళం, వాయుసేన వారీగా సవాళ్లు, తీసుకోవాల్సిన చర్యలపై నివేదికలు సమర్పించాలని త్రివిధ దళాధిపతులను ఆదేశించారు. సైన్యాధ్యక్షుడు జనరల్ బిపిన్ రావత్, చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ బీఎస్ ధనోవా, నూతనంగా నియమితులైన నౌకాదళ అధిపతి కరంబీర్ సింగ్.. రాజ్‌నాథ్‌కు దేశ భద్రత పరిస్థితిని వివరించారు. ఈ సమావేశంలో రక్షణశాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. రక్షణ మంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు రైసినా హిల్స్‌కు వచ్చిన రాజ్‌నాథ్‌కు త్రివిధ దళాల అధిపతులు, సీనియర్ అధికారులు ఘన స్వాగతం పలికారు. అంతకుముందు రాజ్‌నాథ్.. ఢిల్లీలోని యుద్ధ స్మారకం వద్ద అమర సైనికులకు నివాళులర్పించారు. చైనాతో శాంతియుత సంబంధాలు కొనసాగించడం రాజ్‌నాథ్ ముందు ఉన్న లక్ష్యాల్లో ఒకటి. సరిహద్దుల్లో చైనా దూకుడుగా వ్యవహరిస్తే యుద్ధానికి సన్నద్ధమయ్యేందుకు అవసరమైన మిలిటరీ మౌలిక వసతులను అభివృద్ధి చేయాలి. ఇక పాకిస్థాన్ విషయంలో సీమాంతర ఉగ్రవాదంపై ఇప్పటి వరకు అమలు చేసిన విధానాన్నే అమలు చేసే అవకాశం ఉన్నది.

## మమతకు జై శ్రీరాం కార్డులు

బీజేపీ నిర్ణయం

**కోల్‌కతా:** ఇప్పటికే లోక్‌సభ ఎన్నికల్లో సిట్టింగ్ స్థానాలను కోల్పోయి బాధలో ఉన్న పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీకి పుండు మీద కారం చల్లే నిర్ణయాన్ని బీజేపీ నేతలు తీసుకున్నారు. 'జై శ్రీరాం' అని రాసిన 10 లక్షల పోస్ట్ కార్డులను ఆమెకు పంపనున్నట్లు బీజేపీ నాయకుడొకరు తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరి గెలిచిన తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అర్జున్‌సింగ్ శుక్రవారం పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ 'ఇటీవల జరిగిన ఓ ఆందోళన కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు జైశ్రీరాం అని నినదించినందుకు పోలీసులు లాఠీచార్జి చేశారు. దీనిని నిరసిస్తూ సీఎం మమతకు జై శ్రీరాం అని రాసిన 10 లక్షల పోస్ట్ కార్డులను పంపాలని నిర్ణయించాం' అని చెప్పారు. కాగా గత గురువారం భట్‌పారా ప్రాంతం గుండా మమతా బెనర్జీ కాన్వాయ్ వెళ్తుండగా పలువురు జై శ్రీరాం అని నినదించడంతో ఆమె తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. గత నెలలోనూ పశ్చిమ మిడ్నాపూర్ జిల్లాలో జై శ్రీరాం అని నినాదాలు చేయడంతో ఆమె ఆవేశానికి లోనయ్యారు.

## చరిత్ర సృష్టించిన మోహనా సింగ్

హాక్ జెట్‌ను నడిపిన తొలి మహిళగా రికార్డు




**నాగ్‌పూర్, జూన్ 1:** గగనతలంలో భారత వనితలు సత్తా చాటుతున్నారు. అవకాశం ఇస్తే అంబరాన్ని అంటే ఉత్సాహంతో హద్దులనేవే లేకుండా అన్ని రంగాల్లో దూసుకుపోతామని నిరూపిస్తున్నారు. భారత వైమానిక దళానికి చెందిన అత్యాధునిక ఫైటర్ జెట్ హాక్‌ను నడిపిన తొలి మహిళా పైలట్‌గా ఫ్లైట్ లెఫ్టినెంట్ మోహనా సింగ్ చరిత్ర సృష్టించారు. ఫైటర్ జెట్ హాక్‌కి సంబంధించిన ఆపరేషనల్ డే కంబాట్ సిలబస్‌ను ఆమె విజయవంతంగా పూర్తి చేసినట్టు ఎయిర్ ఫోర్స్ ప్రకటించింది. పశ్చిమ బెంగాల్‌లోని కలైకుండా ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో నాలుగు ఫైటర్ జెట్లతో పోరాడిన మోహన, విజయవంతంగా హాక్‌ను ల్యాండ్ చేసినట్టు వెల్లడించింది. ఎయిర్ టూ ఎయిర్, ఎయిర్ టూ గ్రౌండ్ మిషన్లలో మోహన తీవ్రంగా తర్ఫీదు తీసుకున్నారు. రాకెట్లు ఫైర్ చేయడం, గన్స్ వాడకం, శక్తిమంతమైన బాంబులను విసరడం, లెవల్ ఫ్లైయింగ్ ఎక్సర్‌సైజుల్లోనూ ఆమె శిక్షణ తీసుకున్నారు. దాదాపు 500 గంటల పాటు మోహన ఫైటర్లను నడిపారు. ఇందులో కేవలం హాక్ ఎంకే 132 జెట్ మీదనే 380 గంటలు గడిపారు. 2016 జూన్‌లో మోహనా సింగ్‌తో పాటు భావనా కాంత్, అవని చతుర్వేది యుద్ధ విమానాలు నడిపే మహిళా పైలట్లుగా చరిత్ర సృష్టించారు. మిగ్-21 బైసన్ నడిపిన మొదటి డే టైమ్ మహిళా పైలట్‌గా గతవారం భావనా కాంత్ వార్తల్లో నిలవడం తెలిసిందే.

## యూపీలో ఎస్పీ నేతపై కాల్పులు

**నోయిడా:** ఎన్నికల ఫలితాల తర్వాత ఉత్తర్‌ప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) నేతలపై వరుస దాడులు జరుగుతున్నాయి. తాజాగా గౌతమ్ బుద్ధ్ నగర్ జిల్లా గ్రేటర్ నోయిడా పరిధిలో ఎస్పీ నేత బ్రాజ్‌పాల్ రాథీపై శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. రాథీ స్నేహితుడితో కలిసి తన ఇంటికి వెళుతుండగా ఆయనపై ఆగంతకులు కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. రాథీపై ఆగంతకులు జరిపిన కాల్పుల్లో అతడి చేతులకు గాయమైంది. వెంటనే అతడ్ని స్థానిక దవాఖానకు తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న రాథీ ఆరోగ్యం నిలకడగానే ఉన్నదని వైద్యులు తెలిపారు. దీనిపై ఫిర్యాదు చేయనందున కేసు నమోదు చేయలేదని పోలీసులు తెలిపారు. కాగా, శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో దాద్రీ అసెంబ్లీ సెగ్మెంట్ శాఖ ఎస్పీ అధ్యక్షుడు రామ్‌టెక్ కతారియా మరణించాడు.

# ఎవరెడీ ఇండస్ట్రీస్ అధినేత బీఎం ఖైతాన్ కన్నుమూత



**కోల్‌కతా, జూన్ 1:** ప్రముఖ పారిశ్రామికవేత్త, విలియమ్సన్ మాగర్ గ్రూప్ అధినేత బ్రిజ్ మోహన్ ఖైతాన్ శనివారం ఉదయం ఆయన స్వగృహంలో కన్నుమూశారు. ఈయన వయసు 92 ఏండ్లు. వయసు రిత్యా కారణాలతోనే ఖైతాన్ చనిపోయారని కుటుంబ వర్గాలు వెల్లడించాయి. 1990ల్లో యూనియన్ కార్బైడ్ భారతీయ వ్యాపారాన్ని హస్తగతం చేసుకుని ఖైతాన్ ప్రాచుర్యంలోకి వచ్చారు. డ్రై-సెల్ బ్యాటరీ, టీ, ఇంజినీరింగ్ సర్వీసుల్లో విలియమ్సన్ మాగర్ గ్రూప్ కార్యకలాపాలు నడుస్తున్నాయి. గ్రూప్‌లోని ప్రధాన సంస్థలైన ఎవరెడీ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్, మెక్ లియోడ్ రస్సెల్ ఇండియా లిమిటెడ్ బోర్డుల నుంచి ఇటీవలే ఆయన చైర్మన్ హోదా నుంచి తప్పుకున్నారు కూడా. ప్రస్తుతం ఆయన ఈ రెండు సంస్థలకు గౌరవ చైర్మన్‌గా ఉన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతోపాటు ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ)సహా వివిధ బిజినెస్ చాంబర్లు.. ఖైతాన్ మృతిపట్ల తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశాయి. 2013లో ఐసీసీ నుంచి ఖైతాన్ జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు.

# మరోసారి లక్ష కోట్లు

## మే నెలలో రూ.1,00,289 కోట్లుగా నమోదైన జీఎస్టీ వసూళ్లు




**న్యూఢిల్లీ, జూన్ 1:** వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు గత నెల లక్ష కోట్ల రూపాయలను దాటాయి. రూ.1,00,289 కోట్లుగా నమోదైనట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ శనివారం తెలిపింది. నిరుడు మే నెలతో పోల్చితే ఇది ఎక్కువే అయినప్పటికీ.. ఈ ఏడాది ఏప్రిల్‌తో చూస్తే మాత్రం తక్కువే. గతేడాది మే నెలలో రూ.94,016 కోట్లుగా ఉన్న జీఎస్టీ వసూళ్లు.. ఈ ఏప్రిల్‌లో గరిష్ఠ స్థాయిలో రూ.1,13,865 కోట్లుగా ఉన్నాయి. కాగా, జీఎస్టీ ఆదాయం లక్ష కోట్లకుపైగా నమోదు కావడం వరుసగా ఇది మూడో నెల. మార్చి నెల జీఎస్టీ వసూళ్లు రూ.1.06 లక్షల కోట్లుగా ఉన్నాయి. 2017 జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా జీఎస్టీ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. మే నెల వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ వాటా రూ.17,811 కోట్లుగా, రాష్ట్ర జీఎస్టీ రూ.24,462 కోట్లుగా, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ రూ.49,891 కోట్లుగా ఉన్నది. మరో రూ.8,125 కోట్లు సెస్సుగా ఉన్నది. మేలో గరిష్ఠంగా 72.45 లక్షల సమ్మరీ సేల్స్ రిటర్నులు లేదా జీఎస్టీఆర్-3బీ దాఖలు అవగా, ఏప్రిల్‌లో 72.13 లక్షలే వచ్చాయి. ఇదిలావుంటే ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలలకుగాను రూ.18,934 కోట్లను రాష్ట్రాలకు జీఎస్టీ నష్టపరిహారంగా కేంద్రం విడుదల చేసింది. డజనుకుపైగా కేంద్ర, రాష్ట్రాల పన్నులను విలీనం చేసి ఒకే దేశం.. ఒకే మార్కెట్.. ఒకే పన్ను నినాదంతో జీఎస్టీని పరిచయం చేసిన విషయం తెలిసిందే.

# భారత్‌కు జీఎస్పీ హోదా రద్దు

**అమెరికా నిర్ణయం.. ఈ నెల 5 నుంచి అమల్లోకి**

**రూ.39 వేల కోట్ల ఎగుమతులపై ప్రభావం**



**వాషింగ్టన్, జూన్ 1:** అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. అన్నంత పనీ చేశారు. భారత్‌కున్న వాణిజ్య ప్రాధాన్య హోదా (జీఎస్పీ-జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్స్)ను అమెరికా వెనుకకు తీసుకున్నది. ఈ నెల 5 నుంచే ఈ నిర్ణయం అమల్లోకి రానున్నది. దీంతో అమెరికాకు జరుగుతున్న భారతీయ ఎగుమతుల్లో జీఎస్పీ కింద ఉన్న దాదాపు రూ.39 వేల కోట్ల (5.6 బిలియన్ డాలర్లు) విలువైన ఎగుమతులపై ప్రభావం పడనున్నది. వీటికి అందే వాణిజ్య రాయితీలు దూరం కానున్నాయి. జీఎస్పీ అన్నది అమెరికా అతిపెద్ద, అత్యంత పాత వాణిజ్య ప్రాధాన్య పథకం. ఈ హోదా ఉన్న దేశాల నుంచి తమ దేశంలోకి వచ్చే వేలాది ఉత్పత్తులకు అమెరికా పన్ను మినహాయింపు ఇస్తూంటుంది. ఆర్థికంగా వెనుకబడిన, బలహీన దేశాలకు అగ్రరాజ్యం తన వంతుగా అందించే సాయమిది. భారత్‌కు ఇచ్చిన జీఎస్పీ హోదాను వెనుకకు తీసుకుంటున్నట్లు ఈ ఏడాది మార్చి 4న ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. గత నెల 3తో 60 రోజుల నోటీసు కాలం కూడా పూర్తయ్యింది. అయితే లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా.. ట్రంప్ నిర్ణయాన్ని వాయిదా వేశారు. ఈ క్రమంలోనే గురువారం నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో.. శుక్రవారం భారత్‌కున్న జీఎస్పీ హోదాను ట్రంప్ సర్కారు రద్దు చేసింది.

### అసలేంటీ జీఎస్పీ?

పేద దేశాలు, అభివృద్ధిలో వెనుకబడిన దేశాలకు అమెరికా వాణిజ్యపరంగా ఇచ్చిన భరోసానే జీఎస్పీ. అమెరికాకు ఎగుమతులు చేస్తున్న దేశాలకు జీఎస్పీ కింద పన్ను మినహాయింపులు లభిస్తాయి. ఇలా భారత్‌కు 5.6 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులపై రాయితీలు దక్కుతున్నాయి. ఇప్పుడు ఇవన్నీ కూడా దూరం కానున్నాయి. కెమికల్స్, ఇంజినీరింగ్‌తోపాటు వ్యవసాయ రంగంలోని పశు సంరక్షణ, చేపలు తదితర సముద్ర ఉత్పత్తులు, మాంసం, హస్తకళల ఉత్పత్తులు భారత్ నుంచి జీఎస్పీలో ఉన్నాయి. ఈ ఎగుమతులకు పన్నులు పడటం లేదు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 120దాకా దేశాలకు జీఎస్పీ ప్రయోజనాలు అందుతున్నాయి. ఇందులో భారత్, బ్రెజిల్ దేశాలకే ఎక్కువ లబ్ధి చేకూరింది. ఇక చైనా మరికొన్ని అగ్రదేశాలకు జీఎస్పీ అర్హత లేదు. జీఎస్పీలోని దేశాలు, ఉత్పత్తులను ఏటేటా అమెరికా సవరిస్తూ ఉంటుంది.

### అమెరికాతో కలిసి పనిచేస్తాం: భారత్

అమెరికాతో కలిసి పనిచేస్తామని, ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకుంటామని భారత్ స్పష్టం చేసింది. తాజా నిర్ణయం దురదృష్టకరంగానే అభివర్ణించిన కేంద్రం.. ఈ నిర్ణయం వల్ల ఆందోళన కలిగించే స్థాయిలో నష్టం ఏమీ ఉండబోదన్న ధీమాను వ్యక్తం చేసింది. కాగా, గతేడాది అమెరికాకు భారత్ నుంచి జరిగిన ఎగుమతుల్లో 5.6 బిలియన్ డాలర్ల విలువైన వాటిపై రాయితీలు దక్కాయని, వీటి విలువ 190 మిలియన్ డాలర్లుగా ఉందని వాణిజ్య కార్యదర్శి అనుప్ వాధవాన్ చెబుతున్నారు. జీఎస్పీ కింద దాదాపు 2,000 ఉత్పత్తులకు పన్ను రాయితీ లభిస్తున్నది. ఆటో కంపోనెంట్స్, టెక్స్‌టైల్ మెటీరియల్స్ వంటి వాటికీ పన్నుల నుంచి మినహాయింపు లభిస్తున్నది.

### ఎగుమతులపై ప్రభావం: కాంగ్రెస్

అమెరికా తీసుకున్న నిర్ణయం.. భారతీయ ఎగుమతులను ప్రభావితం చేస్తున్నదని కాంగ్రెస్ ప్రధాన అధికార ప్రతినిధి రణ్‌దీప్ సుర్జేవాలా ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇరాన్ నుంచి ముడి చమురు కొనుగోళ్లపై నిషేధం విధించి భారత్‌ను దెబ్బతీసిన అమెరికా.. ఇప్పుడు జీఎస్పీ హోదాను రద్దు చేసి మరో దెబ్బ వేసిందన్నారు. వెంటనే దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించాలని, ఈ పరిణామాలను ఎలా ఎదుర్కోగలమో జాతినుద్దేశించి సమగ్రంగా వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. ట్రంప్ దూకుడుతో భారత్‌కు నష్టం వాటిల్లుతున్నా.. కేంద్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోవడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు.

# ఆటో.. రివర్స్ గేర్



- క్షీణించిన మే నెల అమ్మకాలు
- 28 శాతం వరకు పడిపోయిన కార్ల సేల్స్

**న్యూఢిల్లీ, జూన్ 1:** దేశీయ ఆటో రంగం రివర్స్ గేర్‌లో పడింది. గత నెల అటు కార్లు, ఇటు టూవీలర్ల విక్రయాలు పడిపోయాయి. మారుతి సుజుకీ, టాటా మోటార్స్, మహీంద్రా, టయోటా, హోండా కార్ల అమ్మకాలు గతంతో పోల్చితే 28 శాతం వరకు క్షీణించాయి. మే నెలలో 22 శాతం విక్రయాలు పతనమైనట్లు మారుతి సుజుకీ శనివారం తెలిపింది. ఈసారి 1,34,641 యూనిట్ల అమ్మకాలే జరిగాయని, పోయినసారి మేలో 1,72,512 యూనిట్ల విక్రయాలు అయ్యాయని వివరించింది. దేశీయ అమ్మకాలు 23.1 శాతం పడిపోయి 1,25,552 యూనిట్లుగా ఉన్నాయి. ఇక టాటా మోటార్స్ అమ్మకాలూ 26 శాతం దిగజారాయి. దేశీయంగా పోయినసారి 54,290 కార్లు అమ్ముడైతే, ఈసారి 40,155 యూనిట్లకే పరిమితమైంది. మహీంద్రా అమ్మకాలూ 3 శాతం పడిపోయి 45,421 యూనిట్లుగా ఉన్నాయి. నిరుడు మే నెలలో 46,848 కార్లను విక్రయించింది. అలాగే టయోటా కిర్లోస్కర్ సైతం తమ అమ్మకాలు గతంతో పోల్చితే 6 శాతం క్షీణించినట్లు వెల్లడించింది. ఈ మే నెలలో 13,066 యూనిట్లు అమ్మితే.. నిరుడు మేలో 13,940 యూనిట్లు విక్రయించామని పేర్కొన్నది. హోండా కార్ల అమ్మకాలైతే 28 శాతం క్షీణించాయి. పోయినసారి 15,864 యూనిట్ల విక్రయాలు జరుగగా, ఈసారి 11,442 యూనిట్లతోనే సరిపెట్టుకున్నది. ద్విచక్ర వాహనాల విభాగంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాలూ పడిపోయాయి. 16.5 శాతం క్షీణించి 62,371 యూనిట్లుగా ఉన్నాయి. గతేడాది 74,697 యూనిట్లుగా ఉన్నట్లు సంస్థ తెలిపింది. కాగా, పెరుగుతున్న ఇంధన ధరలు, నగదు కొరత, ప్రతికూల దేశ, విదేశీ పరిస్థితులు, అధిక ధరలు మార్కెట్‌ను దెబ్బతీశాయని ఆయా సంస్థలు ట్రేడింగ్ సరళిపై అభిప్రాయపడ్డాయి.

# ఉద్యోగాల్ని పెంచుతా

## ఎంఎస్‌ఎంఈ రంగాన్ని బలపరుస్తా.. మంత్రి నితిన్ గడ్కరీ ధీమా

**నాగ్‌పూర్, జూన్ 1:** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్‌ఎంఈ)ల్లో ఉద్యోగావకాశాలను పెంపొందించేందుకు కృషి చేస్తానని ఆ రంగానికి నూతన మంత్రిగా నియమితులైన నితిన్ గడ్కరీ అన్నారు. రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రిగా కూడా ఉన్న గడ్కరీ.. శనివారం ఇక్కడి తన నివాసంలో విలేఖరులతో మాట్లాడారు. ఎంఎస్‌ఎంఈ రంగం అత్యంత కీలకమైనదని, దేశ వృద్ధిరేటు, ఉద్యోగ సామర్థ్యాలు దీనిపై ఆధారపడ్డాయని గుర్తుచేశారు. ఈ రంగంలో ఉద్యోగావకాశాల్ని పెంచాలన్నదే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్ష అన్న ఆయన మోదీ కలను సాకారం చేస్తానన్న ధీమాను వ్యక్తం చేశారు. ఇక రాబోయే ఏడాదిన్నర కాలంలో రోజూ 40 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. మరోసారి రోడ్డు రవాణా బాధ్యతలు తనకు అప్పగించడంపట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. వచ్చే ఐదేండ్లలో మౌలిక సదుపాయాలను పెంచుతానన్నారు.



నాగ్‌పూర్‌లో తన మద్దతుదారులకు అభివాదం చేస్తున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ


**www.avinashreddy.com**

రెడ్డి వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: 690, RoadNo.3, BanjaraHills, Hyd.
Tuesday Holiday, Timings: 10 AM to 5 PM, avinash11818@gmail.com
**93933 11818**

**వధువు కావలెను**

★ Reddy MBBS, MS, 26, 5'11", Rich Family, Handsome. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE, MS, 29, 5'9", SWE, H1, USA, 6 Crores. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy Business, BE, MBA, 27, 6'1",40 Crores, Handsome. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy (Now Hyd) Canada, BE, 29, 5'9", Software, 75K Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE M.Tech, 30, 5'8", 9 L P/A, Handsome. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy PG Doctor (Radiology), 28, 5'11", 10 Crores. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

**వరుడు కావలెను**

★ Reddy BE, MBA, 27, 5'7", Hyd, Very Rich, Fair. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com


★ Reddy BE (IIT), MBA USA, 27, 5'5", 150K, H1, 10 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy MahaboobNagar, BE, 25, 5'4" , Fair, Rich. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy Divorce, MBBS, 15 Crores, 25, 5'4", Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE, 23, 5'5" SWE, Very Rich Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy Telangana BE, 25, 5'4", 2 Crores, Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
తెలంగాణ రెడ్డి
వివాహ సంబంధాలకు సంప్రదించండి
D.V. Koti Reddy
690, Road No-3, BanjaraHills HYDERABAD
**98480 11818**

★ Reddy BE M Tech , 28, 12 L P/A, 6 Crores, Hyderabad. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE, 27, 5'11" , Sr Manager, 7.2L P/A, Hyd, Handsome. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE,MS, 26, 5'9", SWE, 75K, H1, USA, Handsome. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy Divorce, 35, 6' BE, Business, Rich, Handsome. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE, MS, Ph.D, 32, 5'11", 110K, H1, USA. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy Residency Doctor, USA, 30, 5'11", 5 Crores, H1 Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy MahaboobNagar, BE, MS, 26, 5'8", 150 K, H1, USA Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy Canada, BE, 29, 5'9", Handsome. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

★ Reddy BE, MBA 26, 5'3", 3.5 Crores, Hyderabad. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE, MS, 29, 5'2" H1,110 K, SWE, Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy MBBS, 24, 5'3", 20 Crores, Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy B Arch, 25, 5'5", Architect, Hyd, Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE, 24, 5'5", Hyderabad, Fair & slim, USA. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE, MS 25, 5'5", Software, 3 Crores, Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy BE, 24, 5'5", 2 Crores, Fair & Slim, Hyd. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

★ Reddy Motati, BE,MS, 26, 5'7", 10 Crores, Hyderabad. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com



**కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో**

అన్ని కులముల డాక్టర్స్/ఇంజనీర్స్/Govt. Job/NRI/Business/Pharmacy/MBA/MCA/B.Ed/ప్రథమ మరియు డైవర్సీ/విడో సరైన జీవిత భాగస్వామి కొరకు సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో, P.No.178/1, రోడ్ నెం.6, ఎం.జె. కాలనీ (హనుమాన్ టెంపుల్, నియర్ గాయత్రినగర్), మౌళాలి, హైదరాబాద్-40, ఫోన్: 9100357969, 8106303155, 9640876803, 9391265304, 9392493009



కోట్ల శ్రీనివాస్

**వధువు కావలెను**

★ రజక: 30/5'9"/MS/Australia/SWE/3 Lakh PM వరునికి B.Tech/M.Tech వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9392493009, 9100357969

★ రజక: 31/5'5"/MBA/SWE 90,000/- PM వరునికి Degree/PG వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9392493009, 9100357969

★ మేరు/దర్జీ:43/5'6"/LLB/డైవర్సీ వరునికి Degree/PG వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9392493009, 9100357969

★ రజక: 29/5'11"/B.Tech/MS/USA/100K వరునికి B.Tech/MS/USA వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9100357969, 9100357969

★ అన్ని కులముల వధూ వరుల వివాహ సంబంధాలకై సంప్ర: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9392453009, 9100357969

★ CAST No BAR: (డైవర్సీ) 49/LLB/వరునికి Degree/PG వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9392493009, 9100357969

★ పద్మశాలి:31/5'9"/MBA/9 Lakhs PA వరునికి Degree/PG వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9100357969, 9392493009

★ రజక: 30/5'7"/M.Tech/35,000/- PM Govt. జాబ్ వరునికి B.Tech/M.Tech/SWE వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9100357969, 9392493009

★ రజక:28/5'5"/B.Tech(IIM)/30 Lakhs P/A వరునికి Degree/PG అందమైన వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9100357969, 9392493009

★ రజక:33/MSC/5'9"/VROవరునికి Degree/PG/ వెల్‌సెటిల్డ్ వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9100357969, 9392493009

**వరుడు కావలెను**

★ రజక: 24, 5'2", M-Tech వధువుకు M.Tech/Govt.Job/Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★ రజక:31,5'1"/MBA/డైవర్సీ/26000 P/M వధువుకు MBA/డిగ్రీ/ PG/ Good Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9392493009/9100357969

★ రజక: 24, 5'4", BCS/20,000 P/M Chennai వధువుకు డిగ్రీ/ PG/Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★ నాయుడు: 25, 5'5", MBA/ 20,000 P/M వధువుకు MBA/PG/Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★ రజక:24, 5'4", BSc(Nursing)/NALGONDA వధువుకు డిగ్రీ/PG/ Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★ రజక:26, 5'4", B.Com వధువుకు డిగ్రీ/PG/Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★ రజక: 25, 5'5", MS/USA Now in Hyd వధువుకు MS/USA/Hyd వరుడు కావలెను.కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★ రజక: 23/5'6"/Doctor Of Pharmacy/ వధువుకు MS/USA/ వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★ క్రిస్టియన్ వధూవరుల వివాహ సంబంధాల కొరకు సంప్రదించండి. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★ రజక:32/B.Tech/SWE/ డైవర్స్/ వధువుకు వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155/ 9392493009/ 9391265304





దేశిరెడ్డి శోభారెడ్డి, MBA

**శక్తి శ్రీ రెడ్డి మ్యారేజ్ హెల్ప్ లైన్**

ఉన్నత విద్య వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి
Flat No. 201, 2nd Floor,Sheshadri Heights Apartment
Opp: SLMS Hospital, Nagole "X" Road, Hyderabad.
నోట్: మా కార్యాలయం నందు ప్రతి ఆదివారం ముందుగా రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి అపాయింట్‌మెంట్ తీసుకున్నవారికి పెళ్ళిచూపులు ఏర్పాటు చేయబడును.
**73968 91999**

**వధువు కావలెను**

1. రెడ్డి డాక్టర్: USA, MS, Neurologist, 29Y; 5'8"H; Fair గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

2. రెడ్డి : USA, SWE; MS; H1B; 25Y; 5'11"H; /20Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

3. రెడ్డి : USA, SWE; MS; 30Y; 6'0"H; Fair గల వరుడుకి వధువు కావలెను. 9398618816.

4. రెడ్డి : USA, SWE; Green Card Holder/; 32Y; 5'8"H; Fair/5Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

5. రెడ్డి : USA, SWE, MS; H1B; 32Y; 5'9"H;H1B/8Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

6. రెడ్డి : USA, MS; I140; 31Y; 5'9"H/Fair/10Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

7. రెడ్డి : USA, MS; H1B; 30Y; 5'10"H/Fair/8Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

8. రెడ్డి : USA,MS, SWE, H1B, Fair/ 32Y; 5'7"H/5Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

9. రెడ్డి : USA, MS; SWE;H1B 33Y; 5'11"H/Fair/6Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

10. శాతాని : USA, SWE/ H1B; MS; 28Y; 5'8"H; Fair/2Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

11. రెడ్డి డాక్టర్: MBBS; 32Y; 5'6"H; Fair గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

12. రెడ్డి డాక్టర్: MD (General Physician); 28Y; 5.8H; Fair గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

13. రెడ్డి: బిజినెస్‌మేన్; 31Y; 5'11"H; Fair; 50 Cr Property గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

14. రెడ్డి: PG Job Holder; 31Y; 5'7"H; Fair; 15L P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

15. రెడ్డి: M.Tech Bits Pilani; SWE; 30Y; 5'9"H; Fair; 10L P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

16. రెడ్డి: బిజినెస్; 39Y; 5'10"H గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

17. రెడ్డి: Job Holder; 31Y; 5'10"H గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

18. రెడ్డి: 2nd Marriage; MS; Dubai; 33Y; 5'11"H; 30 Cr Property గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

**రిజిస్ట్రేషన్ ఫీజు రూ.1000/- మాత్రమే**
**93986 18816**

**వరుడు కావలెను**

1. రెడ్డి: B.Tech; 26Y; 5'3"H; Fair, 2 Cr Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

2. రెడ్డి: B.Tech; SWE; 27Y; 5'4"H; Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

3. రెడ్డి: USA; MS; SWE; 29Y; 5'4"H; Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

4. రెడ్డి: USA; MS; SWE; 26Y; 5'5"H; Fair; 10 Cr Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

5. శాతాని: USA; MS; SWE; SWE; 33Y; 5'4"H; Fair గల వధువుకి కుల పట్టింపులేని వరుడు కావలెను. 7396891999

6. రెడ్డి: USA; MS; SWE; 26Y; 5'4"H; Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

7. రెడ్డి: USA; MS; SWE; 28Y; 5'7"H; Fair; 2 Cr Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

8. రెడ్డి: USA; MS; H1B; SWE; 25Y; 5'2"H గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

9. రెడ్డి: 29, 5'6", B.Tech, SWE, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

10. రెడ్డి: 30, 5'5", MCA, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

11. రెడ్డి: 25, 5'6", B.Tech, 10 Cr, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

12. రెడ్డి: 25, 5'4", B.Tech, SWE, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

13. రెడ్డి: 24, 5'4", MBA, Job Holder, 5 CR, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

14. రెడ్డి: 27, 5'5", B.Tech, SWE, Infosys, 2 Cr, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

15. రెడ్డి: 31, 5'4", MCA, Govt Job, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

16. రెడ్డి: 27, 5'4", B.Tech, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999


17. రెడ్డి: 32, 5'3", MS, 1 Cr, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

18. రెడ్డి: 26, 5'2", M.Tech, 3 Cr, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999



**వెంకటేశ్వర మ్యారేజ్ లైన్స్**

మున్నూరు కాపు స్పెషల్
అన్ని కులములు 1వ, 2వ, లేట్ /India/Abroad
కొలిశెట్టి సోమయ్య నాయుడు
Head Office: అల్కాపురి, నాగోల్, హైదరాబాద్
9247523555/9666160907/040-48509994
Branch Office: RTC 'X' Road, Piller No.3
7093499919/8639065571/040-40032881



**అమ్మాయిలు**

★ మున్నూరు కాపు: 25y, 5'3", Fair MBBS (PG) Doctor Well Settled, అమ్మాయికి Dr. అబ్బాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 35y, 5'3", Fair MBBS MD Medical Doctor - USA Citizen & 1,50,000/PA USA, Dr, SWE Citizen అబ్బాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 23y, 5'6", Fair B-Tech [ECE] Sr.SWE HYD 12 Lakhs/PA, Settled అమ్మాయికి అబ్బాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 28y, 5'7", Good Looking B-Tech SAP Developer-Hyd 14 Lakhs/PA, 1Cr అమ్మాయికి అబ్బాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 28y, 5'4", Fair B-Tech Central Govt Employ (Bank) 70,000 P/M 15 Lakhs అమ్మాయికి అబ్బాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 30y, 5'7", Fair B-Tech,MS-USA, SWE-USA, 100k, Well Settled అమ్మాయికి USA అబ్బాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 28y, 5'6", Fair B-Tech, MS-USA, SWE-USA, 90 K అమ్మాయికి USA, అబ్బాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 22y, 5'5", Fair Good Looking SWE-HYD, 50,000/-PM, 50 Lakhs అమ్మాయికి అబ్బాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 25y, 5'11", Fair Good Looking BE Computer Own Company [SWE], Bangalore 3 Cr అమ్మాయికి అబ్బాయి కావలెను. 7093499919

★ రెండో పెళ్ళి మున్నూరు కాపు: 32y, 5'3", Fair B-Tech, MNC Emp/14,000 P/M అమ్మాయికి అబ్బాయి కావలెను. 7093499919

**అబ్బాయిలు**

★ మున్నూరు కాపు: 31y, 5'8", Fair B-Tech, MS USA, SWE USA, 120K 10Cr అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 30y, 6'1", Fair B-Tech, MS USA, SWE USA, 6 Lakhs P/M (Green Card in process), 5 Cr అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 28y, 5'7", Fair B-Tech, MS USA, Sr.SWE USA, 1.10K 6Cr అబ్బాయికి అమ్మాయి కావలెను.. 7093499919

★ మున్నూరు కాపు:29y, 6'0", Fair, B-Tech, MBA, Govt Emp (SBI Deputy Manager), 8 Lakhs/PA, 5Cr ఆస్తి గల అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 29y, 5'9", Fair M-Tech, SWE HYD, 8LAC'S/PA 15Cr ఆస్తి గల అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 29y, 5'10", Fair B-Tech, SWE Australia 60 K $P/A, 50Cr ఆస్తి గల అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 30y, 5'8", Fair B-Tech, MBA, SWE HYD, 10LAC'S/PA 5Cr ఆస్తి గల అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 30y, 5'9", Fair MBBS MD Radiologist, Doctor, అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★ మున్నూరు కాపు: 30y, 5'8", Fair MBBS, MD General DM (Neurology) 1st year super Specialty Course, 1 Lakhs/PM, 2Cr ఆస్తి గల అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★ రెండో పెళ్ళి మున్నూరు కాపు: 39y, 5'7", Fair B-Tech, SWE HYD, 5Cr 40K ఆస్తి గల అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.



భారతదేశంలోనే అభివృద్ధిలో
ప్రథమ రాష్ట్రంగా నిలువబోతున్న
బంగారు తెలంగాణ కొరకై
భగీరథ ప్రయత్నంలో శక్తివంచన
లేకుండా కృషిచేస్తున్న మహామనిషి
గౌ॥ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి,
రాష్ట్ర ప్రజలకు తెలంగాణ
రాష్ట్ర అవతరణ దినోత్సవ
శుభాకాంక్షలు.



NAVAYUGA


## Navayuga Engineering Company Ltd.

An ISO 9001- 2008 (QMS), ISO 14001-2004(EMS) & IS 18001-2007 (OHSMS) COMPANY

**SPECIAL FOUNDATIONS / MARINE STRUCTURES / IRRIGATION**
**PORTS / POWER/DAMS/ ROADS / BRIDGES / METROS/ SEZs**

Corp. Office: 379, Road No. 10, Jubilee Hills, Hyderabad- 500 033.
Tel: + 91-40-44557789, Fax: 040-23337789, E-mail:nec@navayuga.com

నమస్తే తెలంగాణ
# జిందగీ
ఆదివారం 2 జూన్ 2019 WWW. NTNEWS.COM /nt.zindagi



## వ్యక్తిత్వమే అసలైన అందం

**నేటి కాలంలో చాలామంది అందంగా లేమని మనోవేదనకు గురవుతుంటారు. తోటివారు తమకన్నా అందంగా ఉన్నారని ఆత్మన్యూనతకు లోనవుతారు. ఇలాంటి తరుణంలో సినీ నటి కాజల్ ఓ ఆసక్తికరమైన సందేశాన్ని ఇచ్చింది.**

ఇప్పుడు అంతా శారీరక ప్రదర్శన కీలక పాత్ర పోషిస్తున్నది. మనుషులను మనసులను కాకుండా మొహాలను చూసి అభిమానం పెంచుకునే రోజులు నడుస్తున్నాయి. సెలబ్రిటీల మీద ఇలాంటి అభిమానం పెంచుకోవడానికి కారణం వారి అందం. మేకప్ వల్ల అందం రాదు, వ్యక్తిత్వం వల్ల అందం వస్తుందనీ, మేకప్ వల్ల వచ్చేవి కృత్రిమమైన అందాలే అని కాజల్ అంటున్నది. సినిమాల్లో తన అందాలతో అలరించే ఈ నటి మేకప్ లేకుండా ఉన్న ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి సుదీర్ఘ సందేశాన్ని జోడించింది. అదేంటంటే 'జనాలు తమని తాము కనుగొనలేరు. ఎందుకంటే అందం, గ్లామర్ అనే ఎలివేషన్ ప్రపంచంలో ఉన్నాం. సోషల్ మీడియా చెప్పేదే నిజం అని జనాల అభిప్రాయం. వందల కోట్ల డబ్బుని సౌందర్య సాధనాల కోసం, బ్యూటీ ఉత్పత్తుల కోసం ఖర్చు చేస్తున్నాం. అందం అనే పిచ్చి అన్ని చోట్లా ఉంది. మనం అసలైన ఆనందం పొందేది నిజాన్ని బయటకు చూపించినప్పుడే. మేకప్ వల్ల వచ్చే అందం బయటకు చూపించేది మాత్రమే. అది మన క్యారెక్టర్‌ను బయటకు చెబుతుందా? నిజమైన అందం మనం అంతర్గతంగా ఎంత లవ్‌లీగా ఉంటామో దాని వల్ల వస్తుంది' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఆమె పోస్ట్ చేసిన ఫొటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి.



**'తెలుగు సినిమా మేకింగ్ మారింది.. సాంకేతికత విషయంలోనూ ముందున్నాం, కథలు మారిపోయాయి. ట్రెండ్ మారింది.. ప్రేక్షకుల అభిరుచిలోనూ మార్పులొచ్చాయి. దానికి అనుగుణంగానే రొమాన్స్ సీన్‌ల చిత్రీకరణలో గాఢతను చూపించడానికి కథ డిమాండ్‌ను బట్టి లిప్‌లాక్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు' అంటున్నాడు కథానాయకుడు కార్తికేయ. 'ఆర్ఎక్స్ 100' చిత్రంతో కథానాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఈ యంగ్‌హీరో ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. 'ఆర్ఎక్స్ 100' విజయం తరువాత కార్తికేయ నటించిన తాజాచిత్రం 'హిప్పీ' ఈ నెల 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా 'కార్తికేయ' నమస్తే తెలంగాణతో పంచుకున్న విశేషాలివి.**

# విలన్‌గా ఇష్టపడి చేశాను!



- **'ఆర్ఎక్స్ 100'తో వచ్చిన గుర్తింపు.. ఇప్పుడు వరుస సినిమాలు.. ఎలా ఉంది ఈ ప్రయాణం?**
- ఇప్పటికీ ఇది నిజమేనా! అనిపిస్తుంది. ఇంతకు ముందు హీరోలు అంటే ఎలా ఉంటారు.. ఎక్కడ ఉంటారు? మన లాగే ఉంటారా.. మనం తినే ఆహారమే తింటారా? అనుకునేవాడ్ని. ఈ రోజుకూ నన్ను నేను నమ్మలేకపోతున్నాను. నాతో సెల్ఫీలు అంటే కొత్తగా అనిపిస్తుంది. ఇప్పటికీ నాకు నేను హీరోలా అనిపించడం లేదు. అయితే ఇప్పుడు నా నిర్ణయాలు నేను సొంతంగా తీసుకుంటున్నాను. డబ్బు కోసం తల్లిదండ్రుల మీద ఆధారపడడం లేదు. నచ్చిన కథలు ఎంపికచేసుకునే స్థాయి వచ్చింది.



- **'హిప్పీ'గా వస్తున్నారు ఎలాంటి సినిమా ఇది?**
- 'ఆర్ఎక్స్ 100'కు పూర్తి భిన్నమైన సినిమా 'హిప్పీ'. వెంటనే మళ్ళీ 'ఆర్ఎక్స్ 100' తరహా కథలో నటిస్తే రొటీన్ అయిపోతుందని వైవిధ్యమైన కథ కోసం ఎదురుచూసున్న తరుణంలో విన్న కథ 'హిప్పీ'. వినగానే నచ్చింది. తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకంతో ఒప్పుకున్నాను.
- **'హిప్పీ'లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**
- బాక్సర్‌గా నటిస్తున్నాను. అలా అని పూర్తి బాక్సింగ్ నేపథ్యంలో కొనసాగే సినిమా కాదు. రొమాంటిక్ లవ్‌స్టోరీ. ఇందులో నా ఆహార్యం కూడా పూర్తి ఆధునికంగా ఉంటుంది. మనసుకు నచ్చింది చేసుకుంటూ వెళ్లే కుర్రాడి కథ ఇది.
- **ప్లేబాయ్‌గా కనిపిస్తున్నారు? 'ఆర్ఎక్స్ 100' తరహాలో 'హిప్పీ'లో కూడా లిప్‌లాక్‌లు, బోల్డ్ సన్నివేశాలు ఉన్నాయనిపిస్తుంది?**
- ప్లేబాయ్ కాదు. మనసులో ఏదీ దాచుకోకుండా వెంటనే ఆ భావోద్వేగాన్ని వ్యక్తీకరించే పాత్ర. ఈ సినిమాలో కూడా రొమాన్స్ ఉంటుంది. కానీ, ఆర్ఎక్స్ 100 సినిమాలో ఉండే పరిస్థితులు, ఈ సినిమాలో కథ డిమాండ్ చేసే పరిస్థితులు వేరుగా ఉంటాయి. యూత్‌ఫుల్ సినిమా తెరకెక్కిస్తున్నప్పుడు ఆ కథ ప్రకారం ప్రేమికుల మధ్య ప్రేమలోని గాఢతను తెలియజేయడానికి పాత సినిమాల్లో అయితే పూలు ఊపడం, గొడుగు చూపించడం, పక్షులు ముద్దుపెట్టుకోవడం చూపించేవారు. ఇప్పుడు అలా చూపిస్తే చూడరు. సినిమా రంగంలో అన్నీ మారుతున్నాయి. మేకింగ్ మారింది, సాంకేతికత మారింది అందుకే ట్రెండ్‌ను బట్టి రొమాంటిక్ సన్నివేశాలు చిత్రీకరించే విధానం కూడా మారింది. 'హిప్పీ' కథ ప్రతి విషయంలో ఆధునికంగా, సహజత్వానికి దగ్గరగా చిత్రీకరించాం.

**మీరు హీరోగా నటిస్తే లిప్‌లాక్‌లు ఉండాల్సిందేనా?**

అలా అని ఏమీ లేదు. కథ, సన్నివేశం డిమాండ్ మేరకు మాత్రమే నా సినిమాల్లో కూడా లిప్‌లాక్‌లు ఉంటాయి. ప్రతి కథలో అలాంటి అవసరం ఉండకపోవచ్చు. కథకు అవసరం లేకపోయినా అలాంటి సన్నివేశాలు పెడితే ప్రేక్షకులు చూడరు.

- **'ఆర్ఎక్స్ 100, అర్జున్‌రెడ్డి సినిమాలతో సినిమాల్లో లిప్ లాక్‌లు, సెక్స్ సన్నివేశాలు అవసరం లేకపోయినా చిత్రీకరిస్తున్నారని ఇటీవల సెన్సారు బోర్డు సభ్యురాలు జీవిత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో మీరు ఏకీభవిస్తారా?**
- తప్పకుండా.. జీవిత గారు చెప్పింది నిజమే. కేవలం సినిమాల్లో అలాంటి సన్నివేశాలు ఉంటేనే సినిమాలు విజయం సాధిస్తాయనే భ్రమలో ఉంటున్నారు.ఆ సినిమాలు కేవలం వాటి వల్ల హిట్ కాలేదు. మంచి సినిమాలు తీయండి అనేది ఆమె మాటల్లోని ఉద్దేశం. ఎందుకంటే అర్జున్‌రెడ్డి, ఆర్ఎక్స్ 100 తర్వాత కంటెంట్ లేకుండా కేవలం ఆ సన్నివేశాలతోనే చాలా చిత్రాలు వచ్చాయి. అందులో ఏదీ విజయం సాధించలేదు.
- **చిన్నప్పటి నుండి హీరో అవ్వాలని కోరిక ఉండేదా?**
- హీరో కావాలనేది నా డ్రీమ్. ఎడ్యుకేషన్ బ్యాక్‌గ్రౌండ్ నుంచి రావడంతో ఇంట్లో చదువు విషయంలో ఎంతో కఠినంగా ఉండేవారు. నన్ను ఒక మంచి విద్యావంతుడిగా చూడాలనేది అమ్మానాన్నల కోరిక. నాకు మాత్రం సినిమా అంటే ఆసక్తి పోలేదు. బి.టెక్ తర్వాత హీరో కావాలని నిర్ణయించుకున్నాను. ప్రయత్నాలు మొదలుపెట్టాను.

**'గుణ 369' ఎలా ఉంటుంది?**

ఇప్పటి వరకు నాకు తెలిసి తెలుగు సినీ పరిశ్రమలో ఎవ్వరూ టచ్ చేయని విభిన్నమైన కథాంశంతో దర్శకుడు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. 'ఆర్ఎక్స్ 100' సినిమాలా 'గుణ 369' కూడా నా కెరీర్‌లో మరో కల్ట్ సినిమా అవుతుంది.

- **ఆర్ఎక్స్ 100 బ్లాక్‌బస్టర్ అవుతుందని ఊహించారా?**
- విభిన్నమైన సినిమా చేస్తున్నామనే నమ్మకం ఉండేది. అయితే ఎవరూ ఊహించని స్థాయిలో సంచలన విజయం సాధించింది.
- **నాని 'గ్యాంగ్‌లీడర్' చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్నారని తెలిసింది? సోలో హీరోగా కెరీర్ సాఫీగా సాగిపోతున్న సమయంలో విలన్‌గా చేయడానికి కారణం?**
- హీరోగానే చేయాలి, మార్కెట్‌ను పెంచుకోవాలి అనే మైండ్ సెట్ కాదు నాది. నటుడిగా నా మీద అందరికీ గౌరవం రావాలంటే విభిన్నమైన పాత్రలు చేసి, నటుడిగా నన్ను నేను నిరూపించుకోవాలి. అందుకే 'గ్యాంగ్‌లీడర్'లో నా పాత్ర నచ్చి విలన్‌గా చేయడానికి రెడీ అయ్యాను. సినిమాలో నా పాత్ర నెగెటివ్‌గా కనిపించినా విడుదల తరువాత అది నా కెరీర్‌కు పాజిటివ్ ఎనర్జీనిస్తుంది. కథ, నా పాత్ర నచ్చడంతో నాకు ఇష్టమైన హీరో నాని, దర్శకుడు విక్రమ్ కుమార్‌లతో పనిచేయడం నాకెంతో కిక్ నిచ్చింది.
- **విలన్‌గా మరిన్ని అవకాశాలు వస్తే?**
- ఆ పాత్ర నన్ను మెప్పించగలిగితే తప్పకుండా చేస్తాను. 'గ్యాంగ్‌లీడర్'లా కాంబినేషన్ కూడా ఉత్సుకత కలిగించే విధంగా ఉండాలి.
- **ఎటువంటి సినిమా నేపథ్యం లేకుండా హీరోగా వచ్చి గుర్తింపును నిలబెట్టుకోవడానికి కెరీర్‌ను ఎలా ప్లాన్ చేసుకుంటున్నారు?**
- ఈ స్థాయి వస్తుందని అనుకోలేదు. వచ్చిన తర్వాత కొంచెం తగ్గినా తట్టుకోలేను. అందుకే వైవిధ్యమైన కథలతో, ఆకట్టుకునే పాత్రలను ఎంచుకుని భవిష్యత్‌ను జాగ్రత్తగా ప్లాన్ చేసుకుంటున్నాను. ఒక సినిమాకు మరొక సినిమాకు సంబంధం లేకుండా అన్ని తరహా చిత్రాలూ చేయాలనుకుంటున్నాను.

...సినిమా డెస్క్ సిఎం. ప్రవీణ్

## బత్తాయి రసం.. బహు ప్రయోజనం

**ఎండ వేడికి శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంటుంది. ఈ సమస్య నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే ఎక్కువ మోతాదులో పండ్లు, పండ్ల రసాలు, మంచినీరు, మజ్జిగ తాగుతుండాలి. వీటితో పాటు బత్తాయి పండ్లు కూడాశరీరానికి మేలు చేస్తాయి. బత్తాయిలో ఉన్న పోషకాలే కాకుండా ఔషధ గుణాలు శరీరానికి మేలు చేస్తాయి.**

- ముఖ్యంగా బత్తాయిలోని ఆమ్లాలు శరీరంలో పేరుకున్న టాక్సిన్లను బయటకు పంపేందుకు దోహదపడుతాయి. ఇది జీర్ణ సమస్యలను నివారిస్తుంది. డయేరియా వల్ల కలిగే అలసటకి, నీరసానికి బత్తాయి రసం అద్భుతమైన మందు.
- మలబద్ధకంతో బాధపడేవారికి బత్తాయి రసంలో చిటికెడు ఉప్పు వేసి ఇస్తే ఫలితం ఉంటుంది. ఇందులోని పొటాషియం మూత్రపిండాలు, మూత్రాశయంలో వచ్చే ఇన్ఫెక్షన్లు తగ్గడానికి దోహదపడుతుంది.
- బత్తాయిలో పుష్కలంగా ఉండే విటమిన్ సి, స్కర్వీ వ్యాధి నివారణకు తోడ్పడుతుంది. చిగుళ్ల నుంచి రక్తం కారుతుంటే బత్తాయి రసంలో చిటికెడు బ్లాక్ సాల్టు కలిపి రాస్తే వెంటనే ఫలితం ఉంటుంది. ఫ్లూ వైరస్‌లతో బాధపడే వారికి ఈ రసం బాగా పని చేస్తుంది. వీటిలో సమృద్ధిగా ఉండే ఫ్లేవనాయిడ్లు అల్సర్‌ను తగ్గిస్తాయి.
- గర్భిణుల్లో శిశువు పెరుగుదలకు బత్తాయి రసంలో పోషకాలు అన్నీ దోహదపడుతాయి. ఇది రక్తవృద్ధికి రోగనిరోధక శక్తి పెరగడానికి ఉపయోగపడుతుంది. నరాల మీద ఒత్తిడిని తగ్గిస్తుంది. నరాల బలహీనతను కూడా నివారించే శక్తి ఇందులో ఉంటుంది.
- బత్తాయి రసంలో జీలకర్ర, అల్లంపొడి వేసుకుని తాగితే ఆస్తమా కారణంగా దగ్గుతో బాధపడే వారికి ఉపశమనంగా ఉంటుంది. ఇందులోని విటమిన్లు జుట్టు పెరుగుదలకు, చర్మ సౌందర్యానికి దోహదపడుతాయి.



## గృహిణులకు ఉపాధి మార్గం



**రెస్టారెంట్లు, హోటళ్ల నుంచి వచ్చిన ఆయా ఆహార పదార్థాలు తిని చాలామంది పలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. నాణ్యత, పరిశుభ్రత, రుచికరమైన ఆహారాన్ని అందించేందుకు బెంగళూరుకు చెందిన మహిళ ఓ స్టార్టప్‌ను ప్రారంభించి రెండు వేలమంది హోమ్ చెఫ్‌లకు ఉపాధి కల్పిస్తున్నది.**

పట్టణాల్లో నివసించే వారు ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఉద్యోగాలు, వ్యాపార కార్యకలాపాల్లో మునిగిపోతున్నారు. ఈ హడావిడిలో పడి చాలా మందికి వంట చేసుకునే తీరిక కూడా దొరకడం లేదు. తమకు కావాల్సిన ఆహారాన్ని ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసి, ఆకలి తీర్చుకుంటున్నారు. అలా తీసుకున్న ఆహారం వల్ల వారు పలు రుగ్మతల బారిన పడుతున్నారు. అటువంటి వారి సమస్యను పరిష్కరించేందుకు బెంగళూరుకు చెందిన రచనారావు అనే మహిళ వినూత్న ఆలోచన చేసింది. 2006లో బెంగళూరులోని ఐఐఎంలో ఎంబీఏ పూర్తి చేసింది. తన భర్త అఖిల్ సీతారామన్‌తోపాటు మరో స్నేహితుడు అనూప్ గోపీనాథ్‌లతో కలిసి ఓ వ్యాపారాన్ని ప్రారంభించాలనుకున్నది. నాణ్యత, పరిశుభ్రత, రుచికరమైన ఇంటి ఆహారాన్ని అందించేందుకు 'ఫుడ్డీ-బడ్డీ' పేరుతో ఓ స్టార్టప్‌ను ప్రారంభించింది. దీని ద్వారా బెంగళూరులోని రెండు వేలమంది హోమ్ చెఫ్‌లకు ఉపాధి కల్పిస్తున్నది. చేయితిరిగిన గృహిణులు చేసే పలు రుచికరమైన వంటకాలను వినియోగదారులకు 'ఫుడ్డీ-బడ్డీ' యాప్ ద్వారా అందించే ఉపాయం చేసింది. అంతేకాకుండా ఎవరెవరు ఏయే వంటకాలు చేయడంలో అనుభవజ్ఞులో తెలియజేసేలా ఆయా హోమ్‌చెఫ్‌ల వివరాలను అందులో పొందుపరిచింది. అలా 17 యేండ్ల వయసు కలిగిన యువతి దగ్గర నుంచి 70 యేండ్ల బామ్మ వరకూ హోమ్ చెఫ్‌లుగా అవకాశం ఇచ్చింది. ఆన్‌లైన్‌లో వినియోగదారులు తమకు నచ్చిన ఫుడ్‌ను ఆర్డర్ చేస్తే చాలు అతి తక్కువ ధరకు, వేగంగా వారికి చేరేలా ఏర్పాటు చేసింది.

## అవాంఛిత రోమాలా..



**చంద్రునిపై మచ్చలా స్త్రీ ముఖంపై అవాంఛిత రోమాలు ఇబ్బంది పెడుతుంటాయి. మొదట ఈ సమస్య చిన్నగా అనిపించినా కొద్ది కాలంలోనే విస్తృతమవుతుంది. దీంతో మార్కెట్లో దొరికే క్రీములన్నీ ఫేస్‌పై అప్లై చేస్తుంటారు. ఫలితంగా అందవిహీనంగా తయారవుతుంటారు. ఇంట్లోనే ఈ చిన్న టిప్స్ పాటిస్తే ముఖం కాంతివంతం కావడం ఖాయం.**

- ప్రతి రోజు స్నానానికి గంట ముందు పసుపును ముఖంపై అప్లై చేసుకుంటే ముఖఛాయ వృద్ధి చెందుతుంది. అంతే కాకుండా కొద్ది రోజులకు అవాంఛిత రోమాలు తొలిగిపోతాయి. పసుపు యాంటీ బయాటిక్‌గా పనిచేస్తుంది. ముఖంపై ఉన్న చిన్న చిన్న రంధ్రాలను కూడా మూసి వేయడంలో సహాయపడుతుంది.
- ఒక గిన్నెలో కాస్తంత చక్కెర తీసుకుని కొన్ని నీళ్లు పోసి బాగా కలపాలి. ఈ మిశ్రమానికి కాస్తంత నిమ్మరసం, తేనె కలపాలి. బాగా కలిపిన అనంతరం ముఖానికి పట్టించాలి. అరగంట తర్వాత తడి గుడ్డతో ముఖాన్ని తుడుచుకోవాలి.
- ఒక గిన్నెలో కోడి గుడ్డులోని తెల్లసొనను వేయాలి. ఒక టేబుల్ స్పూన్ మొక్కజొన్న పిండిని కలపాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపి ముఖంపై అప్లై చేయాలి. అనంతరం ఆరిన తర్వాత పెలుసులు పెలుసులుగా ఊడివస్తుంది. ఇలా వారం పాటు చేస్తే ఫలితం ఉంటుంది.
- ఒక గిన్నెలో రెండు టీ స్పూన్ల శనగపిండి, కాస్తంత పసుపు వేసుకోవాలి. కొన్ని పాలు పోసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖంపై అప్లై చేయాలి. క్రమం తప్పకుండా నెల రోజులు ఇలా చేస్తే అవాంఛిత రోమాలు తొలిగిపోతాయి.
- అవాంఛిత రోమాల సమస్య హార్మోన్ల లోపం వల్ల కలుగుతుంది. అయితే ఆహారపు అలవాట్లు నిర్లక్ష్యం కారణంగా కూడా ఇది సంభవిస్తుంది. ప్రతి రోజు సమయానికి ఆహారం తీసుకుని, ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉండేలా చూసుకుంటే అవాంఛిత రోమాలు రాకుండా ఉంటాయి.

II.
నమస్తే తెలంగాణ
# సింగిడి
[ కరీంనగర్ ]
ఆదివారం 2 జూన్ 2019

## మోడీ కుల్ఫీతో సెల్ఫీ



ప్రధాని మోడీ క్రేజ్‌ను వ్యాపారులు భలే సొమ్ము చేసుకుంటున్నారు. మోడీ పేరు, ఫొటోలతో తమ ఉత్పత్తులను అమ్ముకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజాగా సూరత్‌కు చెందిన ఓ ఐస్‌క్రీమ్ పార్లర్ మోదీ రూపంలో కుల్ఫీ తయారు చేసింది. దానికి నరేంద్ర మోదీ 'సీతాఫల్ కుల్ఫీ' అని పేరు పెట్టింది. ఈ కుల్ఫీని యంత్రాలతో కాకుండా చేతులతో తయారు చేయడం గమనార్హం. 24 గంటల వ్యవధిలో మొత్తం 200 కుల్ఫీలను తయారు చేసింది. 50 శాతం డిస్కౌంట్‌తో ఈ కుల్ఫీని విక్రయిస్తున్నది ఆ పార్లర్. వంద శాతం సేంద్రియ ఉత్పత్తులతో దీనిని తయారు చేశారట. దీంతో వీటిని కొన్నవారు 'మోడీ కుల్ఫీతో సెల్ఫీ' అంటూ ఫొటోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తున్నారు.

# అడవిని బతికించాడు!

**అతడొక విధాత. భవిష్యత్ తరాల కోసం తన బతుకును త్యాగం చేసిన ప్రదాత. అతనొక వ్యూహకర్త. అందుకే తన పథకం ప్రకారం ఏకంగా 1360 ఎకరాల అడవినే సృష్టించాడు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా.. ఎన్ని కష్టాలు, ఆటుపోట్లు వచ్చినా 'నేను చెయ్యగలను' అనే మొండి ధైర్యం అతడిది. ఆయనే 'ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా' జాదవ్ పయెంగ్. మన మట్టి భాషలో చెప్పాలంటే 'అడవి మనిషి'. అడవినే నమ్ముకొని, లోకమంతా పచ్చగా కళ కళ లాడాలని కోరుకుంటున్న 'మనిషి' కథ ఇది.**



అది 1979. అసోంలోని జోర్హాట్ జిల్లాలో వరదలు బీభత్సం సృష్టిస్తున్న సమయం.
ఎటుచూసినా భీకర గాలులు, కుండపోత వర్షాలు. తుపాను కారణంగా బ్రహ్మపుత్ర నదికి సమీపంలో ఆ జిల్లాను వరదలు ముంచెత్తాయి.
ఆ నదికి సమీపంలో పులులు, సింహాలు, ఏనుగులు, రైనోలు, మొసళ్లు, పలు రకాల జంతువులు, పక్షుల (ముఖ్యంగా వలస పక్షులు)తో 1360 ఎకరాల్లో విస్తరించిన మొలాయ్ అడవి కళకళలాడుతూ ఉండేది. ఆ అకాల వర్షంతో వరదలు అడవిని చుట్టుముట్టాయి. రాత్రికి రాత్రే ఆ అడవంతా నాశనమైంది. గూడు చెదిరిన పక్షులు ఆర్తనాదాలు చేసుకుంటూ అడవిని విడిచిపెట్టాయి.
నీటిలో తిరిగే ప్రాణులు తప్పా.. అక్కడేమీ మిగలలేదు. రెండ్రోజుల తర్వాత ఎటు చూసినా జంతువుల కళేబరాలే. వరదలకు చెట్టూ పుట్టా అన్నీ కొట్టుకుపోయాయి. ఇసుక మేటవేసి.. గడ్డిమొక్క మొలవకుండా చేసింది.

**30 ఏండ్ల తర్వాత..**

ఇప్పుడా 1360 ఎకరాల మొలాయ్ అడవి ఎప్పటిలాగే కళకళలాడుతున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే పూర్వ వైభవం సంతరించుకున్నది.
ఎటు చూసినా పక్షుల కిలకిలరావాలే వినపడుతున్నాయి. అడవి లోపలికి వెళ్తే.. జంతువుల అరుపులు భయపెడుతున్నాయి. ఆ అడవి మధ్యలోని చిన్న చెరువులో జలచరాలు సంతోషంగా కాలమెల్లదీస్తున్నాయి.
మార్పు.. ఇంతటి మార్పు.. ఎలా సంభవించింది? ఎవరు ఆ అడవిని పునరుద్ధరించారు? 40 యేండ్లలో ఎవరూ ఊహించని మార్పు.. కేవలం ఒక్కడి వల్ల జరిగిందంటే నమ్ముతారా? కేవలం ఒక్కడి వల్లే. ఒకే ఒక్కడి వల్ల.

### అతనే జాదవ్ పయెంగ్..

1979లో భీకర వరదలు వచ్చే నాటికి జాదవ్ పయెంగ్‌కు 16 యేండ్లు. జోర్హాట్ జిల్లాలో వరదల కారణంగా తను నివసిస్తున్న కోకిలముఖ్ ప్రాంతంలో 1360 ఎకరాలలోని అడవిలో చెట్లన్నీ కొట్టుకు పోయాయి. జంతువులన్నీ చనిపోవడంతో అడవి కళ తప్పింది. వలస పక్షులు రావడం లేదు. ఒక్కసారిగా ఆ ప్రాంతం బోసిపోయింది. అది చూసిన జాదవ్ పయెంగ్ చాలా బాధపడ్డాడు. ఎలాగైనా అడవిని తిరిగి పునరుద్ధరించాలనే దృఢ నిశ్చయానికి వచ్చాడు. వరదలను తట్టుకునే మొక్కలు లేనందుకే వినాశనం జరిగిందని గ్రహించాడు. 'అడవే లేకపోతే మన బతుకులు ఎలా' అంటూ పెద్దలను ప్రశ్నించాడు. వారి నుంచి సమాధానం లేదు. అప్పటికి అతనికి తెలిసిన సమాధానం ఒక్కటే..





అడవి పునరుద్ధరణ. ఎలాగైనా అడవిని పునరుద్ధరించాలని ఒక్కడే మొండి నిర్ణయం తీసుకున్నాడు.

### ఒంటరిగానే అడుగు ముందుకు..

మొలాయ్ అడవికి ఎలాగైనా పూర్వ వైభవం తీసుకురావాలన్న జాదవ్.. ఒంటరిగానే అడుగుముందుకేశాడు. ఈ క్రమంలో అటవీశాఖ వారిని సంప్రదిస్తే.. 'నువ్వే మొక్కలు నాటుకో' అని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. తోటివారితో ఆలోచన పంచుకున్నాడు. ఎవ్వరూ ముందుకు రాలేదు. దీంతో ఒంటరిగానే నడుం బిగించాడు. ఆ నదీ ద్వీపంలో మొదట వెదురు మొక్కలు నాటడం మొదలెట్టాడు. రోజూ రకరకాల మొక్కలు నాటుతూ వెళ్లాడు. అయితే వాటికి నీరు పట్టడం సమస్యగా మారేది.
అతనిది మధ్య తరగతి కుటుంబం. ఒక వైపు కుటుంబ పోషణ చూసుకుంటూ అడవి సంరక్షణకు శ్రీకారం చుట్టాడు.



### డ్రిప్ పద్ధతిలో నీరు

మొలాయ్ అడవిని పునరుద్ధరించే క్రమంలో బ్రహ్మపుత్ర నదిలో నీటిని కావడితో మోసేవాడు జాదవ్. నీరు తీసుకొచ్చి మొక్కలకు పోయడం తన శక్తికి మించిన పని. అయినా వెనకడుగు వేయలేదు. కొంత తెలివితో వెదురు బొంగులతో మొక్కలపై భాగంలో ఒక ప్లాట్‌ఫాంలాగా ఏర్పాటు చేశాడు. దానిపై ఒక నీటి కుండను ఉంచి.. చిన్న రంధ్రం చేసి, డ్రిప్ పద్ధతిలో నీరు మొక్కలకు అందేలా చర్యలు తీసుకున్నాడు. ఒకసారి కుండను నింపితే వారం రోజులు సరిపోయేది. ఇలా అడవిలో కుండలను ఏర్పాటు చేసి మొక్కలను బతికించాడు. ఈ విధంగా 30 సంవత్సరాల పాటు కృషి చేసి 300 ఎకరాలకు పైగా వెదురు, మిగతా భాగంలో ఇతర రకాల చెట్లను పెంచాడు జాదవ్. మొక్కలు పెరిగే కొద్దీ క్రమంగా పక్షులు, పాములు, ఇతర జంతువుల సంఖ్య పెరిగింది. ఇప్పుడు ఈ అడవిలో భారతదేశానికే గర్వకారణమైన రాయల్ బెంగాల్ టైగర్స్, దాదాపు 120 ఏనుగులు, ఎలుగుబంట్లు, పాములు, కుందేళ్ళు వంటి జంతువులు బతుకుతున్నాయి. వెయ్యి రకాల వృక్ష సంపద ఆ అడవిలో ఉన్నది.

### అడవుల విస్తరణ

1980 నుంచి గోల్‌ఘాట్ జిల్లాలోని ఫారెస్ట్రీ విభాగంతో కలిసి 200 ఎకరాలలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించాడు జాదవ్. కొంత మంది కార్మికులతో కలిసి చేపట్టిన ఈ ప్రాజెక్టు కాల వ్యవధి ఐదేండ్లు. ఈ కాలం తర్వాత ఇతర కార్మికులు వెళ్లిపోయినప్పటికీ జాదవ్ ఒక్కడే.. అక్కడే ఉండి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొనసాగిస్తూ అడవిని విస్తరించాడు. అసోంలోని మిషింగ్ తెగకు చెందిన జాదవ్ నిస్వార్థంగా, తన విలువైన సమయాన్ని, శక్తిని ఉపయోగించి అటవీ విస్తరణకు అవిరళ కృషి చేశాడు. తన స్నేహితులు వివిధ ఉద్యోగాలలో స్థిరపడ్డారు. కానీ జాదవ్ కొన్ని ఆవులు పెంచుకుంటూ, వాటి పాల ద్వారా వచ్చే ఆదాయంతో భార్య, ముగ్గురు పిల్లలతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తాను సృష్టించిన అడవిలోనే ఒక గుడిసె లాంటి చిన్న ఇంట్లో నివసిస్తున్నారు జాదవ్ కుటుంబం. తాను చేస్తున్న పని కంటే ఏదీ ఎక్కువ ఆనందాన్ని ఇవ్వదని చెపుతున్నాడు ఈ ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా.

### అవార్డులు, గుర్తింపు

2015లో భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో సత్కరించింది. ఇతని కృషిని గుర్తించి 2012లో స్కూల్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, జేఎన్‌టీయూ వారు సత్కరించారు. జేఎన్‌యూ వైస్ చాన్సెలర్ సుధీర్ కుమార్ సోపొరి 'ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా' బిరుదుతో జాదవ్‌ను సత్కరించారు. విద్యా వ్యవస్థలో ప్రతి విద్యార్థి, ప్రతి సంవత్సరం కనీసం 2 మొక్కలు నాటాలని సూచిస్తున్నాడు జాదవ్. ఇలా చేయకుంటే అతను తన క్లాస్‌లో ఫెయిల్ అయినట్టుగా ప్రకటించేట్లుగా ఒక విధానం తీసుకురావాలని కోరుకుంటున్నాడు. దీనివల్ల వాతావరణం బాగుండటమే కాకుండా చిన్నతనం నుంచే పిల్లలకు పర్యావరణంపై ఒక అవగాహన వస్తుందని చెబుతున్నాడు. తాను పునరుద్ధరించిన అడవికి అతని పేరే పెట్టారు. కృషి, సంకల్పం ఉంటే ఒక వ్యక్తి ఏదైనా సాధించవచ్చు అనడానికి జాదవ్ పయెంగ్ ఒక ఉదాహరణ.

... జెస్సీ తోటపల్లి



**హీరో అవ్వాలని సినిమాలు చూసే ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అయితే ఆ స్థాయి వరకూ వచ్చే వాళ్లు కొద్దిమంది మాత్రమే ఉంటారు. ఇతనూ అంతే.. హీరో అవ్వాలని చిన్నప్పుడే ట్రైన్ ఎక్కేశాడు. అప్పుడు ఆ ట్రైన్ రాంగ్‌రూట్‌లో వెళ్లినా.. ఇప్పుడు గాడిలోనే పడ్డాడు. ఫ్రెండ్ కోసం జర్నలిస్టుగా కెరియర్ ప్రారంభించి.. తనకోసం వీడియో జాకీగా మారి.. అమ్మకోసం సీరియల్ యాక్టర్ అయ్యాడు. ప్రతిరోజూ అద్దంలో తనలోని నటుడ్ని వెతికి పట్టుకొని 'కల్యాణ వైభోగం' సీరియల్‌లో పరిచయం చేశాడు సన్నీ. కష్టపడితే ప్రతిఫలం ఉంటుందంటున్న బుల్లితెర నటుడు సన్నీ జీవిత విశేషాలు అతని మాటల్లోనే..**

# అమ్మకోసం హీరోగా..

నేను పుట్టి పెరిగిందంతా ఖమ్మంలోనే. నా అసలు పేరు అరుణ్. అంతా నన్ను ముద్దుగా సన్నీ అని పిలుస్తుంటారు. 'సన్నీ' అనేది నా మొదటి బైక్. దాని నుంచే నా స్నేహితులు సన్నీ అని పిలువడం మొదలెట్టారు. ఆ పేరులో ఏదో వైబ్రేషన్ ఉంది. అమ్మ డాక్టర్. ఎక్కువగా గ్రామాల్లోనే సేవ చేస్తుంటారు. అమ్మలో నాకు నచ్చేది అదే. మెడికల్ ఫీల్డ్‌లో ఎక్కడికి వెళ్లినా సేవ చేస్తుంటుంది. నాకు ఇద్దరు అన్నయ్యలు. వాళ్లు ఉద్యోగాల్లో సెటిల్ అయ్యారు. నేనే ఇంట్లో చిన్నవాడిని. అల్లరైనా, అలుగుడైనా, ఆటలైనా అన్నీ నేనే. నన్ను చాలా గారాబంగా చూసుకునేవారు. దీంతో ఇంటర్ మూడేండ్లు, డిగ్రీ నాలుగేండ్లు చదవాల్సి వచ్చింది. ఇంటర్ సీఈసీలో మిగిలిన ఒక్క సబ్జెక్ట్ కోసం మామయ్య వాళ్ల ఇంట్లో హౌస్ అరెస్ట్ చేసి మరీ చదివిపించారు. పేరుకు హౌస్ అరెస్టే కానీ.. పూర్తి స్వేచ్ఛ ఉండేది. ఇంటర్ పూర్తవ్వగానే ఖమ్మంలో ఉండనని హైదరాబాద్ వచ్చేశా. ఇక్కడే మంచి కాలేజ్‌లో బీకాంలో ఫారెన్ ట్రేడింగ్ పూర్తి చేశా. నా బెస్ట్ ఫ్రెండ్ సందీప్ ఎన్నో రకాలుగా సహాయం చేశాడు. చిన్నప్పుడు తన పాకెట్ మనీ కూడా నాకే ఇచ్చాడు. వన్ ఆఫ్ ది మోస్ట్ అండ్ బెస్ట్ నాకు వాడు. తను మొదటి నుంచి మెరిట్ స్టూడెంట్. డిగ్రీ అయ్యాక సందీప్ నాకొక విషయం చెప్పాడు. ఆ మాటే నాకు కొత్త జీవితాన్ని ఇచ్చింది. 'అరే సన్నీ.. నా కోసం ఐదు నెలలు ఏదైనా ఉద్యోగం చెయ్యి. నీకు కావాల్సిన డబ్బులు నేనిస్తా. నీ శాలరీ నువ్వే ఉంచుకో. బట్ నాకు నువ్ రోజూ ఏం చేసేది రిపోర్ట్ చెయ్యాలి. ఇదే నా కోరిక. నా మాట.' అన్నాడు. ఇదేదో బాగుంది కదా అని నేనూ ఓకే అన్న. ఎంబీఏ చేస్తూనే వాడి కోరిక మేరకు చానెల్ 4లో ప్రోగ్రామింగ్‌లో చేరాను. అక్కడ జాబ్ చేస్తున్నప్పుడే నాకు జర్నలిజంపై ఆసక్తి పెరిగింది. ప్రతి రోజూ సందీప్‌కు నా రిపోర్ట్ అందించేవాడ్ని. ఉద్యోగ జీవితంలో ఆ ఐదునెలలు ఎలా గడిచాయో తెలియదు. అప్పటి వరకూ సందీప్ నా ఖర్చులన్నీ చూసుకున్నాడు. ఆ తర్వాత ఉద్యోగం మానెయ్యాలంటే నాకు భయమేసింది. తర్వాత ఓ ప్రముఖ ఛానెల్‌లో లైఫ్‌స్టైల్ రిపోర్టర్‌గా పనిచేశా. ఈ క్రమంలో తెలిసినవారి ద్వారా 'మా టీవీ'లో వీడియో జాకీ(వీజే) ఆడిషన్స్‌కు వెళ్లి కరెంట్ అఫైర్స్‌పై గలగల మాట్లాడేశా. వారికి నచ్చి నన్ను వీజేగా ఎంపిక చేసుకున్నారు. ఆ వారానికే ఇద్దరు సీనియర్లు వెళ్లిపోవడంతో ఎలాంటి శిక్షణ లేకుండానే, వీజేగా 'సంథింగ్ స్పెషల్' మొదటి ప్రోగ్రాం చేయించారు. మొదటి ప్రోగ్రాం సక్సెస్ అవ్వడంతో ఇక వెనుదిరిగి చూసుకోలేదు. ప్రతి రోజూ ప్రతి ప్రోగ్రాం కొత్తగా చెయ్యడానికి ప్రయత్నించేవాడిని.



### డ్రామా ఆర్టిస్టుగా చేశా..

వీజేగా చేస్తూనే స్టేజీ డ్రామాస్ ఎక్కువగా చేశా. ప్రస్తుతం హాలీవుడ్ మూవీగా వచ్చిన 'అలాద్దీన్'ను మేము ఆరేండ్ల క్రితమే డ్రామాగా చేశాం. అందులో నేను అలాద్దీన్ క్యారెక్ట్ చేశా. ఇందుకు అరబిందో ఫార్మసీ కీర్తిరెడ్డి గారు హెల్ప్ చేశారు. ఇప్పుడు జీ తెలుగులో విజయవంతంగా కొనసాగుతున్న 'కల్యాణ వైభోగమే' సీరియల్‌లో హీరో క్యారెక్టర్ కోసం ఎంపికలు జరుగుతుంటే వెళ్లాను. అక్కడ చాలామంది సీనియర్స్ వచ్చారు. మొదటి ప్రయత్నంలోనే ఆ అదృష్టం నన్ను వరించింది. వీజేగా అనుభవం ఉన్నా.. యాక్టింగ్ వేరు. అన్ని హావభావాలూ పండించాలి. సీరియల్ ప్రసారం అవుతున్న మొదట్లో నా యాక్టింగ్‌పై విమర్శలు వచ్చాయి.

### ప్రతిరోజూ అద్దంలో ప్రాక్టీస్..!

మొదట్లో నాకు ఈ రంగం కరెక్ట్ కాదేమో అనుకొని ఇంటికి వెళ్దామని నిర్ణయం తీసుకున్నా. అప్పుడు ఓ డైరెక్టర్ నాపై నమ్మకం ఉంచాడు. ఓడిపోయిన చోటనే గెలిచి నిరూపించాలని ధైర్యం చెప్పాడు. అప్పటి నుంచి షూటింగులకు వెళుతూనే అద్దం ముందు కుస్తీ పట్టేవాడ్ని. ప్రతి ఎక్స్‌ప్రెషన్ పలు రకాలుగా ఇస్తూ నాలో ఉన్న నటుడ్ని అద్దం ముందు వెతుకున్నా. నా సీనియర్స్ కూడా ఏవైనా పొరపాట్లు ఉంటే చెప్పేవారు. మొత్తానికి నన్ను విమర్శించిన వారే నన్ను అభినందించారు. అభిమానిస్తున్నారు. నా ఫాలోవర్స్‌గా మారారు. అదే ఏడాది (2017)లో బెస్ట్ యాక్టర్‌గా అవార్డు దుబాయ్‌లో అందుకోవడం మర్చిపోలేని జ్ఞాపకం. తర్వాత 'బెస్ట్ డెబ్యూ హీరో' అవార్డు (2018), బెస్ట్ సీరియల్, బెస్ట్ జోడీ కేటగిరిలో రెండు అవార్డులు (కల్యాణ వైభోగమే) అందుకున్న. టీవీ9 నుంచి బెస్ట్ సీరియల్ అవార్డు అందుకున్నా. 'మోస్ట్ డిజైరబుల్ మెన్' 2017, 2018కు అందుకున్నా. 'ప్రతిరోజూ నాకు మొదటి రోజే' అన్నట్లు నటిస్తున్నా. సెట్‌లోకి వెళ్తే.. క్యారెక్టర్‌లోకి పరకాయ ప్రవేశం చేస్తా. షూట్ అయిపోగానే నేను నేనుగా ఉంటా.

### సన్నీ నా కల నెరవేర్చాడు

నాకు నటి అవ్వాలనే కోరిక ఉండేది. చిన్నప్పటి నుంచి బాబుమోహన్ గారితో కలిసి పలు నాటికలు వేసేదాన్ని. 'చెల్లెమ్మా నువ్ సినిమా వైపు రావాలి' అని చాలాసార్లు రిక్వెస్ట్ చేశారు. పెళ్లయ్యాక వృత్తిరీత్యా, కుటుంబానికే ప్రాధాన్యమిచ్చా. అయితే హీరో అవ్వాలని ఇంటి నుంచి పారిపోయిన నా సన్నీ.. ఇప్పుడు ఈ స్థాయి వరకూ వచ్చాడు. ఇది మాకు చాలా గొప్ప విషయం. నా అల్లరి కన్నా.. ఇంకా గొప్ప స్థాయికి చేరుకోవాలి. చేరుకుంటాడు కూడా. మాకు ఆ నమ్మకం ఉంది. ఓ కొడుకుగా నా కోరిక నెరవేర్చాడు. నాకదే సంతోషం. వాడిలో నన్ను నేను వెతుక్కుంటున్నా. ఆల్ ది వెరీ బెస్ట్ రా కన్నా.

– కళావతి, సన్నీ తల్లి

### హీరో అవ్వాలని పారిపోయా!

నా టార్గెట్ బిగ్‌స్క్రీన్. మంచి క్యారెక్టర్ ఆర్టిస్ట్, హీరో అవ్వాలని కోరిక. ఈ క్రమంలో కొంతమంది సంప్రదిస్తున్నా.. మంచి క్యారెక్టర్ కోసం ఎదురు చూస్తున్నా. హీరో అనగానే నా చిన్నప్పటి జ్ఞాపకం గుర్తుకు వస్తుంది. చిన్నప్పట్నుంచీ హీరో అవ్వాలని కలలుకనేవాడిని. 9వ తరగతికి వచ్చేసరికి ఆ పిచ్చి బాగా ముదిరింది. అన్నయ్యవాళ్లు దాచుకున్న డబ్బులు రూ.2వేలు దొంగిలించా. ఆ తొందరలో హైదరాబాద్ ట్రైన్ ఎక్కబోయి, విజయవాడ ట్రైన్ ఎక్కేశాను. అక్కడ నన్ను రైల్వే పోలీసులు పట్టుకున్నారు. వివరాలు తెలుసుకొని మా అమ్మను పిలిపించి నన్ను అప్పగించారు. అదే కసి నన్ను ఇంతవరకూ నడిపిస్తున్నది. ప్రస్తుతం ఇక్కడి వరకూ వచ్చాను. భవిష్యత్ కోసం బాగా కష్టపడాలి. బిజినెస్ కూడా చాలా ఇష్టం.
ఇండస్ట్రీకి కొత్త టాలెంట్ రావాలి. చాలామంది సోషల్ మీడియా వేదికగా తమ టాలెంట్ చూపిస్తున్నారు. ప్రస్తుతం అంతా స్నేహపూరిత వాతావరణమే ఉంది. ప్రతిభ ఉన్నవారికి ఎప్పుడూ అవకాశాలు ఉంటూనే ఉంటాయి. నాకు బైక్ రైడింగ్ అంటే గతంలో ఇష్టం ఉండేది. ఓ ప్రమాదం వల్ల బైక్ జర్నీ వద్దనుకున్నా. ప్రస్తుతం కార్లు, జీపులపై ఇష్టం ఏర్పడింది. సంగీతం బాగా వింటాను. డాన్స్ కూడా బాగానే చేస్తాను. 'డాన్స్ జోడీ డాన్స్'లో నా తోటి వారికి గట్టిపోటీ ఇస్తున్నా.

... దప్పు రవి

## యాంటీ రేప్ చీరెలు!



**వినడానికి వింతగానే ఉన్నా.. ఇది నిజమే. మహిళల దుస్తులు, అలంకరణపై కామెంట్లు చేసేవారికి వ్యతిరేకంగా సాగుతున్న కొత్త నిరసన ఇది. మహిళకు కాలి నుంచి ముఖం వరకూ ఏమీ కనిపించకుండా చీరెలు కట్టుకొని నిరసన తెలియజేయడం ఈ కార్యక్రమ ఉద్దేశం.**

ఢిల్లీలో ఇటీవలే కురచ దుస్తులు వేసుకున్న అమ్మాయిలపై అసభ్యకర కామెంట్లు చేసింది ఓ మహిళ. దీంతో అమ్మాయిలంతా ఆమెను చుట్టుముట్టడంతో రెండ్రోజులకు క్షమాపణ కూడా చెప్పింది. మన దేశంలో మహిళలు వేసుకునే డ్రెస్సులపై ఎప్పటి నుంచో వివాదాలు నడుస్తున్న విషయం విదితమే. ముఖ్యంగా నిర్భయ లాంటి ఘటనలు కొన్ని జరిగాక.. మహిళలు కురచ దుస్తులు వేసుకోరాదని, సాంప్రదాయ దుస్తులు ధరించాలని, మోడ్రన్ దుస్తులు ధరిస్తే వారిపై అత్యాచారం చేస్తారని వింత ప్రచారం ఊపందుకున్నది. ఈ నేపథ్యంలో అలాంటి వారికి కౌంటర్‌గా 'సేఫ్టీ' అనే ఓ స్వచ్ఛంద సంస్థ 'యాంటీ రేప్ చీరెలు' పేరిట కొన్ని ప్రత్యేకమైన చీరెలను డిజైన్ చేసి, ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టింది. www.sanskari-saree.com అనే సైట్లో యాంటీ రేప్ చీరెలను విక్రయిస్తున్నారు. ఆ చీరెలు ఇప్పుడు నెట్లో వైరల్ అవుతున్నాయి. వీటికి నెటిజన్ల నుంచి మంచి ఆదరణ లభిస్తున్నది.

## ఏ ఎండకైనా సోలార్ గొడుగు!



ఐడియా.. జీవితాన్నే మార్చేస్తుంది అనే దానికి ఈ పెద్దాయనే ఉదాహరణ. భారీ ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు ఈయన తయారు చేసిన సోలార్ గొడుగు కొత్త ఆవిష్కరణకు నాంది పలికింది. ఈ సోలార్ ఫ్యాన్ అంబ్రెల్లాతో మండుటెండల్లోనూ, మిట్టమధ్యాహ్నం కూడా ఎంచక్కా బయటి ప్రదేశాల్లో తిరుగుతున్నాడు. గొడుగు లోపల చిన్నపాటి ఫ్యాన్ అమర్చి ఎండ వేడిమి నుంచి సేద తీరుతున్నాడు. గొడుగు పై నుంచి సౌరశక్తిని గ్రహించేలా సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేశాడు. సోలార్ విద్యుత్ శక్తితో గొడుగు లోపలి ఫ్యాన్ తిరుగుతుంది. ఈయన సోలార్ గొడుగుతో వెళ్తున్న దృశ్యాన్ని ఓ వ్యక్తి వీడియో తీసి, టిక్‌టాక్‌లో అప్‌లోడ్ చెయ్యడంతో వైరల్ అవుతున్నది.

## సుడోకు

డైలీ సుడోకు 50 సమాధానం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 4 | 9 | 6 | 3 | 2 | 5 | 7 | 8 | 1 |
| 7 | 8 | 5 | 1 | 9 | 4 | 6 | 3 | 2 |
| 3 | 1 | 2 | 8 | 7 | 6 | 4 | 9 | 5 |
| 1 | 3 | 9 | 7 | 6 | 2 | 5 | 4 | 8 |
| 6 | 5 | 4 | 9 | 3 | 8 | 1 | 2 | 7 |
| 2 | 7 | 8 | 5 | 4 | 1 | 9 | 6 | 3 |
| 5 | 4 | 1 | 2 | 8 | 9 | 3 | 7 | 6 |
| 8 | 6 | 3 | 4 | 1 | 7 | 2 | 5 | 9 |
| 9 | 2 | 7 | 6 | 5 | 3 | 8 | 1 | 4 |

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

### డైలీ సుడోకు - 51


| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | 2 | | | | | | |
| | 7 | | | | | 1 | 5 | |
| | 3 | | | 9 | 5 | | 8 | |
| | | | | 1 | | | 4 | 9 |
| | | 1 | 7 | | 4 | 5 | | |
| 3 | 4 | | | 6 | | | | |
| | 9 | | 2 | 7 | | | 6 | |
| | 2 | 4 | | | | | 9 | |
| | | | | | | 7 | | |

## ట్వీట్



సాధారణంగా జీవిస్తే సరిపోదు. నీకంటూ ఒక గుర్తింపు ఉండాలి. ఒక వెలుగు వెలగాలి. ఒక పువ్వులాగా విచ్చుకోవాలి.

**సోనమ్ మహాజన్**
@AsYouNotWish



సోనమ్ మహాజన్‌ని ట్విట్టర్‌లో ఫాలో అవుతున్న వారి సంఖ్య
3,67,413

## కామన్‌మ్యాన్ వాయిస్

ఏపీలో ఫ్యాన్ గాలికి ఎక్కడికక్కడికి ఇచ్చుకపోయిన సైకిల్‌ను సక్కవెట్టుకోసాగారు. మళ్లా తెలంగాణ తెరువుకు వస్తే ఉన్న పతార కూడా పోతది.
–Raju Asari

మా ఊరి వరకూ ఈ ఎన్నికల ఫలితాలు కొద్దిగా సంతృప్తి ఇచ్చింది. చిరకాల కోరిక జేసీ ఫ్యామిలీకి అధికారం పోవాలని, ఇప్పుడే మెల్లమెల్లగా రేషన్ డీలర్ల కళ్లకు పొరలు తొలగడం, ఆ బస్సుల ట్రావెల్స్ దందా ఒక కొలిక్కి రావడం స్పష్టంగా కనబడుతున్నది. ఇంకొక్క నెలలో చాలా మార్పులు చోటు చేసుకుంటాయ్.
–Raghav Indra

మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్ చేరుకున్న చంద్రబాబు. అంటే 5 యేండ్లలో ఏపీలో అత్యాధునిక హాస్పిటల్ ఒక్కటీ డెవలప్ చేయలేదనే కదా?
–Sarat Kumar Dasari

## వైరల్ వీడియో




**గంగవ్వ బేరమాడితే ఎట్లుంటది? కూరగాయలు, కిరాణషాపు, బట్టలషాపు, చెప్పల షాపు ఇలా అన్ని షాపులు తిరిగి ఎలా బేరమాడిందో చూడండి.**

Gangavva Beram adite | My Village Show Comedy
Total views : 508,582+
Published on May 30, 2019

నమస్తే తెలంగాణ
చిత్రం
[ కరీంనగర్ ]
ఆదివారం 2 జూన్ 2019

# రాక్షసుడి కోసం అన్వేషణ


శ్రీనివాస్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'రాక్షసుడు'. రమేష్‌వర్మ పెన్మత్స దర్శకుడు. అనుపమ పరమేశ్వరన్ కథానాయిక. ఏ హవీష్ లక్ష్మణ్ కోనేరు ప్రొడక్షన్స్ పతాకంపై కోనేరు సత్యనారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఈ చిత్ర టీజర్‌ను చిత్ర బృందం శనివారం విడుదల చేసింది. 'దిస్ మ్యాన్ సఫరింగ్ యాంటీ సోషల్ డిజార్డర్. సింపుల్‌గా చెప్పాలంటే వాడొక సైకో. వాడికి నొప్పంటే ఏంటో తెలియదనుకుంటా.. రాక్షసుడు' అనే డైలాగ్‌లతో సాగే ఈ టీజర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. దర్శకుడు మాట్లాడుతూ ' చిన్న పిల్లలను ముఖ్యంగా అమ్మాయిలను క్రూరంగా హింసించి అతి దారుణంగా హత్య చేసే ఓ సైకో కోసం ఓ పోలీస్ ఆఫీసర్ సాగించే అన్వేషణ నేపథ్యంలో ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుంది. ఇదొక క్రైమ్ థ్రిల్లర్. తమిళంలో ఘన విజయం సాధించిన 'రాక్షసన్' చిత్రాన్ని రీమేక్ చేస్తున్నాం. మేకింగ్ పరంగా ఎక్కడా రాజీపడకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాం. బెల్లంకొండ సాయిశ్రీనివాస్ ఈ చిత్రంలో సిన్సియర్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. ఆయన పాత్ర చిత్రణ గత చిత్రాలకు పూర్తి భిన్నంగా కొత్త పంథాలో సాగుతుంది. సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ తమ్ముడు సాగర్ ఈ చిత్రం ద్వారా మాటల రచయితగా పరిచయమవుతున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి చిత్రాన్ని జూలై 18న విడుదల చేయాలని సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: జిబ్రాన్, కెమెరా: వెంకట్ సి. దిలీప్,


అక్షర, మోక్షిత

# చిన్నారుల బాలగోవిందం

వైకుంఠ వాసుడైన శ్రీమహా విష్ణువు ఈ భువిపై తిరుమల గిరులలో వెలియడానికి కారణం, కలియుగంలో శ్రీవెంకటేశ్వరస్వామి అరుదెంచక ముందు ఏ సంఘటనలు జరిగాయనే ఇతివృత్తంతో 'బాల గోవిందం' చిత్రాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు డాక్టర్ ముళ్లపూడి సూర్యచంద్ర. ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'బాలగోవిందం'. అరుణోదయ ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై తోలేటి వెంకట శిరీష నిర్మిస్తున్నారు. ఈ నెలాఖరులో ప్రారంభంకానుంది. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'ఈ సినిమాలోని తారాగణమంతా 13ఏళ్ల లోపు బాలలే. నేటి తరానికి మన సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను తెలియజేయాలనే సదుద్దేశ్యంతో ఈ సినిమాను రూపొందిస్తున్నాం' అన్నారు. తెలుగు, కన్నడ భాషల్లో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, ఈ నెల 20 తర్వాత చిత్రీకరణ ప్రారంభిస్తాని నిర్మాత తోలేటి వెంకట శిరీష పేర్కొన్నారు. తన్వి, మోక్షిత, మాచిరాజు, అక్షర, లీలాకృష్ణ, వినీతశ్రీ, ధనుష్‌సాయి, రోహన్ ఆయా తదితరులు నటిస్తున్నారు.


# మీ ప్రేమను వదులుకోను!


టి.ఎన్.కృష్ణ, కలైపులి థాను, కార్తికేయ, దినాంగన, జేడీ చక్రవర్తి తదితరులు

'ఆర్.ఎక్స్.100' తర్వాత నేను లవ్‌ఫెయిల్యూర్ సినిమాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారాను. కానీ నటుడిగా ఎదగాలంటే విభిన్నమైన సినిమాలు చేయాలి. 'ఆర్.ఎక్స్.100'లో ప్రేమ విఫలమై బాధపడిన నేను 'హిప్పీ'లో ఇద్దరమ్మాయిలతో ప్రేమాయణం సాగిస్తూ హ్యాపీగా కనిపిస్తాను' అన్నారు కార్తికేయ. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'హిప్పీ'. టి.ఎన్.కృష్ణ దర్శకుడు. కలైపులి థాను నిర్మాత. ఈ నెల 6న విడుదలకానుంది. ఈ చిత్ర ప్రీరిలీజ్ వేడుక శుక్రవారం జరిగింది. హీరో కార్తికేయ మాట్లాడుతూ '''ఆర్.ఎక్స్.100' విజయం నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఇక ముందు మరింతగా కష్టపడతాను. మీ ప్రేమను అస్సలు వదులుకోను. రజనీకాంత్ వంటి సూపర్‌స్టార్‌తో సినిమాలు చేసిన నిర్మాత కలైపులి థానుగారు నాతో సినిమా చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమాలో జెడీ చక్రవర్తిగారి క్యారెక్టర్ హైలైట్‌గా ఉంటుంది ' అన్నారు. 'కార్తికేయకు ఉన్న పవర్‌ఫుల్ కళ్లను చూసి ఆయనతో ఈ సినిమా తీయాలనుకున్నా. అతను తప్పకుండా శక్తివంతమైన హీరోగా ఎదుగుతాడు. ఇందులో జెడీ చక్రవర్తి చాలా ఇంట్రెస్టింగ్ పాత్ర చేశాడు. పాటలు బాగా కుదిరాయి' అని దర్శకుడు తెలిపారు. జేడీ చక్రవర్తి మాట్లాడుతూ 'తొలిరోజు షూటింగ్‌లో తెలంగాణ యాసలో డైలాగ్‌లు చెప్పించారు. ఫస్ట్‌షాట్ చేయగానే బాగుందని మెచ్చుకున్నారు. కార్తికేయకు కెమెరా ముందు తప్ప వెనుక యాక్ట్ చేయడం రాదు. అంత నిజాయితీపరుడు. ఆయనతో పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. వినూత్న కథాంశంతో ఈ చిత్ర అందరిని ఆకట్టుకుంటుంది' అన్నారు. ఈ వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# కొత్తదనానికే ప్రాధాన్యతనిస్తాను!

**కెరీర్ ఆరంభం నుంచి నవ్యమైన కథాంశాల్ని ఎంచుకుంటూ ప్రయోగాలకు పెద్దపీట వేస్తూ కెరీర్‌ను తీర్చిదిద్దుకుంటున్నారు యువ హీరో హవీష్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం '7'. నిజార్ షఫీ దర్శకుడు. ఈ నెల 5న ప్రేక్షకులముందుకురానుంది. ఈ సందర్భంగా కథానాయకుడు హవీష్ శనివారం హైదరాబాద్‌లో పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి..**


హవీష్

'7' చిత్ర కథాంశం రెగ్యులర్ థ్రిల్లర్ చిత్రాలకు పూర్తి భిన్నంగా ఉంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, థ్రిల్లర్ అంశాల కలబోతగా ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. ఆరుగురు నాయికలుంటారు. '7' అనే టైటిల్ ఎందుకు పెట్టాల్సివచ్చిందో సినిమా చూస్తేనే అర్థమవుతుంది.

**నాణ్యత విషయంలో రాజీలేదు..**

దాదాపు 130రోజుల పాటు చిత్రీకరణ జరిపాం. ప్రతి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో నిర్మాణానికి సమయం ఎక్కువ తీసుకుంది. నేను ఏ కథ ఎంచుకున్నా అందులో కొత్తదనం ఉండేలా చూసుకుంటాను. రొటీన్ కమర్షియల్ కథాంశాలతో సినిమాలు చేయడం ఇష్టం ఉండదు. '7' ట్రైలర్ చూసిన నాకు మూడు సినిమాల్లో అవకాశాలిచ్చారు. సాధారణ థ్రిల్లర్‌లా సీరియస్‌గా సాగకుండా ఆహ్లాదభరితమైన రొమాంటిక్ సన్నివేశాలతో ఆకట్టుకుంటుంది.

**ముద్దు సన్నివేశాల్లో భయమేసింది...**

కథానుగుణంగా ఈ సినిమాలో కొన్ని ముద్దు దృశ్యాలున్నాయి. తొలిరోజు షూటింగ్‌లోనే నాయికకు ముద్దుపెట్టమన్నారు. 'ఈ విషయం నాకు ముందు చెప్పలేదు. ఒకవేళ ఆ అమ్మాయి ఫీలయితే ఎలా? అని కంగారుపడ్డాను. కథ డిమాండ్ మేరకే ఆ సీన్స్‌ను పెట్టడం జరిగింది. ఇక సినిమాల బడ్జెట్ గురించి నేనెప్పుడు ఆలోచించలేదు. భారీ బడ్జెట్ కంటే కథలో నవ్యతే ముఖ్యమని భావిస్తాను. ఇకముందు కూడా అదే పంథాలో సినిమాలు చేస్తాను.

**ఎక్కడా కాపీ కొట్టలేదు...**

థ్రిల్లర్ సినిమాలు అనగానే విదేశీ చిత్రాల నుంచి కాపీ అనే భావన వస్తుంది. '7' చిత్ర కాన్సెప్ట్ ఇప్పటి వరకు ఏ భాషా చిత్రంలోనూ రాలేదు. యూనివర్సల్ ఫీల్ ఉన్న కథాంశమిది. తెలుగు, తమిళంలో ఏకకాలంలో తెరకెక్కించాం. 'నువ్విలా' మొదలుకొని నా సినీ ప్రయాణం సాఫీగాసాగిపోతున్నది. కొన్ని పరాజయాలు పలకరించినా వినూత్న కథా చిత్రాల్ని చేశాననే సంతృప్తి ఉంది.

**నవ్యతకే పెద్దపీట..**

కథలో ఏదో కొత్తదనం ఉంటేనే సినిమా అంగీకరిస్తాను. ప్రస్తుతం అభిషేక్ ఫిల్మ్స్ సంస్థలో ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నాను. కుటుంబ అనుబంధాలు, ప్రేమ అంశాలు కలబోసిన చిత్రమిది. ఇక స్వీయ నిర్మాణ సంస్థలో బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా 'రాక్షసుడు' చిత్రాన్ని తెరకెక్కించాను. ఇదొక విభిన్నమైన థ్రిల్లర్. చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది.

